ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 285, పేజీలు : 10+4 వెల : 6.50



బాలిలో బైడెన్, జిన్‌పింగ్ భేటీ 2లో

మెట్రో-2కు భారీగా నిధులివ్వాలి: కెటిఆర్ 5లో




## 'నటశేఖర' కృష్ణకు తీవ్ర అస్వస్థత

### ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 14 ప్రభాతవార్త:** తెలుగు చిత్రపరిశ్రమ సీనియర్ నటుడు, సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు కృష్ణను చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసియులో వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని కృష్ణ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కృష్ణ(80) గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని నానక్‌రాంగడలో నివాసం ఉంటున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరు వాత దాదాపు 1 గంట ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే స్థానికంగా ఉన్న కాంటినెంటల్ ఆసుపత్రికి తరలిం చారు. అర్ధరాత్రి 1.30 ప్రాంతంలో క్రిష్ణను ఆసుపత్రిలో చేర్చగా, అప్పటికే గుండెపో టుతో కృష్ణ అపస్మారక స్థితికి వెళ్లారు. దీంతో ఆసుపత్రి వైద్యులు ఐసి యుకు తరలించి 20నిమిషాల సిపీఆర్ చికిత్స చేయడంతో కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు ≫2

# బిగిసిన ఉచ్చు



## ఫాం హౌస్ కేసులో ఆ ముగ్గురికి బెయిలు తిరస్కరణ

### నిందితులకు ఎసిబి కోర్టు ఝులక్

### సింహాయాజి, నందకుమార్, రామచంద్ర భారతిపై లోతైన విచారణ

### 'సుప్రీం'లో పిటిషన్ వచ్చేవారానికి వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనలో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న రామచంద్రభారతి, సింహయాజులు, నందకుమార్‌లకు నాంపల్లి కోర్టు ఝులక్ ఇచ్చింది. ఈ కేసులో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిలు పిటిషన్‌ను ఎసిబి కోర్టు సోమవారం కొట్టివేసింది. నిందితుల బెయిలు పిటిషన్‌పై ఇప్పటికే విచారణ పూర్తవడం తెలిసిందే. దీనిపై సోమవారం మధ్యాహ్నం పోలీసుల తరపున పిపి తన వాదనలు వినిపించారు. ఈ కేసు తీవ్రమైనదని, ఈ క్రమంలో ముగ్గురు నిందితులకు బెయిలుఇస్తే వారు పారిపోయేందుకు ఆస్కారం వుంటుందని, సాక్షాలను, ఆధారాలను తారుమారుచేసే అవకాశం వుంటుందని ఆయన కోర్టుకు వివరించారు. ఇదే అంశంపై నిందితులు సుప్రీం కోర్టులోనూ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ఆ యన గుర్తు చేశారు. అయితే పిపి వాదనలపు డిఫెన్స్ లాయర్ అడ్డుకున్నారు. పోలీసులు చెబుతున్నదంతా అవాస్తవమని ఆయన తెలిపారు. ఈ కేసు సర్కారు కల్పిత కుట్రగా ఆయన అభివర్ణించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌ను న్యాయమూర్తి డిస్మిస్ చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా ఈ సమయంలో నిందితులకు బెయిలు ఇవ్వడం కుదరదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఇదిలావుండగా ఫాంహౌస్ ఘటనలో అరెస్టయిన ≫2


ఫాంహౌస్ కేసుపై వేగంగా సిట్ విచారణ 7లో




## నేటి నుంచి జి20

### బాలి సదస్సుకు ప్రధాని.. రెండు రోజుల పాటు 20 కార్యక్రమాలు

### జోబైడెన్, రిషిసునాక్‌తో భేటీ కానున్న మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 14:** జి20 దేశాల సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధానిమోడీ ఇండోనేసియా పర్యటనకు బయలుదేరివెళ్లారు. 15,16 తేదీల్లో రెండురోజులపాటు జరిగే 17వ జి20 దేశాల సదస్సుకు ఆతిథ్యదేశం ఇండోనేసియా ఆహ్వానంమేరకు మోడీ బాలిసదస్సులో పాల్గొంటున్నారు. ఇదేసదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్; యుకె ప్రధానమంత్రి రిషిసునక్‌లతో కూడా ఆయన ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని విదేశాంగశాఖప్రకటించింది. అంతేకాకుండా ఈరెండురోజుల్లోను మొత్తం 20 కార్యక్రమాల్లో మోడీ పాల్గొంటున్నారు. ఇండోనేసియా ప్రస్తుతం అధ్యక్షస్థానంలో జి20 దేశాల కూటమిసదస్సును నిర్వహిస్తోంది. ఇదేసదస్సులో జి20 అధ్యక్ష స్థానాన్ని భారత్‌కు అప్పగించే ముగింపు కార్యక్రమం కూడా ఉంటుంది. ప్రధానంగా ప్రధాని మూడు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. ఆహారం, ఇంధన భద్రత, ఆరోగ్యం, డిజిటల్ పరివర్తనం అంశాలపై జరిగే సమావేశాల్లో మోడీ చర్చల్లో పాల్గొంటారు. సమిష్టిగా కొనసాగాలని, సమిష్టిగా శక్తివంతం కావాలన్న నినాదంతో ఈసదస్సు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆర్థికవృద్ధి, ≫2



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

## అటు టిఆర్ఎస్ ర్యాలీ.. ఇటు రాజగోపాల్ ధర్నా

### చుండూరు ఉద్రిక్తం.. నిరసనను భగ్నం చేసిన పోలీసులు

### నాలుగు లక్షల మందితో ప్రగతి భవన్ ముట్టడిస్తా: రాజగోపాల్

**మునుగోడు, నవంబర్ 14 ప్రభాతవార్త:** గొల్ల కురుమలకువారి ఖాతాలో జమచేసిన గొర్రెల పథకం పైకమును తకణమే విడుదల చేయాలని, మునుగోడు ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టకపోతే నాలుగు లక్షల మందితో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మునుగోడు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో గొల్ల కురుముల పోరుబాట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే తరుణంలో మునుగోడు ≫2

### రాజగోపాల్ కుమారుడి సంస్థలో జిఎస్టీ సోదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్14:** రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల చెల్లింపులో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర వాణిజ్య పన్నుల ≫2

## సికిందరాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.719 కోట్లు

### 26 అత్యాధునిక లిఫ్టులు, 42 ఎస్కలేటర్లు

### 36 నెలల్లో నిర్మాణం పూర్తి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబర్ 14, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునాతన రైల్వే స్టేషన్‌గా మార్చేందుకు రూ.719.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అత్యాధునీక రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు 719.30 కోట్లు నిధులు విడుదలైనట్లు ఆయన తెలిపారు. దక్షిణ భారత దేశంలో బెస్ట్ రైల్వే స్టేషన్‌గా మార్చేందుకు ప్రయాణికుల రాకపోకలు యధా విధిగా కొనసాగడంతో పాటు 3ఫేస్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు 36 నెలల్లో పూర్తి అవుతాయన్నారు. 1874లో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అతీ పురాతనంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద రైల్వే స్టేషన్‌గా పేరుగాంచిందన్నారు. అదే విధంగా కాచిగూడ, నాంపల్లి, రైల్వే స్టేషన్లు ఉన్నాయన్నారు. రాబోయే 40సంవత్సరాలలో పెరిగే జనాభాకు, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆధునీకరిస్తున్నామన్నారు. అదే విధంగా చర్లపల్లిలో రైల్వే టర్మినల్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఫ్లాట్ ఫారాలను ఆధునీకరించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం 26 ఆధునీకరణ లిఫ్టులు, 42 ఎక్స్‌లెటర్లు, వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ట్రావెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



సోమవారం సికిందరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణపై ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్ తదితరులు

రైళ్ల రాకపోకలపై స్టేషన్‌లో సైన్ బోర్డులు, బోగి కోచ్ నెంబర్లు, సీసీటీవి కెమరాలు, వైఫయ్ సౌకర్యాలు కల్పిసస్తున్నామన్నారు. వరంగల్,ఖాజిపేట ప్రాంతాల్లో రైల్వే వ్యాగన్ పిరాడికల్ వర్క్సషాప్‌ను 150 ఎకరాల్లో నెలకోల్పేందుకు భూ సేకరణ చేశామన్నారు. రూ.384కోట్లను వ్యాగన్ వర్క్సషాప్‌ను నెలకోల్పోతున్నామన్నారు. 3 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అదే విధంగా హైదరాబాద్ మహా నగరంలో ఎంఎం.టీఎస్ సెకండ్ ఫేస్ పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో జాప్యం జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ నుంచి విజయవాడకు వందే భారత్ రైల్‌ను ప్రవేశపెడుతున్నామన్నారు. సికింద్రాబాద్ నుంచి సిద్ధిపేటకు రైల్వే కనెక్టివిటీ తుది దశలో ≫2



## నేడు టిఆర్ఎస్ కీలక భేటీ

### బిఆర్ఎస్ విస్తరణ, బిజెపిపై వ్యూహాలే అజెండా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్14:** టిఆర్ఎస్ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దూకుడు పెంచారు. సిఎం కెసిఆర్ అధ్యక్షతన మంగళవారం తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ లెజిస్లేటీవ్ పార్టీ,పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగనున్నది. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో సంయుక్త సమావేశం జరుగనున్నది. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం జరుగనున్నది. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలతో పాటు టిఆర్ఎస్ రాష్ట్రస్థాయి నేతలు పాల్గొననున్నారు. అయితే, ఈ సమావేశంలో బిఆర్ఎస్ విస్తరణ,బిజెపిపై వ్యూహాలు లాంటివాటిపై కెసిఆర్ చర్చించనున్నారు.

### నేడు 8 మెడికల్ కాలేజీలకు కెసిఆర్ శ్రీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్14:** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వైద్య విద్యను మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎనిమిది మెడికల్ కాలేజీల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. తెలంగాణ సర్కార్ నూతనంగా నిర్మించిన ఈ 8 మెడికల్ కాలేజీలను మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్ నుంచి ఏకకాలంలో ఆన్‌లైన్ ద్వారా తరగతులను ప్రారంభించనున్నారు. మంగళవారంనాడు 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఏకకాలంలో తరగతులు మొదలు కానున్నాయి. సంగారెడ్డి, మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల సహా వనపర్తి,కొత్తగూడెం, నాగర్ కర్నూల్, రామగుండం వైద్య కళాశాలల్లో విద్యాబోధన మొదలు కానుంది. దీంతో 8 మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం కోర్సు చదివే విద్యార్థుల విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.

## అభిషేక్, నాయర్‌కు బెయిలు

### ఇడి కేసులో ఐదు రోజుల కస్టడీ

### అప్రూవర్‌గా మారిన దినేష్ ఆరోరా


### ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా సన్నిహితుడు, ఆప్ కీలక నేత, ఆ పార్టీ కమ్యూనికేషన్స్ విభాగం ఇంఛార్జి విజయ్ నాయర్, హైదరాబాద్ వాసి బోయినపల్లి అభిషేక్ రావుకు సిబిఐ కేసులో ఢిల్లీలోని సిబిఐ కోర్టు బెయిలు మంజూరు చేసింది. ఇద్దరు రెండేసి లక్షల రూపాయల పూచీకత్తు సమర్పి ంచాలని కోర్టు ఆదేశించింది. అయితే వీరిద్దరిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సిబిఐ కోర్టులో బెయిలు మంజూరయ్యే వేళ మనీలాండరింగ్ కేసు కు సంబంధించి అరెస్టు చేసింది. వెను వెంటనే వీరిద్దరిని ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరింతగా విచారించేందుకు ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ ప్రత్యేక కోర్టును కోరి ఈ మేరకు అనుమతులు తీసుకుంది. అయితే వీరిద్దరు తమ కుటుంబ సభ్యులను కలుసుకునేందుకు ఈడీ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో విజయ్‌నాయర్ కీలక నిందితుడుగా సిబిఐ ఆరోపిస్తోంది. లండన్‌లో వున్న విజయ్ నాయర్‌ను విచారణ నిమిత్తం సిబిఐ భారత్‌కు పిలిపించింది. మొదట కొన్ని రోజుల పాటు విజయ్ నాయర్‌ను విచారించిన సిబిఐ ఆ తరువాత గత సెప్టెంబర్ 27వ తేదీన అరెస్టు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీని రూపొందించడంలో నాయర్ కీలకంగా వ్యవహరించినట్లు సిబిఐ ఆరోపిస్తోంది. ఆప్ పార్టీలో కీలకనేతగా వున్న నాయర్, ఆ పార్టీ నాయకుల కార్యక్రమాలను,వారి సోషల్ మీడియా ఖాతాలను నిర్వహించడంలో చురుకైన పాత్ర వహించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో వందల కోట్ల రూపాయలు మనీలాండరింగ్ కింద చేతులు మారినట్లు ఈడీ ఆరోపిస్తుండడం తెలిసిందే. ఇప్పుడు ఇదే కేసులో అభిషేక్‌రావు, విజయ్ నాయర్‌లను ఐదు రోజుల పాటు విచారించి మరిన్ని విషయాలను వెలుగులోకి తేవాలని ఈడీ అధికారులు భావిస్తున్నా రు. లిక్కర్ స్కాంలో కొందరు మద్యం వ్యాపారుల తరపున నాయర్ లాబీయింగ్ నిర్వహించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. నాయర్ గతంలో ఓ కార్పొరేట్ కంపెనీ సిఈఓగా పనిచేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో వచ్చే వారం రోజుల వ్యవధిలో ఈ కేసులో మరిన్ని అరెస్టులు వుండే వీలుంది. లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు ఇప్పటికే ఇండో స్పిరిట్ ప్రమోటర్ సమీర్ మహేంద్రుతో పాటు ఫెర్నోడ్ రికార్డ్ జిఎంగా వున్న బాబు, అరబిందో ఫార్మ ప్రమోటర్ శరత్‌చంద్రా రెడ్డిలను అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేయడం విదితమే.



**దినేష్ అరోరా వాంగ్మూలం నమోదు**

ఇదిలావుండగా ఈ కేసులో సిబిఐ అరెస్టు చేసిన దినేష్ అరోరా అప్రూవర్‌గా మారేందుకు నిర్ణయించడం తెలిసిందే. ఈవిషయాన్ని అతను సిబిఐ అధికారులకు వెల్ల డించగా, వారు సిబిఐ కోర్టుకు తెలపడం విదితమే. ఈ క్రమంలో ఢిల్లీలోని సిబిఐ కోర్టులో అరోరా సోమవారం తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు వాంగ్మూలం ఇచ్చాడు. ఇందులో ఎవరి ఒత్తిడి లేదని, తాను సొంతంగానే ఈ నిర్ణయం తీసుకున్నానని అతను కోర్టుకు తెలిపాడు. కాగా అరోరా వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు వీడియో తీసి, కోర్టుకు సమర్పించారు.



## చంపేసి.. 35 ముక్కలు కోసి

### ఢిల్లీ అంతా విసిరి!

ప్రియుడే కాలయముడు!

### దేశరాజధాని ఢిల్లీలో దారుణం

### పెళ్లిచేసుకోమన్నదని హతమార్చాడు

### అఫ్తాబ్‌ను అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఢిల్లీలోదారుణ ఘటన వెలుగుచూసింది. ఓ యువకుడు తన ప్రియురాలిని అత్యంత దారుణంగా హత్య చేశాడు. హత్యచేసిన అనంతరం మృతదేహాన్ని 35 ముక్కలుగా చేశారు. వాటిని 18 రోజుల పాటు రిఫ్రీజిరేటర్లో పెట్టి నగరంలోని పలుప్రాంతాల్లో పడేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. అఫ్తాబ్ అమీన్ అనే వ్యక్తి శ్రద్ధా అనే అమ్మాయి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమకు వారి తల్లి దండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఇంట్లో నుంచి పారిపోయివచ్చారు. ఢిల్లీలోని మెహ్రాలీ ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తున్నారు. ఈ ≫2

# ఉచ్చు

>> రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రాగా ఈ కేసు విచారణ ఈ నెల 21వ తేదీకి వాయిదా పడింది. ఈ కేసు విచారణ సుప్రీం కోర్టులో మొదలైన వెంటనే హైదరాబాద్‌లోని ఎసిబి కోర్టులో నిందితుల బెయిలు పిటిషన్ విచారణ జరుగుతుండడంతో ఇక్కడి విచారణను వాయిదా వేయాలని నిందితుల తరపు న్యాయవాది అ భ్యర్థించడంతో ఈ కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

**నందకుమార్‌పై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు**

మరోవైపు ఫాం హౌస్ కేసులో ఎ2గా వున్న నందకుమార్‌పై తాజాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో మరో రెండు కేసులు నమోదయ్యాయి.

ఇద్దరు వ్యక్తుల నుంచి నందకుమార్ కోటి రూపాయలు తీసుకుని మోసం చేయడంపై బాధితు లిద్దరు వేరు వేరుగా ఫిర్యాదు చేయడంతో ఈ కేసులు నమోదుకాగా ఈ కేసులకు సంబంధించి నందకుమార్‌పై పిటి వారంట్ జారీ చేయాలని బంజారాహిల్స్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఒకవేళ ఫాం హౌస్ కేసులో నందకుమార్‌కు బె యిలు లభిస్తే అతన్ని వెంటనే అరెస్టు చేసేందుకు బంజారాహిల్స్ పోలీసులు రెడీ అయ్యారు. అయితే అతనికి ఎసిబి కోర్టు బెయిలు నిరాకరించడంతో పిటి వారంట్ పి టిషన్‌పై బంజారాహిల్స్ పోలీసులు మంగళవారం కోర్టును ఆశ్రయించనున్నారు. కాగా ఫాం హౌస్ కేసులో ఎ1గా వున్న రామచంద్ర భారతిపై ఇప్పటికే బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో రెండు ఆధార్ కార్డులు, పాన్ కార్డులున్నందుకు చీటింగ్ కేసు నమోదవడం తెలిసిందే. తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదయ్యింది.



బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కలిసిన బాలలు

# 'నటశేఖర' కృష్ణకు తీవ్ర అస్వస్థత

>> వచ్చారు. అనంతరం క్రిష్ణను ఐసియులో వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉండడంతో వెంటిలేటర్ మీదనే ఉంచి చికిత్స కొనసాగిస్తున్నారు. సూపర్‌స్టార్ ఆరోగ్య పరిస్థితిపై కాంటినెంటల్ ఆసుపత్రి ఎండి గురు ఎన్.రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. క్రిష్ణ ఆరోగ్యం విషమంగా ఉందని, మరో 24 గంటల వరకు ఏ విషయం చెప్పలేమని అన్నారు. ప్రస్తుతం క్రిష్ణకు కార్డియాలజీ, న్యూరాలజీ, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డాక్టర్ల ఆధ్వర్యంలో మల్టీడిసిప్లినరీ టీమ్ డాక్టర్లు వైద్య సేవలను అందిస్తున్నట్లు గురు ఎన్.రెడ్డి తెలిపారు. సూపర్‌స్టార్‌కు మెరుగైన వైద్యం అందజేస్తున్నామని, కుటుంబ సభ్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. క్రిష్ణ ఆరోగ్య పరిస్థితిపై సోమవారం మధ్యాహ్నం 1.50కి హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి వర్గాలు మంగళవారం మధ్యాహ్నం మరోసారి హెల్త్‌బులిటెన్ విడుదల చేస్తామని తెలిపారు. మరోవైపు గుండెపోటు,తీవ్ర అనారోగ్యంతో ఘట్టమనేని కృష్ణ ఆసుపత్రిలో చేరడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. క్రిష్ణ కుమారుడు, నటుడు మహేశ్‌బాబు ఆసుపత్రికి చేరుకొని క్రిష్ణ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించారు. మహేశ్‌బాబుతో పాటు ఆయన భార్య నమ్రత, సోదరి పద్మావతి, నటుడు నరేష్‌లు ఆసుపత్రికి చేరుకొని క్రిష్ణ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. ఘట్టమనేని కుటుంబంలో గతకొన్ని రోజులుగా వరుసగా దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. క్రిష్ణ సతీమణి, మహేశ్‌బాబు తల్లి ఇంధిరాదేవి రెండు నెలల క్రితం అనారోగ్యంతో మ ృతిచెందడం, మరో భార్య, నటి విజయ నిర్మల సైతం రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మ ృతిచెందారు. పెద్దకుమారుడు ఘట్టమనేని రమేష్‌బాబు సైతం ఈ సంవత్సరం జనవరిలో అనారోగ్యంతో మ ృతిచెందడంతో గతకొంత కాలంగా సూపర్‌స్టార్ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. నటశేఖరుడి కుటుంబంలో వరుసగా చోటుచేసుకుంటున్న దుర్ఘటనలతో ఆయన అభిమానులు ఆందోళన చెందుతుండగా, సూపర్‌స్టార్ క్రిష్ణ కొలుకొని పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు. గుండెపోటుతో సూపర్‌స్టార్ క్రిష్ణ ఆసుపత్రిలో చేరినట్లు తెలుసుకున్న అభిమానులు పెద్దఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆయన ఆరోగ్యంపై వాకబు చేశారు.

# అమరావతి కేసు 28కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని వ్యవహారంలో విచారణ ఉన్న కేసును ఈ నెల 28కి భారత అత్యున్నత న్యాయస్థానం సోమవారం వాయిదా వేసింది.రాష్ట్ర విభజన,రాజధాని అమరావతి కేసుల విచారణను విడివిడిగానే చేపడతామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.ఈ రోజు ఈ కేసుపై సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తోందని భావించారు.అయితే కేసును వచ్చే సోమవారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.ఈ కేసు నేటి విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, మాజీ అటార్ని జనరల్ కేకే వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు.హైకోర్టులో రైతులు కోర్టు దిక్కారణ పిటిషన్లు వేసారని కేకే వేణుగోపాల్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ దశలో జస్టిస్ కెఎం జోసెఫ్,జస్టిస్ రుషికేశ్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం జోక్యం చేసుకుంటూ సుప్రీం కోర్టులో విచారణ పూర్తయ్యే వరకు హైకోర్టులో రైతులు కోర్టు దిక్కరణ పిటిషన్లపై రైతులు ఒత్తిడి తీసుకుని రాకపోవచ్చునని పేర్కొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను ప్రభుత్వం తరపు న్యాయవాది వైద్యనాధన్ ధర్మాసనానికి వివరించారు.

# పెన్ కాదు.. గన్ లాంటి రాకెట్

## 18న షార్ నుంచి రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 14 ప్రభాతవార్త:** అచ్చం పెన్నులాగా కనిపిస్తున్న గన్ లాంటి రాకెట్ ఇది. అంతరిక్ష పరిశోధనారంగ చరిత్రలో మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ ఈ నెల 18న ఉదయం 11.30గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నారు. ఈ నెల 12న ఈ ప్రయోగం జరగాల్సి ఉంది. అనంతరం 15కు వాయిదా వేశారు. వాతావరణం అనుకూలంగా లేని కారణంగా 18కి మళ్లీ వాయిదా పడింది. హైదరాబాద్‌లోని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ ఈరాకెట్‌నురూపొందించింది.అంతరిక్షంలో ప్రయాణించేటప్పుడు ఈ రాకెట్ పెన్నులాంటి ఆకృతితో దూసుకుపోనుంది. ఇప్పటికే రాకెట్‌కు సంబంధించిన ఊహాచిత్రాలు మాత్రం విడుదలయ్యాయి. ఆ సంస్థ నిర్వాహకులు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో సమావేశమయ్యారు. తొలి ప్రైవేటు రాకెట్ ప్రారంభ్ చేపడుతున్న నిర్వాహకులను ఛైర్మన్ అభినందించారు.

# అటు టిఆర్ఎస్ ర్యాలీ.. ఇటు రాజగోపాల్ ధర్నా

>> ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం నియోజకవర్గానికి మొదటిసారిగా బైక్ ర్యాలీతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రజ లకు అభివాదం చేసి చండూరు మండలానికి వెళ్లారు. ఒకే రోజు టిఆర్ఎస్, బిజెపి నాయాకులు కార్యక్రమాలను నిర్వహించడంతో మండల కేంద్రం జనంతో కిక్కిరిసిపోయింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకునే పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించి భద్రత బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా చేశారు. టిఆర్ఎస్ ర్యాలీ అనంతరం రాజగోపాల్‌రెడ్డి తన తలపెట్టిన గొల్ల కురుముల నిరసన పోరుబాట కార్యక్రమంలో పాల్గొని అంబేద ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోడ్డుపై బైటాయించి ఆయన మాట్లాడుతూ గొర్రెల పథకం పేరుతో ఎన్నికల ముందు గొల్ల కురుమల ఖాతాలో డబ్బులు జమ చేసి ఎన్నికలు పూర్తి అవగానే డబ్బులు వెనక్కి తీసుకుని గొల్ల కురుమల సోదరులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గొల్ల కురుమల సోదరుల అకౌంట్లకు సంబంధించి ఫ్రీజ్ ఎత్తివేసేంత వరకు ధర్నా విరమించేది లేదని మొండికేసి రెండు గంటల పాటు అక్కడై బైటాయించారు. ఏనాడైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోరుబాట పట్టానో అప్పటి నుండి కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. గొల్ల కురుమలను మోసం చేసినందుకు మొదటగా ఇక్కడి నుండే పోరుబాట మొదలు పెట్టానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నియోజకవర్గ ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జాల వెంకటేశ్వర్లు యాదవ్, బూడిద లింగయ్యయాదవ్, జక్కల శ్రీను యాదవ్, సాగర్ల లింగస్వామి యాదవ్, బిజెపి ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గొల్ల కురుమలు పాల్గొన్నారు.

# నేటి నుంచి జి20

>> ఇంధనం, పర్యావరణం, వ్యవసాయం, ఆరోగ్యం, డిజిటల్‌పరివర్తనం వంటి కీలక అంశాలపైనే ఈ సదస్సు జరుగుతుందని విదేశాంగకార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకారణంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ సదస్సుకు హాజరుకాకుండా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్‌ను ప్రతినిధిగా పంపించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ రంగాల్లో నెలకొంటున్న పరిణామాలపై ఈ జి20 దేశాల్లోచర్చజరుపుతారని తేలింది. ప్రస్తుతం ఎదుర్కొంటున్న వాతావరణసవాళ్లు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలసాధన, కరోనా మహమ్మారి వంటి అంశాలు ఈ వేదికపై విస్తృత చర్చకు అజెండాగా ఉన్నాయి. మహమ్మారి అనంతరం ఆర్థిక రికవరీ, రుణలభ్యత దక్షిణాదిదేశాలకు ఎదురవుతున్న ఆర్థిక సమస్యలు, యూరోప్‌లోకొనసాగుతున్న వివాదం, ఆహారభద్రత సవాళ్లు, ఇంధన సంక్షోభం, ప్రపంచదేశాల్లో ద్రవ్యోల్బణ పెరుగుదల వంటి అంశాలపైనే సమగ్రచర్చలుపరిష్కారాలకు జి20 వేదిక అవుతున్నది. చివరిరోజు నేతలందరూ బాలిలో ప్రపంచ ప్రఖ్యాతిచెందిన తమన్ హూటన్ రాయా మడ అడవిని సందర్శిస్తారు. కోస్తాప్రాంత జీవవైవిధ్యంలో మడ అడవుల పాత్ర ఎంతో ఉంటుంది. భారత్‌లో ఉన్న మడ అడవులు పర్యావరణానికి రక్షణకవచంగా ఉంటున్నాయని ప్రపంచంలోనే అత్యున్నతస్థాయి జీవవైవిధ్యపరిరక్షణకు మడ అడవులు కీలకం అవుతున్నట్లు ఈ అంశాలు కూడా జి20 వేదికపై ప్రస్తావనకు వస్తుందని క్వాత్రా తెలిపారు. అంతేకాకుండా భారత్ ఇటీవలే ఇండోనేసియా, యుఎఇలు సంయుక్తంగా ప్రారంభించిన గ్లోబల్ మాంగ్రోవ్ అలయన్స్‌లో చేరేందుకు కూడా నిర్ణయించినట్లు తెలిపారు. మొత్తం 19 దేశాల కూటమితో ఉన్న జి20లో అర్జంటీనా, ఆస్ట్రేలియా,బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ప్రపంచ జిడిపిలో 80శాతం ఈ దేశాలవాటాగా ఉంది. అలాగే అంతర్జాతీయ వాణిజ్యంలో 75శాతం, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతుల జి20 దేశాల్లోనే ఉంది. ఈసదస్సుతోనే ఇండోనేసియా అధ్యక్షస్థానం ముగుస్తుంది. తర్వాత డిసెంబరు ఒకటవతేదీనుంచి భారత్ అధ్యక్షస్థానంలోకి వస్తుంది.



సోమవారం బాలిలో జిన్‌పింగ్, బైడెన్ భేటీ దృశ్యం

# బాలిలో బైడెన్, జిన్‌పింగ్‌ల భేటీ

**బాలి,నవంబరు 14:** సుదీర్ఘకాలం తర్వాత మొట్టమొదటిసారి రెండు అగ్రదేశాధినేతలు భేటీ అయ్యారు. లాంఛనంగా ఇరువురు పలకరించుకున్నారు. కరచాలనంచేసుకున్నారు. అమెరికాఅధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు దశాబ్దకాలం తర్వాత మొదటిసారి జి20 దేశాల సదస్సు సందర్భంగా భేటీ అయ్యారు. తైవాన్‌సమస్యనుంచి వాణిజ్యబంధం వరకూ రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నసంగతి తెలిసిందే. బైడెన్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి జిన్‌పింగ్‌తోసమావేశం అయ్యారు. అలాగే మూడోసారి అధ్యక్షుడుగా జిన్‌ఫింగ్ పగ్గాలుచేపట్టినతర్వాతజరుగుతున్న మొదటి భేటీ అనే చెప్పాలి. బాలిలోని ఒక లగ్జరీ హోటల్‌లో వీరిద్దరిభేటీ జరిగింది. మిమ్మల్ని కలుసుకోవడం గొప్పగా భావిస్తున్నానని బైడెన్ జిన్‌ఫింగ్‌కు తెలుపుతూ కరచాలనంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న అభిప్రాయబేధాలు పరిష్కరించుకోగలమన్న ధీమా ఉందని వివాదాలుగా మారకముందే వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఇరుదేశాధినేతలు ఒకఅభిప్రాయానికివచ్చారు. రెండుదేశాలసంబంధాలకంటే ముందుప్రపంచస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, వాటిపై రెండుదేశాలతోపాటు జి20 దేశాలతో కలిసి సమిష్టిగా ముందుకువెళ్లాల్సి ఉందని చెప్పారు.చైనాఅమెరికా సంబంధాల్లో కొత్తఅధ్యాయంప్రారంభం కావాలని జిన్‌పింగ్ ఈసందర్భంగా పేర్కొన్నారు.2దేశాలమధ్య ఉన్నద్వైపాక్షికబంధం సవ్యదిశగానేవెళ్లాల్సి ఉందన్నారు.

# 35 ముక్కలు కోసి.. ఢిల్లీ అంతా విసిరి!

>> క్రమంలో మే 18న వారి మధ్య గొడవ జరిగింది. గొడవ సమయంలో శ్రద్ధ గట్టిగా అరిచింది. దీంతో అఫ్తాబ్ శ్రద్ధను హత్య చేశాడు. అఫ్తాబ్ హత్య నుంచి తప్పించుకోవడానికి ఓ ప్లాన్ వేశాడు. శ్రద్ధ మృతదేహాన్ని 35 ముక్కలుగా నరికాడు. వాటిని దాచడానికి పెద్ద ఫ్రీజ్ కూడా కొనుగోలు చేశాడు. 18 రోజుల పాటు 35 ముక్కలను ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పడేశాడు. అఫ్తాబ్ ప్రతి రోజూ రాత్రి 2 గంటలకు అటవీ ప్రాంతంలో శరీర భాగాలను పారవేసినట్లు పోలీసులు గుర్తించారు. శ్రద్ధ తండ్రి కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి తన కూతురు ఉన్న ప్రదేశానికి వెళ్లాడు. అయితే తన కూతురు అద్దెకు తీసుకున్న ఇంటికి తాళం వేసి ఉంది. దీంతో ఆయన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. శ్రద్ధ హత్యకు గురయినట్లుగా గుర్తించారు. శ్రద్ధ ముంబైలోని ఓ కాల్ సెంటర్‌లో పనిచేస్తుండగా, అఫ్తాబ్ పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. దీంతో ఇద్దరు కలిసి ఢిల్లీకి వెళ్లారని ఆమె తండ్రి తెలిపారు. ఫేస్‌బుక్ ద్వారా తన కూరుతు అడ్రస్ తెలుసుకున్నానని, కానీ వచ్చేసరికి ఆమె లేదని చెప్పారు. శ్రద్ధ హిమాచల్ ప్రదేశ్‌ని సందర్శించేందుకు వెళ్లినట్లు ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసిన ఫొటో ద్వారా అడ్రస్ తెలుసుకున్నట్లు వివరించాడు.నవంబర్ 8వ తేదీన ఎలాంటి ఛతర్‌పూర్‌లోని కుమార్తె అద్దెకు ఉంటున్న ఫ్లాట్‌కు వెళ్లినట్లు తెలిపారు.అక్కడ తనకూతురు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు చెప్పాడు. కాదా అఫ్తాబ్‌ప్రియురాలి శవాన్ని మటన్‌లా ప్యాక్‌చేసి ఫ్రిజ్‌లోపెట్టి 18రోజుల్లో ఢిల్లీలోని వేర్వేరుచోట్ల వాటిని విసిరేసి చేతులు దులుపుకున్నాడు.అయితే ముక్కలుగా నరికిన ప్రియురాలిమృతదేహం శరీరాన్ని పాలితిన్‌కవర్‌లో ప్యాక్‌చేసుకుని తెల్లవారుఝామునే 2గంటలసమయంలో వాటిని తీసుకెళ్లి పారేసి వచ్చేవాడని పోలీసుల విచారణలో తేలింది. వీరిద్దరూ ఐదునెలలకుముందే ఢిల్లీకి వచ్చి గుట్టుగా ఉంటున్నారు. శ్రద్ధ తన ప్రియుడు ఆఫ్తాబ్‌ను పెళ్లిచేసుకుందామని కోరింది. అందుకు ఆతడు నిరాకరించినట్లు తేల్చారు. అదే క్రమంలో ఇద్దరూ గొడవపడుతూ ఉండటంతోవిసిగిపోయిన ఆఫ్తాబ్ ఆమెను గొంతుకోసి చంపినట్లు విచారణలో అంగీకరించాడని పోలీసులు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

**15-11-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
సప్తమి రా.01.-54; పుష్యమి మ.01-42
వర్జ్యం తె.03-48 ల 05-33
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. ప్రయాణం లాభిస్తుంది.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. వాహన యోగం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** ప్రారంభించిన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి. స్థిరాస్తి కలిసొస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో చేస్తారు.

**మకరం:** పాపకార్య చింతన మంచిది కాదని గ్రహిస్తారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మీనం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు.కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.719 కోట్లు

>> ఉన్నాయన్నారు. అదే విధంగా తెలంగాణలో అన్ని జిల్లాల్లో రైల్వే స్టేషన్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సికింద్రాబాద్ మహబూబ్‌నగర్‌మార్గంలో డబుల్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుకుమార్ జైన్, సికింద్రాబాద్ డీఆర్ఎం, ఏకే గుప్తా,రైల్వే మొండాడివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక,రైల్వే ప్యాసింజర్స్ అడ్వైజర్ వెంకటరమణి, గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, బిజెపి నేతలు శ్యాంసుందర్ గౌడ్‌లు మేకల సారంగపాని తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ సోదాలు

>> శాఖ(ఎస్‌జీఎస్టీ) అధికారులు సోమవారం బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రూప్‌లకు చెందిన 16 వ్యాపార సంస్థలపై 16 బృందాలు దాడులు నిర్వహించాయి. హైదరాబాద్ నగరంలోని రెండు భవనాల్లో ఉన్న సుశీ ఇన్‌ఫ్రా సంస్థలకు చెందిన కంపెనీలపై నిర్వహించిన తనిఖీల్లో పెద్ద ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడ్డట్టుగా ప్రాథమికంగా అంచనా వేశారు. ఉదయం సమారు 11-30 గంటలకు తనిఖీలు ప్రారంభం కాగా, రాత్రి 7 గంటలకు ముగిశాయి. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని వ్యాపార లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగాయని లభ్యమైన పత్రాల ద్వారా నిర్ధారించారు. సంస్థ నిర్వహిస్తున్న వ్యాపారానికి సంబంధించి జీఎస్టీ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించిన అధికారులు... ఈమేరకు కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ నీతూ ప్రసాద్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఈ ఉదయం వివిధ వాణిజ్య డివిజన్ల నుంచి రప్పించిన అధికారులకు సంస్థపై సోదాలు నిర్వహించేందుకు సీల్డ్ కవర్లు అందజేశారు. ఈ సోదాలు సుశీ ఇన్‌ఫ్రా సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు ఆ సంస్థ ఎండీ సంకీర్తరెడ్డి,డైరెక్టర్ల ఇళ్లలోనూ నిర్వహించినట్లు సమాచారం. ఇప్పటికే అధికారులు పలు దస్త్రాలతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కంపెనీల్లోని ల్యాప్‌ట్యాప్,కంప్యూటర్లలోని సమాచారం ప్రకారం పలు అనుమానాస్పద వ్యాపార లావాదేవీలు కూడా జరిగినట్లు గుర్తించారు. ఈ 16 సంస్థలో ఒక సంస్థ సహకరించనందున ఆ సంస్థ కార్యాలయంలోని బీరువాలో ఉన్న లాకర్‌ను సీల్ చేశారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా క్రయ విక్రయాలు జరపడం తదితర అక్రమాలకూ పాల్పడ్డట్టు కూడా గుర్తించారు. ప్రాథమిక అంచనా మేరకు సుశీ గ్రూప్‌ల సంస్థలు రూ.100 కోట్ల పన్నుల ఎగవేతకు పాల్పడ్డట్టు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఈ పన్నుల ఎగవేతపై విచారణను పూర్తి స్థాయిలో నిర్వహించి స్పష్టమైన నిర్ధారణకు వాణిజ్య పన్నుల శాఖ రానుంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:14/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 551425
2nd Prize Rs.7000/- 91760
3rd Prize Rs.3500/-
11651 21740 49189 49541 50099
53199 55988 72303 95044 95222
4th Prize Rs.200/-
1158 1459 1639 1860 5462 7132 8216
8747 8907 9190
5th Prize Rs.100/-
1219 1965 4667 5098 5263 5360 6010
6223 7945 8962
6th Prize Rs.50/-
0004 1427 3289 4330 6562 7821 9264
0016 1523 3437 4335 6583 7877 9341
0114 1757 3601 4473 6618 8258 9387
0295 1840 3626 4559 6795 8429 9533
0327 1901 3756 4655 6892 8443 9560
0345 2000 3800 4665 7022 8552 9588
0364 2407 3924 4845 7096 8575 9617
0371 2462 3930 5293 7186 8622 9644
0579 2545 3968 5296 7270 8642 9780
0609 2553 4027 5376 7327 8708 9921
0826 2630 4053 5438 7340 8758
0938 2753 4091 5488 7376 8876
1014 2911 4094 5695 7604 9026
1137 2974 4185 5698 7701 9027
1305 3133 4242 5957 7719 9242

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 417983
2nd Prize Rs.7000/- 38987
3rd Prize Rs.3500/-
01748 04449 12603 23102 65061
80073 86468 88386 92569 94721
4th Prize Rs.200/-
0605 1003 2629 2762 2864 3742 4743
6413 7685 9976
5th Prize Rs.100/-
0338 3155 6124 6285 7618 8261 8858
9368 9758 9946
6th Prize Rs.50/-
0042 1385 3815 5563 6560 8624 9597
0074 1434 3882 5709 6662 8719 9603
0171 1712 4157 5711 6783 8807 9629
0220 1777 4241 5876 7309 8821 9633
0242 2371 4408 5966 7405 8861 9644
0436 2640 4555 6034 7406 9046 9686
0629 2688 4733 6068 7515 9074 9826
0691 3245 4868 6185 7572 9172 9845
0846 3340 4946 6233 8000 9189 9932
1095 3440 5030 6350 8287 9220 9938
1103 3535 5033 6424 8439 9258
1291 3571 5052 6458 8445 9365
1326 3604 5167 6472 8474 9528
1336 3608 5529 6499 8584 9564
1353 3701 5541 6500 8597 9584

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:14/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 564816
2nd Prize Rs.7000/- 68414
3rd Prize Rs.3500/-
07333 13000 30357 60053 62379
66208 67704 68559 77636 86619
4th Prize Rs.200/-
0795 1486 1899 1985 4848 6277 6359
7531 8222 9312
5th Prize Rs.100/-
0849 1282 2580 2831 3473 3987 8018
8427 8602 8858
6th Prize Rs.50/-
0039 1133 2184 4286 5748 7172 9106
0046 1191 2221 4379 6002 7279 9344
0110 1289 2274 4464 6016 7416 9398
0141 1313 2313 4480 6035 7603 9574
0150 1460 2453 4751 6053 7776 9612
0169 1608 2555 4787 6290 7822 9725
0238 1647 2862 4831 6393 8164 9755
0345 1703 2882 5060 6450 8263 9828
0431 1708 2990 5080 6626 8297 9883
0546 1891 3024 5392 6783 8335 9884
0583 1926 3026 5579 6794 8424
0668 1960 3033 5620 6854 8627
0801 2043 3085 5690 6921 8862
0866 2161 3230 5692 7014 8894
0900 2182 4114 5725 7022 9105

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 983862
2nd Prize Rs.7000/- 06295
3rd Prize Rs.3500/-
07295 20073 21396 26470 27227
31161 57619 62786 74476 88832
4th Prize Rs.200/-
1246 1289 4307 4513 4698 4719 5789
7143 8523 9975
5th Prize Rs.100/-
0170 0432 2468 3456 3577 5313 6504
6684 7456 9483
6th Prize Rs.50/-
0016 1600 3011 4189 5682 7359 9227
0119 1661 3019 4468 5695 7516 9329
0154 1677 3043 4574 5713 7611 9341
0172 1742 3320 4638 5758 7641 9347
0566 1969 3521 4707 6006 8094 9485
0654 2167 3614 4831 6051 8379 9521
1003 2242 3683 4838 6212 8403 9561
1023 2287 3818 5060 6310 8501 9652
1270 2341 3922 5064 6393 8525 9729
1348 2444 3955 5134 6453 8696 9863
1387 2455 4007 5310 6556 8779
1423 2466 4010 5331 6612 8929
1456 2500 4014 5397 6740 8969
1555 2595 4038 5565 7022 9009
1596 2950 4106 5639 7296 9159

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:14/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 124349
2nd Prize Rs.7000/- 12816
3rd Prize Rs.3500/-
07323 11399 15127 21087 30527
33773 36935 51596 54673 98730
4th Prize Rs.200/-
0154 4179 5121 5762 6150 6486 7008
7609 9404 9832
5th Prize Rs.100/-
0699 2569 2643 3456 4056 5393 6392
7853 8800 8927
6th Prize Rs.50/-
0009 0997 2947 4413 6064 7596 9469
0112 1000 3037 4544 6247 7664 9704
0148 1229 3044 4557 6278 7805 9752
0496 1321 3238 4601 6284 8078 9768
0544 1382 3438 4647 6285 8287 9778
0637 1781 3570 4658 6396 8446 9784
0675 1927 3748 4825 6814 8651 9788
0731 2046 3813 4930 7044 8937 9942
0751 2127 4121 5108 7164 8989 9977
0764 2216 4164 5280 7169 9035 9983
0765 2268 4211 5322 7246 9107
0841 2297 4292 5361 7282 9236
0938 2343 4329 5797 7326 9256
0943 2543 4337 5871 7408 9285
0995 2914 4394 5872 7465 9372

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 865137
2nd Prize Rs.7000/- 72778
3rd Prize Rs.3500/-
03407 08607 12822 20653 31220
36857 49218 52572 73913 78399
4th Prize Rs.200/-
0045 0298 0970 3433 3755 4971 5894
7255 7476 9655
5th Prize Rs.100/-
2185 2276 3758 4558 4995 6827 7249
8391 8932 9638
6th Prize Rs.50/-
0185 1839 2795 4631 6284 7558 8802
0215 1856 2811 4693 6317 7607 8804
0383 1877 2894 5115 6440 7727 8813
0537 1929 3182 5295 6603 7729 8976
0595 1935 3195 5299 6800 7805 9345
0599 2172 3670 5334 6978 7907 9662
0669 2192 3679 5348 7095 8025 9701
0863 2213 3779 5356 7096 8125 9702
0932 2220 3788 5532 7097 8145 9945
0935 2306 3822 5561 7116 8413 9972
0976 2313 4197 5641 7162 8433
1148 2445 4205 5741 7312 8521
1216 2532 4361 5844 7369 8726
1623 2762 4393 5879 7471 8750
1709 2775 4570 6129 7556 8775

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:14/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 451680
2nd Prize Rs.7000/- 08759
3rd Prize Rs.3500/-
02353 24638 24700 25394 31113
38487 42900 45756 46666 83214
4th Prize Rs.200/-
0136 0341 1542 3448 3764 4108 6391
6961 7628 9727
5th Prize Rs.100/-
0401 0524 0552 2009 2202 5130 6244
7040 7953 8804
6th Prize Rs.50/-
0065 1354 3093 4476 6454 8036 9512
0167 1728 3207 4539 6540 8112 9522
0176 1777 3316 4670 6567 8139 9552
0292 1993 3456 4827 6673 8257 9602
0379 2018 3500 4875 6782 8274 9654
0558 2159 3920 4963 6994 8330 9687
0592 2170 3928 5135 7079 8361 9713
0603 2277 4045 5220 7089 8461 9733
0764 2278 4145 5505 7317 8825 9778
0826 2449 4163 5845 7458 9054 9801
1010 2450 4267 5987 7813 9075
1024 2604 4278 6004 7914 9168
1082 2700 4331 6154 7915 9233
1119 2799 4373 6280 8013 9397
1278 2865 4435 6305 8025 9461

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 237557
2nd Prize Rs.7000/- 51224
3rd Prize Rs.3500/-
00145 14417 30304 30902 40448
64358 77053 78814 81393 90048
4th Prize Rs.200/-
4713 4879 4890 5505 5966 6243 8722
8805 9204 9976
5th Prize Rs.100/-
1237 1597 1924 2154 3062 3394 5364
6952 7819 8532
6th Prize Rs.50/-
0189 1744 3086 5142 6619 7515 9020
0472 1926 3241 5173 6633 7597 9123
0612 2155 3537 5299 6651 7716 9128
0833 2173 3766 5346 6754 7760 9205
0903 2219 3922 5441 6816 7786 9433
0962 2257 3938 5753 6940 7832 9523
1052 2311 3943 5833 6943 7883 9572
1055 2351 4165 5834 6958 7899 9609
1273 2437 4169 6048 7111 7939 9754
1320 2459 4233 6233 7177 8090 9956
1340 2510 4628 6359 7307 8150
1530 2618 4654 6413 7357 8598
1585 2795 4872 6554 7414 8906
1698 2915 5108 6597 7416 8963
1736 3076 5129 6618 7474 8969

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:14/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 454715
2nd Prize Rs.7000/- 37454
3rd Prize Rs.3500/-
28700 38932 39045 41458 46377
51856 75811 89728 98912 99828
4th Prize Rs.200/-
0934 1359 3106 3389 3635 3715 6404
8921 9790 9857
5th Prize Rs.100/-
0483 1727 2153 2674 3201 4246 5530
7224 9285 9480
6th Prize Rs.50/-
0235 1206 3353 4193 5660 7832 8929
0246 1339 3368 4240 5666 7887 9147
0402 1497 3419 4252 5931 7950 9174
0480 1580 3456 4295 5978 7956 9227
0525 1616 3483 4384 6167 7966 9618
0546 1697 3578 4550 6197 8020 9640
0593 2001 3582 4615 6408 8129 9645
0625 2023 3738 4743 6956 8134 9702
0738 2069 3744 4783 7025 8160 9944
0757 2079 3839 4847 7151 8549 9945
0773 2287 3885 4946 7207 8646
0809 2302 4011 5046 7218 8695
1017 2367 4118 5146 7287 8742
1119 3092 4128 5308 7428 8788
1151 3195 4180 5421 7755 8867

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 947103
2nd Prize Rs.7000/- 62386
3rd Prize Rs.3500/-
12632 21264 24565 35820 60265
65370 72802 87057 96668 99833
4th Prize Rs.200/-
0776 3098 4417 4445 4899 5697 6096
7465 8901 9940
5th Prize Rs.100/-
0083 0772 3738 4096 5075 6139 8300
8450 9306 9380
6th Prize Rs.50/-
0002 1227 2822 3997 5759 7511 8999
0176 1303 2825 4002 5873 7620 9283
0243 1387 2883 4152 6004 7669 9438
0277 1459 2916 4298 6355 7684 9495
0288 1721 2940 4519 6385 7686 9553
0569 1854 2943 4574 6394 7712 9596
0637 1885 3001 4964 6429 7735 9755
0653 1928 3200 5104 6463 7966 9819
0699 2004 3320 5114 6612 7998 9824
0770 2404 3406 5262 6634 8049 9933
0936 2429 3420 5342 6723 8203
1026 2495 3432 5369 6823 8269
1027 2691 3498 5372 6922 8509
1030 2710 3589 5394 7366 8744
1203 2717 3625 5715 7446 8927

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:14/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 948517
2nd Prize Rs.7000/- 59719
3rd Prize Rs.3500/-
15793 26307 37264 37936 48118
59249 61407 72604 83477 94836
4th Prize Rs.200/-
0046 0850 1223 1383 3743 6331 7687
8196 8254 9041
5th Prize Rs.100/-
0698 2046 2334 2368 2897 4387 5481
6528 7103 9860
6th Prize Rs.50/-
0043 1473 3085 4073 5933 8035 9144
0204 1589 3087 4388 5984 8045 9349
0406 1720 3158 4521 6060 8216 9405
0707 1801 3176 4530 6169 8289 9456
0779 1816 3181 4557 6551 8389 9506
0865 2160 3419 4602 6719 8610 9613
0900 2475 3424 4718 6789 8641 9624
0902 2560 3478 5031 6876 8700 9838
0954 2588 3517 5123 6905 8724 9907
0992 2607 3656 5162 7247 8816 9937
1065 2649 3712 5381 7267 8873
1072 2670 3752 5610 7363 8900
1197 2737 3803 5767 7642 8994
1290 2793 3849 5847 7645 9004
1346 2870 4050 5875 7875 9116

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 214805
2nd Prize Rs.7000/- 58981
3rd Prize Rs.3500/-
14101 25804 36756 47228 58380
69574 71835 82225 93186 93346
4th Prize Rs.200/-
0335 1100 2048 2154 4268 5116 6163
6241 6538 8737
5th Prize Rs.100/-
1647 2379 2518 3780 4368 5964 7270
7895 8650 8725
6th Prize Rs.50/-
0046 1680 3650 4571 5830 7630 9350
0203 1802 3777 4797 6296 7684 9435
0489 2222 3888 4849 6308 7965 9438
0544 2350 3916 4855 6315 8072 9446
0605 2644 3946 4867 6689 8144 9584
0683 2679 4015 4932 6798 8156 9646
0737 2750 4160 4942 6843 8216 9752
0772 2751 4200 5008 6870 8252 9795
0859 2807 4277 5039 6889 8338 9820
1032 3036 4280 5043 6969 8344 9860
1073 3180 4418 5136 7010 8700
1320 3312 4426 5231 7108 8710
1590 3379 4514 5531 7211 9037
1601 3523 4518 5628 7365 9210
1668 3584 4557 5816 7555 9285

# తుపాకీ సంస్కృతికి అడ్డుకట్ట దిశగా పంజాబ్ ప్రభుత్వం చర్యలు

## హింసను కీర్తించే పాటలపై నిషేధం



**చండీగఢ్:** తుపాకీ సంస్కృతిని కట్టడి చేసేం దుకు పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. బహిరంగ ప్రదే శాలు, సామాజిక మాధ్యమాల్లో ఆయుధాల ప్రదర్శనతోపాటు తుపాకీ సంస్కృతి, హింసను కీర్తించే పాటలపై నిషేధం విధించింది. తుపాకీ లైసెన్సుల విషయంలోనూ నిబంధనలను కఠినతరం చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు జారీ చేసిన అన్ని ఆయుధాల అనుమతులను రానున్న మూడు నెలల్లో సమీక్షించాలని ఆదేశించింది. తప్పుడు వ్యక్తులకు ఆయుధ లైసెన్స్ జారీ అయినట్లు తేలితే వెంటనే రద్దు చేస్తారు. తప్పనిసరి కారణాలున్నప్పుడు మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతితో కొత్తగా గన్ లైసెన్సులు మంజూరు చేస్తారు. నిర్ణయంగా తుపాకులను వినియో గించడం, వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో వాటిని పేల్చడంలాంటివి శిక్షార్హమైన నేరంగాపరిగణిస్తారు. ఆకస్మికయుధాలున్నట్లు సమాచారముంటే ఆకస్మిక తని ఖీలు చేపడ్తారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య, ఇటీవల శివసేన నేత సుధీర్‌సూరి, దేరా సచ్చా సౌదాకు చెందిన పరదీప్‌సింగ్ హత్య..పంజాబ్‌లో తుపాకీ సంస్కృతికి నిదర్శనంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో శాంతి,భద్రతల అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఇటీవలి సంఘటనలపై ప్రతిపక్షాల నుంచి భగవంత్‌సింగ్‌మాన్ ప్రభుత్వం విమర్శలనెదుర్కొంటోంది. తుపాకీ సంస్కృతిని, గూండాయిజాన్ని ప్రోత్సహించే పంజాబీ గాయకులకు గత కొంతకాలంగా ఆదరణ ఉండేది. ఇప్పుడా సంస్కృతికి అడ్డుకట్ట వేసే చర్యలకు ఆప్ ప్రభుత్వం పూనుకుంది. ఆచరణలో ఎలాంటి ఫలితాలను సాధిస్తుందన్నది చూడాలి.

# లంచం ఇవ్వనిదే మా రాష్ట్రంలో ఏ పనీ జరగదు:

## ఉత్తరాఖండ్ మాజీ సిఎం తీరత్‌సింగ్ రావత్



**డెహ్రాడూన్:** తమ రాష్ట్రంలో లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగదని ఉత్తరాఖండ్ మాజీ సిఎం తీరత్‌సింగ్ రావత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కూడా ముఖ్యమంత్రిగా పని చేసినందున ఇలాంటివి చెప్పకూడదేమో అంటూనే ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఉత్తరాఖండ్‌లో కమీషన్లు ఉన్నాయనడంలో ఎలాంటి అనుమానం లేదని తీరత్‌సింగ్ అన్నారు. తమ రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి విడిపోయే సమయంలో ఏవైనా పనులు జరగాలంటే 20 శాతం కమిషన్లు ఇవ్వాల్సి వచ్చేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత అవి తగ్గాయి. కానీ, మళ్లీ ఆ విధానం కొనసాగుతోంది. కమిషన్లు 20 శాతం నుంచి ప్రారంభమయ్యాయి. కొంతమొత్తం ఇవ్వనిదేగాని ఉత్తరాఖండ్‌లో ఎవరికీ ఏ పనీ జరగదు. దీనికి ఫలానావారే బాధ్యులని చెప్పలేను. కానీ, ఇదే అలవాటుగా మారిందని తీరత్ సింగ్ అన్నారు. తీరత్‌సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఉత్తరాఖండ్‌లో ప్రస్తుతం బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉండగా, అదే పార్టీకి చెందిన సీనియర్ నేత ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత కలిగి ఉంది. తీరత్‌సింగ్ ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో యుపి నుంచి ఉత్తరాఖండ్ ఏర్పడిన విషయం గమనార్హం.

తీరత్‌సింగ్ వ్యాఖ్యలతో బిజెపి ఇరకాటంలో పడింది. ఇప్పటికే కర్నాటకలోని బిజెపి ప్రభుత్వాన్ని కమీషన్ల సర్కార్ అంటూ కాంగ్రెస్ విమర్శిస్తోంది. వివా దాస్పద వ్యాఖ్యలు చేయడం తీరత్‌సింగ్‌కు కొత్తేమీకాదు. తాను ఆ రాష్ట్ర సిఎం గా ఉన్న సమయంలో (గతేడాది మార్చిలో) మహిళల వస్త్రధారణపై ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇద్దరు పిల్లల తల్లై ఉండి కూడా ఓ మహిళ చిరిగిన జీన్స్ వేసుకుందని, అలాంటివారికి సభ్య సమాజానికి ఏం సం దేశం ఇస్తుందని తీరత్‌సింగ్ వ్యాఖ్యానించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 547, ఒకరు మృతి

## దేశంలో మొత్తం బాధితులు 4,46,66,924

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 547 కేసులు నమో దయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,924కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,26,924 మంది కోలుకోగా 9468మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,532కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,34,440కి చేరగా,79,85,028మంది వరకు కోలుకున్నారు.1,48,401మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,24,342కి చేరింది. అందులో 67,50,537మంది కోలుకున్నారు.71,431మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,70,382కి చేరింది.అందులో 40,28,221మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,447కి చేరింది.అందులో 35,54, 688మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

# 39 మంది అభ్యర్థులతో రెండు జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్

## వడ్గాం స్థానం నుంచి బరిలోకి జిగ్నేష్ మేవాని



**న్యూఢిల్లీ, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 39 మంది అభ్య ర్థులతో కూడిన రెండు జాబితాలను కాంగ్రెస్‌పార్టీ ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ యువనేత జిగ్నేష్ మేవాని వడ్గాం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగను న్నారు. బనస్‌కంఠ జిల్లాలో ఉన్న ఈ నియో జకవర్గం నుంచి 2017లో జిగ్నేష్‌మేవాని స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఆదివారం అభ్యర్థులతో కూడిన ఐదవ జాబితాను తొలుత ఉదయం విడుదల చేసింది. ఈ జాబితాలో మన్‌హర్ పటేల్ తదితరులు ఉన్నారు. అలాగే సాయంత్రం విడుదల చేసిన జాబితాలో 33 మంది అభ్యర్థులను పోటు కల్పించారు. ఈ జాబితాతో కలిపి కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 142కు చేరింది. కాగా, కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఐదవ జాబితాలో మోర్బి నుంచి జయంతి జెరజ్‌భాయ్‌పటేల్, జామ్‌నగర్ రూరల్ నుంచి జీవన్ కుంభార్‌వాడియా, ధ్రంగధ్ర నుంచి ఛత్రసిన్హా గుంజారియా, రాజ్‌కోట్ పడమర నుంచి మన్‌సుఖ్‌భాయ్ కలారియా, గరియాధర్ నియోజకవర్గం నుంచి దివ్యేష్‌చావ్డా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరవ జాబితాలోని 33 మంది అభ్యర్థుల్లో వడ్గాం అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్‌సి) నుంచి జిగ్నేష్ మేవాని, మాన్సా నుంచి ఠాకూర్ మోహన్‌సిన్హా, కలోల్ నుంచి బల్దేవ్‌జీ ఠాకూర్, జమాల్‌పూర్-ఖాడియా నుంచి ఇమ్రాన్‌ఖేడావాలా, అంకలేశ్వర్ నియోజకవర్గం నుంచి అమిత్ చావ్డా, దభోయి నుంచి బాల్‌కిషన్ పటేల్, జెట్‌పూర్ (ఎస్‌టి) స్థానం నుంచి సుఖ్‌రామ్‌భాయ్ రత్వా తదితరులు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఈ నెల 4న 43 మంది అభ్యర్థులతో తొలి జాబితా, 10న మరో 46 మంది అభ్యర్థులతో మరో జాబితా విడుదల చేసింది. ఎలాగైనా గుజరాత్ నుంచి బిజెపిని ఇంటికి సాగనంపాలనే ధ్యేయంతో కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తున్నది. ఈ రాష్ట్రంలో కాషాయదళం రెండుదశాబ్దాలకుపైగా అధికారంలో కొనసాగుతున్న సంగతి విదితమే. 182 అసెంబ్లీ నియోజకవర్గాలున్న గుజరాత్ రాష్ట్రంలో రెండు విడతలుగా డిసెంబరు 1, 5, పోలింగ్ జరుగనున్నది. అదే నెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

# రైల్వేట్రాక్‌పై భారీపేలుడు

## ఉగ్రమూకల పనేనని అనుమానం



**జైపూర్, నవంబరు 14:** ప్రధాని ప్రారంభించిన రెం డురోజులకే రైల్వేట్రాక్‌పై భారీ పేలుడు సంభవించింది. కేవలం ట్రాక్‌ను పేల్చివేసే లక్ష్యంతోనే ఈ పేలుడు జరిపారు. ప్రధాని నరేంద్రమోడీ చేతులమీదుగా ఈ రైల్వేలైన్ రెండు వారాలక్రిందటే ప్రారంభించారు. పేలుడుకోసం మూడు కిలోల డైనమైట్‌ను ఉపయో గించినట్లు అధికారులు గుర్తించారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ సమీపంలో శనివారం 7.30 గంటల సమయంలో ఈపేలుడు చోటుచేసుకుంది. పేలుడు జరగడానికి రెండు గంటలముందు ఆమార్గంలో ఓప్యాసింజర్‌రైలు వెళ్లింది. ఉదయ్‌పూర్ అహ్మదాబాద్ మార్గంలోబ్రాడ్‌గేజ్ లైన్‌లో ఓ వంతెన వద్ద ట్రాక్‌ను పేల్చివేసినట్లు గుర్తించిన అధికారులు ఆమార్గంలో రైళ్లరాకపోకలు నిలిపివేయడంతోప్రమాదం తప్పింది. ఇది ఉగ్రవాదుల దుశ్చర్యగా పోలీసులు అనుమాని స్తున్నారు. రాజస్థాన్‌పోలీసులు, ఎన్ఐఎ అధికారులు ఉగ్రదాడికోణంలో దర్యాప్తుచేస్తున్నారు. శని ఆదివారాల రాత్రి స్లంబర్ మేఘా హైవేపై ఓడా రైల్వేబ్రిడ్జి సమీపంలో పేలుడు సంభవించడంతో రైల్వేట్రాక్‌లు దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు ఆదివారం తెలి పారు. అక్టోబరు 31నుంచి ఈమార్గంలో రైళ్లరా కపోకలు కొనసాగుతున్నాయి. రాత్రివేళ పెద్ద పేలుడు శబ్దం సంభవించింది. ఆ తర్వాతరైల్వే అధికారులకు పోలీసులకు స్థానిక అధికారులకు సమాచారం అందించామని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఎటిఎస్; స్థానికపోలీసులు, ఎఫ్ఎస్ఎల్ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని విచారణచేపట్టారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తుచేయాల్సిందిగా అటు రాజ స్థాన్ డిజిపికి సిఎం అశోక్‌గెహ్లోత్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ఎటిఎస్ బృందాలు ఘటనాస్థ లంలో దర్యాప్తును ముమ్మరంచేసాయి. ఈసంఘటన పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సతీష్‌పూనియా అన్నారు. ఇందుకు సిఎం గెహ్లోత్ బాధ్యతవహించాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్రంలో నిఘా వైఫల్యాలు కొనసాగు తున్నాయి. సిఎం జవాబుదారీగా ఉండాలని, పోలీ సింగ్ పటిష్టంగా ఉండాలన్నారు.

# ఉరితీసేందుకు ఏడుసార్లు ఆదేశాలు

## రాజీవ్ హత్యకేసు దోషి నళిని శ్రీహారన్



**చెన్నై, నవంబరు 14:** రాజీవ్‌గాంధీ హత్య కేసులో తన ప్రమేయం ఏమీలేదని నళిని శ్రీహరన్ మరోమారు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రాజీవ్ హత్య కేసు దోషులంతా జైలు నుంచి బయటపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నళిని మీడియాతో మాట్లాడారు. జైలు జీవితం గురించి, ప్రియాంక గాంధీ తనను కలవడం గురించి వివరాలను పంచుకున్నారు. తన భర్త శ్రీహరన్ స్నేహితులతో తిరిగిన మాట వాస్తవమే అయినా వాళ్ల కుట్రలో తనకు సంబంధం లేదని వివరించారు. కోర్టు తనను దోషిగా నిర్ధారించి, ఉరిశిక్ష వేశాక క్షణక్షణం భయంగా బతికానని నళిని తెలిపారు. ఉరిశిక్ష అమలుకు ఏడుసార్లు వారెంట్ అందిందని, ఇంతటితో తన జీవితం ముగిసిందని భయాందోళనలకు గురయ్యానని చెప్పారు. కోర్టు నన్ను దోషిగా తేల్చింది కానీ హత్య కుట్రతో నాకు సంబంధం లేదు. నిజమేమిటో నా అంతరాత్మకు తెలుసు అని నళిని వ్యాఖ్యానించారు. 2001లో ఉరి శిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చేంత వరకు భయంభయంగానే బతికానని చెప్పారు. రాజీవ్ గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ తనను కలిసిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ప్రియాంక చాలా మంచి వ్యక్తి. ఆమె నిజంగా దేవతే. ఆ రోజు నన్ను కలవడానికి వచ్చినప్పుడు కూర్చోబెట్టి మాట్లాడారు. జైలు అధి కారులు మమ్మల్ని కూర్చోనిచ్చేవాళ్ల కాదు. కానీ ప్రియాంక నన్ను తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. తన తండ్రిని ఎందుకు చంపారని అడుగుతూ భావో ద్వేగానికి లోనయ్యారు. అప్పుడామె ఏడ్చేశారు అని నళిని వివరించారు. జైలుకు వెళ్లే సమయంలో తను రెండు నెలల గర్భవతినని నళిని చెప్పారు. జైలులోనే బిడ్డకు జన్మనిచ్చానని, రెండేళ్ల వయసులో తనకు దూరమయ్యానని నళిని తెలిపారు. ఇప్పుడు తన కూతురు హరిత్ర లండన్‌లో డాక్టర్‌గా పని చేస్తోందని చెప్పారు. భర్తతో కలిసి కూతురును చూడటానికి వెళతానని నళిని పేర్కొన్నారు.

# గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఒవైసీకి నిరసన సెగ

**గాంధీనగర్, నవంబరు14:** వచ్చే నెలలో జరగనున్న గుజరాత్ అసెం బ్లీ ఎన్నికల్లో గెలిచి మరోసారి అధి కారంలోకి రావాలని ఆశిస్తున్న బిజె పికి ప్రతిపక్షాల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షానికి తోడు ఆమ్ ఆద్మీ పార్టీ



కూడా బరిలో నిలవడంతో త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్, ఆప్‌తో పాటు ఎఐఎంఐఎం కూడా పలు స్థానాల్లో పోటీ పడుతోంది. ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల కోసం మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రచారం చేస్తున్నారు. అయితే ఆయన ప్రచారానికి కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఒవైసీకి నల్లజెండాలు, మోడీ మోడీ నినా దాలతో స్వాగతం పలుకుతున్నారు. సూరత్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ అభ్యర్థి తరపున ప్రచారం చేసేందుకు ఒవైసీ నగరానికి వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వారిష్ పఠాన్‌తో కలిసి ఆయన ప్రసంగించారు. అయితే, ఆయన వేదికపైకి రాగానే కొందరు యువ కులు ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో నినాదాలు చేయడం ప్రారంభిం చారు. ఒవైసీ పర్యటనను వ్యతిరే కిస్తూ నల్లజెండాలు ప్రదర్శించారు. ఆయన ప్రసంగానికి పలుమార్లు అడ్డు తగిలారు. కాగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో ఉన్న చిన్న పార్టీలలో ఎంఐఎం ఒకటి. మైనారిటీల ప్రాబల్యం ఉన్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన పార్టీ మరికొంత మంది అభ్యర్థులను బరిలోకి దించే అవకాశం ఉంది. కాగా, వచ్చే నెల 1,5 తేదీల్లో గుజ రాత్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్ని కలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడుతాయి.



# బాలలనేస్తం చాచాజీకి ఘన నివాళి

## శాంతివనంలో పుష్పాంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా గాంధీ, కెసి వేణుగోపాల్

## ప్రథమ ప్రధానికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించింది. నెహ్రూ జన్మించిన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఎఐసిసి ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సోమవారం ఢిల్లీలోని నెహ్రూ స్మారకం శాంతివనాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. పలువురు కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియా ద్వారా దేశానికి నెహ్రూ చేసిన సేవల్ని గుర్తు చేశారు.

పండిట్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాత అని మల్లికార్జున్ ఖర్గే కొని యాడారు. ఆయన సేవల్ని గుర్తు చేసుకోకుండా 21వ శతాబ్దంలో భారత్‌ని ఊహించలేమన్నారు. ప్రజాస్వామ్యానికి ఆయన ఓ ఛాంపియన్ అంటూ ట్విటర్ వేదికగా నెహ్రూ సేవల్ని గుర్తు చేశారు. ఆయన ప్రగతిశీల ఆలోచనలకు అను గుణంగానే దేశం సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిం దన్నారు. ఆయన నిజమైన దేశభక్తుడని ఖర్గే పేర్కొన్నారు.

మహారాష్ట్రలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్..నెహ్రూ జన్మదినం సందర్భంగా ఆయన రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంథాన్ని యాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలకు పంపిణీ చేస్తామని తెలిపారు. అందుకోసం ఢిల్లీ నుంచి 600 కాపీలు తెప్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విటర్‌లోనూ నెహ్రూ సేవల్ని గుర్తు చేస్తూ పోస్ట్ పెట్టారు. నెహ్రూను సామ్యవాది, ప్రజాస్వామ్యవాది, మానవతావాది, లౌకికవాదిగా కొనియాడారు. సంక్షేమ రాజ్యాన్ని ఆకాంక్షించిన నేతగా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. నెహ్రూ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

1989, నవంబర్ 14న జన్మించిన నెహ్రూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనం తరం ప్రథమ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964, మే 27న తుదిశ్వాస విడిచే వరకూ ఆ పదవిలో కొనసాగారు.

# బలవంతపు మతమార్పిళ్లపై మీచర్యలేమిటి?

## కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,నవంబరు 14:** దేశంలో బలవంతపు మతమార్పిడి తీవ్రంగా పరిగణించాల్సిన అం శమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. కేంద్రం ఈ పరిణామాలపై వెంటనే స్పందించి ఇలాంటి కార్యక్రమాలను కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని వెల్లడించింది. బలవం తపు మతమార్పిళ్లు ఆగనిపక్షంలో ఖచ్చితంగా కఠినమైన పరిస్థితులు ఏర్పడతాయని, అంతేకా కుండా కఠిన చర్యలు కూడా తప్పవని హెచ్చరించింది. జస్టిస్ ఎంఆర్‌షా, హిమా కోహ్లీలతో కూడిన బెంచ్ సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతాను ఈ కార్యా చరణను నిలువరించేందుకు తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఈదురాచారం అత్యంత తీవ్రమైన అంశమని కేంద్రం ఇందుకు సంబంధించి కఠిన కార్యాచరణ అమలుచేయాలని, లేనిపక్షంలో క్లిష్టపరిస్థితులు ఉత్పన్నం అవుతాయని హెచ్చరించింది. మీరేమి చర్యలు తీసుకోవాలను కుంటున్నారో కూడా తెలియజేయాలని సుప్రీం కేంద్రాన్ని కోరింది. ఈ బలవం తపు మత మార్పిడి అనేది సాంఘిక దురాచారమేనని, దేశభద్రతకుసైతం ముప్పు కలు గుతుందని, మతస్వేచ్ఛ, మతవిశ్వాసాలకు భంగం కలిగించేదిగా ఉంటుం దన్నారు. ఈ దురాచారాలపై కేంద్రం వైఖరి స్పష్టంగా ఉండాలని, వెంటనే ప్రభుత్వ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలుచేసిన వ్యాజ్యం స్వీకరించిన సుప్రీంబెంచ్ కేంద్ర రాష్ట్రాలు ఈ సాంఘిక దురాచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ మతమార్పిడిలు ఎక్కువగా భయభ్రాంతులనుచేసి,బెదిరించి, ప్రలోభాలకు గురిచేసి బహుమతులు, నగదురూపేణా గిఫ్టులు ఎరవేసి చేయడాన్ని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది.

# సిరియా మిలిటరీ ఎయిర్ బేస్‌పై ఇజ్రాయెల్ దాడి!



**డమాస్కస్, నవంబరు 14:** సిరియాపై ఇజ్రాయెల్ మరోసారి భీకర దాడికి పాల్పడింది. హామ్స్ ప్రావి న్స్‌లో ఉన్న షరియత్ మిలిటరీ ఎయిర్ బేస్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. ఈ విషయాన్ని సిరియా మిలిటరీ ధృవీకరించింది. ఇజ్రాయెల్ దాడు లతో తమ ఎయిర్‌బేస్ స్వల్పంగా ధ్వంసమయిం దని వెల్లడించింది. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించగా పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ విమానాశ్రయాన్ని కొంత కాలంగా ఇరాన్ వైమానిక దళం ఉపయోగించుకుంటోంది. ఈకారణంగానే ఇజ్రాయెల్ దాడికి దిగినట్లు సమా చారం.రన్‌వేను ధ్వంసం చేయడమే లక్ష్యంగా దాడులు జరిపింది. రెండు నెలలక్రితం కూడా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమా స్కస్‌పై దాడి చేసింది. ఇంటెలిజెన్స్ కార్యాలయాలు, అత్యున్నత ర్యాంకులు కలిగిన అధికారుల కార్యాలయాలే లక్ష్యంగా క్షిపణులనుప్రయోగించింది.ఆ దాడు ల్లోముగ్గురుసైనికులు ప్రాణాలుకోల్పోగా మరో10మంది తీవ్రంగా గాయపడ్డారు.



# కొవిడ్ మహమ్మారిపై పోరుకు జి20 ప్రత్యేక నిధి!

**జకార్తా, నవంబరు 14:** అభివృద్ధి చెందుతోన్న దేశాలు తదుపరి సం భవించే కొవిడ్ లాంటి మహమ్మారులను సమర్థంగా ఎదుర్కొనేందుకు గాను జి20 దేశాల ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రులు 1.4 బిలియన్ డాలర్లతో ఉమ్మడి నిధిని ప్రారంభించారు. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మహమ్మారి నిధిని లాంచ్ చేశారు. తదుపరి మహమ్మారిని నిరోధించేందుకు, దాన్ని ఎదుర్కొ నేందుకుగాను ఈ ఫండ్‌ను ఏర్పాటు చేసేందుకు జి20 అంగీకరించింది. కూటమి సభ్యదేశాలతో పాటు ఇతర దేశాలు, దాతృత్వ సంస్థలు ఆర్థిక సహకారం అందించాయి. కానీ 1.4 బిలియన్ డాలర్లు సరిపోవు. కనీసం 31 బిలియన్ డాలర్లు అవసరం అని విడోడో పేర్కొన్నారు. పాండమిక్ ఫండ్ ఆరోగ్య సంక్షోభాలను మెరుగ్గా ఎదుర్కొనేందుకుగాను అల్ప, మధ్య ఆదాయ దేశాలకు తోడ్పడే ఒక ముఖ్యమైన సాధనమని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డేవిడ్ మాల్పాస్‌తెలిపారు. ప్రపంచాన్ని సురక్షితంగా మార్చడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఇప్పటివరకు 24 దేశాలు భాగస్వామ్యమైన ఈ ఫండ్‌లో దాదాపు మూడోవంతు నిధులు అమెరికా సమకూర్చింది. బ్రిటన్, భారత్ చైనా, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా, జపాన్‌లు ఇతర ప్రధాన దాతలుగా ఉన్నాయి. కొవిడ్ నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణలోని తీసుకుంటూ భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య విపత్తులతో ఏర్పడే ముప్పును తగ్గించేందుకు ఈ నిధిని ప్రారంభించారు.

# అత్యధిక నేరచరితుల్ని నిలబెట్టిన కాంగ్రెస్! ఎడిఆర్ నివేదిక

**గాంధీ నగర్, నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు అధికార బిజెపితో పాటు కాంగ్రెస్, ఆప్ వంటి విపక్ష పార్టీలకు కూడా ఎంతో కీలకంగా మారిపోయాయి. బిజెపిని ఎలాగైనా గద్దెదించేందుకు కాంగ్రెస్, ఆప్‌తో పాటు పలు పార్టీలు ఇప్పుడు సర్వశక్తులొడ్డుతున్నాయి. ఈ పోరులో కాంగ్రెస్ అందరి కంటే ముందుంది. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు దఫాలుగా జరిగే గుజరాత్ అసెంబ్లీ ఎన్నిల్లో అన్ని పార్టీలు దాదాపుగా నేరస్తులకు టిక్కెట్లు ఇస్తుండగా, ఇందులో కాంగ్రెస్ పార్టీ అందరి కన్నా ముందున్నట్లు తేలింది. దేశంలో ప్రజాస్వామ్య సంస్కరణల కోసం పోరాడుతున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ ఈ వివరాలను బయటపెట్టింది. గుజరాత్ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అన్ని పార్టీలు నేరమయ రాజకీయాల్ని నమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో నేరస్తులకు అన్ని పార్టీలు దాదాపుగా టిక్కెట్లు కేటాయిస్తున్నాయి. ఇందులో కాంగ్రెస్ కాస్త ముందున్నట్లు ఎడిఆర్ నివేదిక చెబుతోంది. 2004 నుంచి గుజరాత్‌లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి 6043 మంది పోటీ చేస్తే వీరిలో 685 మంది నేరస్తులు గెలిచారు. 2004 నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన 659 మంది అభ్యర్థుల్లో 32 శాతం అంటే 212 మంది తమకు నేరచరిత్ర ఉందని అఫిడవిట్లలోనే పేర్కొన్నారు. వీరిలో 15 శాతం మంది అంటే 106 మందిపై అతి తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ఎడిఆర్ నివేదిక వెల్లడించింది. అలాగే బిజెపి నుంచి పోటీ చేసిన 684 మందిలో 24శాతం అంటే 162 మంది నేరస్తులు ఉన్నట్లు తెలింది. గుజరాత్‌కే చెందిన భారతీయ ట్రైబల్ పార్టీ అత్యధికంగా టిక్కెట్లు ఇచ్చిన వారిలో 36శాతం మంది నేరస్తులున్నారు. అయితే ఈ పార్టీ 2004 నుంచి ఇప్పటి వరకూ కేవలం 14 మందినే నిలబెట్టింది.

# గుజరాత్ ఎన్నికలకు కాంగ్రెస్ పరిశీలకుల నియామకం

**అహ్మదాబాద్,నవంబరు 14:** గుజరాత్ అసెంబ్లీలోని 182 స్థానాలకు జరు గనున్న ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను నియ మించింది. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు ఎనిమిదవ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ పార్టీ పరిశీలకులుగా దక్షిణమండలానికి నియమితులయ్యారు. ఆయన సూరత్‌లోనే ఎన్నికలయ్యేంతవరకూ బసచేస్తారు. సౌరాష్ట్ర జోన్‌కు మోహ న్‌ప్రకాష్ పరిశీలకులుకాగా ఆయన రాజ్‌కోట్‌నుంచి పరిశీలనచేస్తారు. మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్‌ను సెంట్రల్ రీజియన్ పరిశీ లకులుగా పనిచేస్తారు. బరోడా కేంద్రంగా ఆయన ఎన్నికలకు పనిచేస్తారు. పార్టీ నాయకులు బికె హరిప్రసాద్; కెహెచ్‌మునియప్పలు ఉత్తర మం డలంలో ఉంటారు. వారంతాకూడా అహ్మదాబాద్‌కేంద్రంగా ఎన్నికలను పర్యవేక్షిస్తారని పార్టీప్రకటించింది. మొత్తం 26 లోక్‌సభ స్థానాలకు కూడాపరిశీలకులనునియమించింది. ఈలోక్‌సభా నియోజకవర్గాలపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల ప్రక్రియకు సన్నద్ధతను వారంతా పర్య



వేక్షిస్తారు. షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్ లిలోతియా, జైకిషన్‌లను సాధారణ పరిశీలకులుగాను, శివాజీరావు మోగేను దక్షిణగుజరాత్; కాంతిలాల్ భూరి యాను సెంట్రల్ గుజరాత్ పరిశీలకులుగానియమించారు. రెండు దశా బ్దాలపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు ఈసారి కాంగ్రెస్ పార్టీ శతవిధాలా కృషిచేస్తోంది.

# బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడిన ట్రంప్ కూతురు

## దగ్గరుండి పెళ్లి జరిపించిన అమెరికా మాజీ అధ్యక్షుడు



**వాషింగ్టన్, నవంబరు 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నటి మార్లా మాపెల్స్ ఏకైక కుమార్తె టిఫానీ ట్రంప్ వైవాహిక జీవితం లోకి అడుగుపెట్టారు. బాయ్ ఫ్రెండ్ మైఖేల్ బౌలస్‌ను సౌత్ ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో ఉన్న తమ ఫ్యామిలీ క్లబ్‌లో వివాహం చేసుకున్నారు. అంగ రంగ వైభవంగా జరిగిన వివాహానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లాంగ్ స్లీవ్ వెడ్డింగ్ గౌనులో టిఫానీ మెరిసిపోయారు. ఆమె తల్లి మార్లా లావెండర్ ఈవెనింగ్ గౌన్ ధరిం చారు. ఈ రెండింటినీ ప్రముఖ డిజైనర్ ఇలీసాబ్ రూపొందించారు. ఈ వివాహానికి ట్రంప్ సహా ఇవాంకా ట్రంప్, ఆమె భర్త జేరెడ్ కుష్నర్, మెలానియా ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఎరిక్ ట్రంప్, బరోన్ ట్రంప్ తదితరులు హాజరయ్యారు. ట్రంప్ దగ్గరుండి ఈ పెళ్లి జరిపిం చారు. టఫానీని వివాహ వేదిక వద్దకు తీసుకొచ్చిన ట్రంప్ ఆ తర్వాత ఆమెకు ముద్దుపెట్టి వరుడు మైఖేల్‌కు వధువు చేతిని అందించారు.

# చిన్ననాటి స్నేహితుడితో జో బైడెన్ మనవరాలి పెళ్లి



**వాషింగ్టన్, నవంబరు14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మనవరాలు నయోమీ బైడెన్ వివాహం వచ్చే శని వారం వైట్‌హౌస్ లాన్ జరగనుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం నుం చి న్యాయశాస్త్ర పట్టభద్రురాలైన పీటర్ నీల్‌ను ఆమెవివాహంచేసుకో నున్నారు. ఓ ప్రెసిడెంట్ మనవరాలు వైట్‌హౌస్‌లో పెళ్లి కూతురుగా నడవడం ఇదే మొదటి సారి కావడం విశేషం. అయితే వైట్‌హౌస్‌లో ఇది 10వ డాక్యుమెంట్ వెడ్డింగ్ అవనుంది. ఇక్కడ ఇప్పటికే 18 వివాహాలు జరిగాయి. వాటిలో మెజారిటీ అధ్యక్షుడి కుమార్తెల పెళ్లి వేడుకలే ఉన్నాయి. వైట్‌హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ ప్రకారం ఈ ప్రదేశంలో అమెరికా అధ్యక్షుడి మనవరాలి వివాహం జరగ నుండటం ఇదే తొలిసారి. జోబైడెన్ కొడుకు హంటర్ బైడెన్ కుమార్తె అయిన 28 యేళ్ల నయోమీ, నీల్‌తో గత నాలు గేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. నయోమీ న్యాయవాద వృత్తిలో ఉండగా నీల్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లా స్కూల్ నుండి పట్టభద్రుడయ్యారు. వారిద్దరూ వాషింగ్టన్‌లో నివసిస్తున్నారు.

# 64 కోట్లను దాటేసిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.15 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతున్నాయి. సోమ వారం నాటికి మొత్తం 64.04 కోట్లకు కరోనా బాధితులుపెరిగారు. వారిలో ఇప్పటివరకూ 66.15 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 35,792 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమందివరకూ ఇప్పటికీ చికిత్సలు పొందుతూనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.51 లక్షలమందిచనిపోయారు. మరో 7645 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు రికవరీలు 23.01 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 38.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7799 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.39కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.31 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 19.60 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.93 లక్షలమంది చనిపోయారు. మరో 9276 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,49,552 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,969 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,19,929మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగామారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,887మందిచనిపోయారు.రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2,13,230 మందిపరిస్థితి మరింతగా క్షీణించినట్లు తెలుస్తోంది.

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవసరం.

-రోష్ ఫోకాల్డ్

# అగ్రనేతల భేటీకి జి20 వేదిక!

అంతర్జాతీయంగా రెండు దేశాలు ఒకటికి ఒకటి ప్రపంచదేశాలపై ఆధిపత్యం కొనసాగించేపోరుతో ఉంటాయి. రెండుదేశాలు తరచూ ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకోవడం, ఆపై ఎవరికివారు తమ మిత్రదేశాలను మచ్చికచేసుకుని తమ బలప్రదర్శన చేయడం రివాజుగా వస్తోంది. ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాలు చైనా, అమెరికాలపరంగా నిత్యం ఏదో ఒక వివాదాస్పద వార్త వింటూనే వస్తున్నాం. సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఒకవైపు, ప్రపంచ వాణిజ్య, నదీజలాలపై గుత్తాధిపత్యం సాధనకోసం చైనా నిరంతరం తన పట్టును బిగిస్తూనే ఉంది. అలాగే తీరం వెంబడి ఉన్న చిన్నదేశాలను పెట్టుబడులు, కండబలంతో అదిరించో బెదిరించో తన దారికి తెచ్చుకోవడం చైనాకు రివాజుగా వస్తున్నసంగతి తెలిసిందే. ఇక ఈ రెండుదేశాల సంబంధాలు భిన్నకోణాల్లో ఉంటే ఇపుడు ఈ అగ్రదేశాధినేతలు ఇరువురి భేటీ ప్రపంచదేశాలకు ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇండోనేసియా నగరం బాలిలో జరిగే జి20 దేశాల సమావేశం సందర్భంగా ఇరువురి భేటీ జరిగింది. తైవాన్‌పై సైనికచర్య, దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా ఆధిపత్య ధోరణులు, హాంకాంగ్‌పై అణిచివేత పద్ధతులు, నిర్బంధ వాణిజ్య విధానాలు, స్వయంప్రతిపత్తి ఉన్న తైవాన్‌పై సైనికచర్య, చైనాలోని ఉయ్‌ఘుర్ ముస్లింలపై బీజింగ్ పాలకులు అమలు చేస్తున్న ఉక్కుపాదం వంటివి ఇపుడు అమెరికా జిన్‌పింగ్ వద్దప్రస్తావిస్తుందని ఇప్పటికే అంచనాలు వెల్లడి అయ్యాయి. అలాగే ప్రపంచం మొత్తం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఖండిస్తున్నప్పటికీ పాకిస్థాన్, చైనా, ఇరాన్ వంటి కొన్ని దేశాలు మాత్రమే నిర్లిప్తంగా ఉన్నాయి. తైవాన్‌పై సైనికచర్యను ముందు నుంచీ అమెరికా వ్యతిరేకిస్తోంది. తైవాన్‌కు అండదండలిస్తామని ముందుగానే ప్రకటించడంతోపాటు అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీపెలోసీ ఆ దేశంలో పర్యటించి మరీ చైనాకు సవాల్ విసిరారు. అలాగే చైనా సైనిక కసరత్తులు, సమీపంలోని సముద్రజలాల్లోకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం వంటివాటిద్వారా తైవాన్‌పై తమకే హక్కులని పేర్కొంటూ వస్తోంది. ట్రంప్ హయాం నుంచి ఇరుదేశాలు ఒకరిపై ఒకరు వాణిజ్య సుంకాలు విధించుకున్నారు. చైనా దిగుమతులను కట్టడిచేసిన అమెరికా చైనా కంపెనీలకు చిప్‌ల సరఫరాను కూడా పరిమితం చేసింది. దీనితో చైనా ఇపుడు ఇతర దేశాలపై ఆధారపడక తప్ప లేదు. ఈ పరిస్థితుల్లో బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీ ఇపుడు ప్రధాన చర్చనీయాంశం అయింది. ఇప్పటివరకూ నేరుగా ఇరుదేశాధినేతలు ముఖాముఖి భేటీ అయిన దాఖలాలు లేవు. కేవలం ఐదారు విడియో కాల్స్ లేదా ఫోన్‌కాల్స్‌తో సంప్రదింపులు మాత్రమే జరిగాయి. ఇరుదేశాల విదేశాంగమంత్రులు మాత్రమే పరస్పరం తమతమ అభిప్రాయాలు, తమ వైరుధ్యాలను పంచుకోవడం జరిగింది. కొవిడ్ మహమ్మారి ఆవిర్భావం చైనానుంచే జరగడంతో చైనాపై ప్రపంచదేశాలను ఏకం చేసేందుకు ఆనాడు ట్రంప్ చేసిన ప్రయోగం మెజార్టీ దేశాల్లో సానుకూలత కనిపించింది. అయితే చైనా తరచూ నిర్వహిస్తున్న ఆక్రమణలు, తన అండదండలున్న దేశాల్లో ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదుల నిషేధిత జాబితాలపరంగా కూడా మోకాలడ్డుతుండటం అగ్రరాజ్యాలకు ససేమిరా నచ్చడంలేదు. మధ్యంతర ఎన్నికల్లో తన పట్టును పెంచుకున్న బైడెన్, మూడోసారి అధ్యక్షుడిగా పగ్గాలు చేతబట్టిన జిన్‌పింగ్‌ల భేటీగడచిన 11 ఏళ్లలో ఈ హోదాలో ఇదే మొదటిసారి. ఇరుదేశాలమధ్య సామరస్యపూర్వక వాతావరణం ఏర్పడుతుందా? చర్చల ద్వారా ఇరుదేశాల్లో నెలకొన్న వైరుధ్యాలకు ముగింపు లభిస్తుందా అన్నది కూడా సందేహమే. ఇండోనేసియాలోని బాలినగరంలో జి20 దేశాధినేతల శిఖరాగ్రసదస్సు జరుగుతున్న నేపథ్యంలో ఇపుడు ప్రత్యేకించి బైడెన్ జిన్‌పింగ్‌ల భేటీయేప్రపంచదేశాలకు ఉత్కంఠ రేపుతోంది. ఆర్థికంగాను, వాణిజ్యపరంగాను, మానవ హక్కుల పరంగాను, రక్షణరంగం, భద్రతా పరంగా ఇరుదేశాలమధ్య ఎంతో అగాథం నెలకొంది. ఇరుదేశాల సంబంధాలు ట్రంప్ హయాంనుంచి మరింతగా దెబ్బతిన్నాయి. చైనా అనుసరిస్తున్న వైఖరి ఎంతమాత్రం సమర్థనీయం కాదంటూ అమెరికా ప్రతినిధులు పదేపదే తమ నిరసనల రూపంలోను, అభిప్రాయాలపరంగాను స్పష్టం చేస్తూ వచ్చారు. అన్నింటికంటే తైవాన్ ఇపుడు రెండు దేశాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తైవాన్ తమ భూభాగమేనని, ఎప్పటికైనా తమ పరిధిలోకి తీసుకుంటామని, అవసరమైతే సైనిక చర్య తప్పదని చైనా హెచ్చరించింది కూడా. అక్కడితో ఆగకుండా తైవాన్ గగన స్థలంలోకి యుద్ధవిమానాలను లెక్కకుమించి పంపించి విన్యాసాలు చేసింది. తైవాన్‌ను మరింతగా భయపెట్టేందుకు వీలుగా పరిసరాల్లోని సముద్రజలాల్లోకి క్షిపణి ప్రయోగాలు చేయడం కూడా అమెరికాకు అసలు నచ్చలేదు. అలాగే పొరుగుననే ఉన్న ఉత్తరకొరియా కూడా అణుక్షిపణుల ప్రయోగాలు పరీక్షలపై చైనా నోరుమెదపకపోవడం కూడా శ్వేతసౌధం పాలకులకే కాదు ఇతర అగ్ర రాజ్యాలకు కూడా సుతరాము నచ్చడంలేదు. ఉత్తరకొరియా అనుసరిస్తున్న ఏకపక్ష పోకడలపైనా విస్తృత చర్చలు జరిపేందుకు ఇపుడు జి20 సదస్సు కూడా వేదిక అవుతోంది. ఈ పరిణామాలన్నీ చైనా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇస్తున్న తోడ్పాటువల్లనే జరుగుతున్నాయన్న భావన అమెరికా పెద్దలకు లేకపోలేదు. వీటన్నింటికిచెక్‌పెట్టేందుకే అన్నట్లు జి20 సదస్సు సందర్భంగా ఇరువురుఅగ్రనేతలు భేటీ అయ్యారు. తొలిసారి జరిగిన ఈ భేటీలో విస్తృత స్థాయి చర్చలుజరక్కపోయినా విడతలవారీగా అయినా కొనసాగితే ఈ రెండుదేశాలమధ్య నెలకొనే సుహృద్భావ సంబంధాలు ప్రపంచ దేశాలకు మేలుచేస్తాయని ఖచ్చితంగా చెప్పగలం. ఆ దిశగా ఇతర దేశాలు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిరుపేదల కష్టాలనుచూసి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

మంచి మాట సులువైన కర్తవ్యం వంటిది. చెడు పలుకకుండా ఉండడానికి మూల్యం లేని మౌనం చాలు.



టిలోట్సన్

## ప్రజావాక్కు



### ప్రకృతిని నాశనం చేస్తున్నారు

మైనింగ్ పేరుతో దేశం, రాష్ట్రంలో గుట్టలప్రాంతాలను యధేచ్ఛగా తవ్వడం పర్యావరణానికి ఎంతో చేటు చేస్తుంది. ప్రకృతి సంపద హరించుకుపోతుంది. తద్వారా వినాశనానికి దారి తీసే అవకాశం ఉంది. పచ్చని ప్రకృతిని కొల్లగొట్టి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. భవిష్యత్తులో గుట్టలు కనిపించకుండాపోయే ప్రమాదం ఉంది. మైనింగ్, రియల్ ఎస్టేట్ పేరుతో వందల ఎకరాలను తవ్వుతూ వెంచర్లు, ప్లాట్లు నిర్మించి భూతల్లిని గుల్ల పొడుస్తున్నారు. వేల సంవత్సరాల నాటి సహజ సంపదను కానరాకుండాచేస్తున్నారు. వన్యప్రాణుల జీవన విధానానికి ఆటంకం కలిగిస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీనెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాతకూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థలు ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసే వారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పశు సంపదను కాపాడండి

రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పశువులకు లంపివైరస్ వ్యాధి విజృంభిస్తోంది. వైరస్‌సోకి పశువులు నడవలేని స్థితికి చేరుకుంటున్నాయి. శరీరంపై మొదట చిన్న బొబ్బలు ఏర్పడి, తర్వాత రంధ్రాలు ఏర్పడి పుండ్లుగా మారుగుతున్నాయి. పశు వైద్యాధికారులు టీకాలు వేసినా అదుపులోకి రావడం లేదు. చాలా చోట్ల పశువులు ముఖ్యంగా దూడలు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి ఈ వ్యాధిపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా ఈ వ్యాధి నివారణకు ప్రత్యేక టీకాలు వేసి పశు సంపదను కాపాడాలి.

-తూలురు, రమణారావు, విజయనగరం జిల్లా

### రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ?

ప్రధాని రాష్ట్రపర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా కేంద్రంతో సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అయితే విభజన హామీల అమలు విషయం పక్కన బెడితే, రాష్ట్రప్రజలందరూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు. పాలకవైకాపా కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇప్పటికే ప్రకటించినా కేంద్రం ప్రైవేటీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోతుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేయబోమని చెప్పిన ప్రధాని అందుకు విరుద్ధంగా విశాఖఉక్కును ప్రైవేటీకరించాలని నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ ప్రమాణాలను పాటించడమే. కేంద్ర పాలకుల తీరు, దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్న విషయంమరోసారి స్పష్టమైంది. అయినా ముఖ్యమంత్రి విశాఖ ఉక్కు విషయం ప్రస్తావించకపోవడం వారి బలహీనతకు అద్దం పడుతున్నది. కేంద్రం వైఖరితో రాష్ట్ర పాలకులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేసిన మేలు చెప్పండి?

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని ముఖ్యమంత్రి అంటుంటే ఉత్తరాంధ్ర ప్రయోజనాలే ముఖ్యం అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారు. ఇంతకాలం అధికారంలో ఉన్నారు. అసలు ప్రజలకు కానీ మీ మీ ప్రాంతాల్లో కానీ మీరు చేసిన మేలు ఏమిటో చెప్పగలరా? గతంలో ఉత్తరాంధ్రకు వోక్స్‌వాగన్ పరిశ్రమవస్తే, మీ నిర్వాకంతో వేరే రాష్ట్రానికి తరలిపోయింది. మరో వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో ఉక్కు కర్మాగారం అతీగతీ లేదు. ప్రతిష్టాత్మక కియా కార్ల పరిశ్రమకు అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు వచ్చేవి. అధికార దురహంకారంతో వాటిని రాష్ట్రానికి రాకుండా చేశారు. మీ దుందుడుకు, అసంబద్ధ అవినీతిఆలోచనలతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపుకన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల ఆధునీకరణకు నాడు నేడు తీసుకొచ్చింది. అలాగే నాడునేడు కార్యక్రమాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, లైబ్రరీలు, గ్రామవార్డు కార్యాలయాలు, పోస్టాఫీసులు, రైల్వేస్టేషన్‌లు, కాలేజీలు, బస్‌స్టాండ్‌లు, కోర్టులు, ఇతర పాడుబడిన చారిత్రక కట్టడాలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేసి ఆధునీకరించాలి.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మాదక' మరణాలను అరికట్టలేమా?

**ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణ స్థాయిలో వివిధ కళారూపాల ద్వారా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్స కంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు.**

మోటె చిరంజీవి

మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకరం. ప్రపంచంలో 15 ఏళ్ల నుండి 70 ఏళ్ల వయస్సుగల వారిలో 30 కోట్ల మంది గత నాలుగేళ్ల నుంచి ఒక్కసారైనా ఏదోఒక మాదక ద్రవ్యాన్ని ఉపయోగించిన వారేనన్నది ఐక్యరాజ్యసమితి అంచనాలో వ్యక్తమైన అంశం. ఇప్పుడు యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్. డ్రగ్స్ చెరలో యువత విపరీతంగా డ్రగ్స్‌తీసుకొని బానిసై తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారు. డ్రగ్స్ అంటే శరీరాన్ని మత్తులో ముంచే పదార్థాలను మాద్రక ద్రవ్యాలు అంటారు. వాడుక భాషలో డ్రగ్స్ అని వ్యవహరిస్తారు. ఆరోగ్యానికి చేటు తెచ్చే ఈ పదార్థాలను రోజూ సేవించడం వలన అది అలవాటుగా మారుతుంది. నల్లమందు, కొకైన్, హెరాయిన్, డెమోరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్, చర్రస్, హ్యాష్ ఆయిల్, ఎల్.ఎస్.డి వంటి వాటితో పాటు డ్రగ్స్ అనేక రూపాల్లో ఉంటాయి. మనదేశంలోని చట్టం ప్రకారం గంజాయి కూడా మాదకద్రవ్యంగానే పరిగణించబడుతుంది. మత్తుని తీసుకొనే ప్రారంభ దశలో దానికి బానిస అయ్యే ఉద్దేశం ఎవరికీ ఉండదు. కౌమార దశలో ఉన్న పిల్లలు, యువత ప్రతి దానినీ ధిక్కార ధోరణితోనే చూస్తారు. ఎదుగుతున్న వయసులో వారి మనస్తత్వం అలాగే ఉంటుంది. ఈ క్రమం వాళ్ల డ్రగ్స్ తీసుకోవడం గొప్ప సాహసంగా భావిస్తారు. ముఖ్యంగా స్నేహితుల ద్వారా ఈ విష వలయంలోకి లాగబడతారు. ఆయాచితంగా వచ్చిపడే డబ్బు, వారంతపు వేడుకలు, వ్యాపారంలో నష్టాలు, భార్యభర్తల మధ్య గొడవల వలన వచ్చే చికాకులు మొదలైన వాటితో పెద్దవారు ఈ కూపంలోకి దిగుతారు. ధూమపానం, మద్యపానం వంటివి కూడా డ్రగ్స్ ఉచ్చులోకి లాగుతాయి. ఏదో సరదాగానో, తాత్కాలికంగానో ప్రారంభం అయిన ఈ దురలవాటు దీర్ఘకాలిక జాడ్యంగా మారుతుంది. ఒకసారి ఈ ఊబిలోకి దిగిన వాళ్లు బయటపడటం కష్టసాధ్యమే. వ్యసనంగా మత్తుపదార్థాలను విరివిగా తీసుకోవడం వలన మెదడులో ఉత్పత్తిఅయ్యే రసాయనిక ప్రభావాల వలన, అదే మత్తును మళ్లీ మళ్లీ కోరుకొంటారు. వీరి మెదడు ఆ మత్తుకి కండిషనింగ్ అయి బానిసగా మారిపోతుంది. ప్రపంచ జనాభాలో సుమారు పదిశాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలై ఉన్నారు. ప్రతియేటా రూ.200 నుంచి రూ.300 కోట్ల మాదకద్రవ్యాల వ్యాపారం జరుగుతున్నదని ఐరాస పేర్కొంది. మాదకద్రవ్యాల వ్యాపారం వల్ల సంపాదిస్తున్న డబ్బు ఆసియా, ఆఫ్రికా దేశాలలో తిరుగుబాట్లకు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించబడుతున్నదని, అంతర్జాతీయ మాదకద్రవ్యాలనియంత్రణ సంస్థ వెల్లడించింది. అఫ్గానిస్థాన్‌లో 'పాపి' (నల్లమందు) బాగా పండిస్తారు. దీనివల్ల వచ్చే డబ్బుతో తాలీబాన్ మొదలైన ఉగ్రవాదులు బలపడుతున్నారు. పాక్ గూఢచార సంస్థ పాకిస్థాన్ సైన్యం, మాఫియా ఏకమై మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేస్తున్నాయి. మనదేశంలో సుమారు 15కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలైనారు. కొకైన్ వ్యాపారం భారత్‌లోనూ బాగా సాగుతున్నది. కొకైన్ ఒక్క గ్రాము సుమారు ఇరవైవేల రూపాయల ధర ఉంటుందని సమాచారం. మనదేశంలో యేడాదికి 200 కిలోల కొకైన్ వినియోగిస్తున్నారని తెలుస్తున్నది. గతేడాది డ్రగ్స్ వినియోగం పెరిగినట్టు, నగరాలలో, పట్టణాలలో ముఠాలుగా ఏర్పడి కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తూ అనేక మంది పట్టుబడిన ఉదాంతాలున్నాయి. ఈ డ్రగ్స్‌రాకెట్‌లో పెద్దల హస్తం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మత్తులో ముంచెత్తే డ్రగ్స్



టీనేజ్ కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. వీటి బారిన పడిన వారు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగానే గడుపుతూ మృత్యువుకు చేరువవుతారు. డ్రగ్స్‌కి అలవాటుపడ్డవారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతుంటారని, సన్నిహితులకు దూరంగా గడుపుతారని, కోపం, సీరియస్‌గా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని వైద్యులు చెబుతున్నారు. డ్రగ్స్‌లో కూడా అనేక రకాలుంటాయి. ముక్కుద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజక్షన్ రూపంలో తీసుకునేవి, పొగ పీల్చేవి. గతంలో మన రాష్ట్రంలో గంజాయిని పండించిన వారు ఆర్థికంగా ఎదిగారు. ఏజెన్సీ ప్రాంతాలు, గుట్టల ప్రదేశాలలో గంజాయిని అంతర పంటగా వేసేవారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో గంజాయి పంట రాష్ట్రంనుండి తుడిచి పెట్టుకుపోయింది. అనేకమంది సిగరెట్లలో గంజాయిని పెట్టుకుని దమ్ముకొట్టే వారు. ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెబుతున్నా డ్రగ్స్ దందాలో యువత భాగస్వాములవుతున్నారని నిఘావర్గాలు హెచ్చరిస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలలో చాపకింద నీరులా డ్రగ్స్ వ్యాపారం విస్తరిస్తున్నది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి. కాలేజీలలో, పాఠశాలల్లో వారిప్రవర్తన ఎలా ఉంటుందో ఆరా తీయాలి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా సిగరెట్లు, బీడీలు తాగేవారి సంఖ్య అధికంగా ఉన్నది. వీటి అమ్మకాల మాటున డ్రగ్స్, మత్తు పదార్థాల విక్రయాలు పెరుగుతున్నాయి. 1985లో మన భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రిపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్ని చేసింది. దీనిప్రకారం మాదకద్రవ్యాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు కనీసం పదేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోను 1986 మార్చి 17న ఏర్పాటు చేశారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ వెల్లడించిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్ కారణంగా 1.05 లక్షల మంది మరణిస్తే 2015 నాటికి ఈ సంఖ్య 1.68 లక్షలకు చేరుకుంది. ఇప్పుడు రెండు లక్షలకుపైగా దాటింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 28.4 కోట్ల మంది నిషిద్ధ మాదకద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారని 2020లోనే తెలిపారు. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ విడుదలచేసిన గణాంకాలు చెబుతున్నాయి. మెడికల్ ట్రీట్మెంట్ తీసుకోవడానికి వచ్చేవారిలో కేవలం 10 శాతం మాత్రమే మనసా, వాచా, కర్మణా ఈ వ్యసనం నుండి బయటపడాలని దృఢమైన నిశ్చయంతో ఉంటారు. వీరికి శాస్త్రీయంగా వైద్యం అందిస్తే ఆ రొంపి నుండి బయటపడి కొత్త నాణెమువలే మెరుస్తూ నూతన జీవితానికి తెరతీస్తారు. ట్రీట్మెంట్‌కు వచ్చే మిగిలిన తొంభై శాతం మంది మాత్రం మానసికంగా చికిత్సకు సంసిద్ధులు కారు. వారికి తల్లిదండ్రులు బలవంతంగా ట్రీట్మెంట్ ఇప్పిస్తారు. ఈ సందర్భాల్లో ఎటువంటి ట్రీట్మెంట్ అయినా సత్ఫలితాలను ఇవ్వలేదు. ఎంతటి అధునాతనమైన కారు ఉన్నప్పటికీ ఆ కారు పరుగులీడటానికి రహదారి కావల్సిందేగా. అలాగే వ్యసనం నుండి విముక్తికి ట్రీట్మెంట్ సజావుగా సాగాలంటే రోగి మానసిక సన్నద్ధత అతి ప్రధానమైన అంశం. డిఅడిక్షను ట్రీట్మెంట్ కోసం శాస్త్రీయమైన వైద్యాన్నే ఆశ్రయించాలి. నాటు విధానాలకు వెళితే చేతులారా మరింత చేటు చేసుకొన్నట్లయివుతుంది. ఇది అంతర్జాతీయ సంస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. దీనివలన యువత చెడు అలవాట్లకు దూరంగాఉండి, తమ తోటివారితో సఖ్యతగా మెలుగుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమాచార మంత్రిత్వశాఖల సమన్వయంతో గ్రామీణస్థాయిలో వివిధకళారూపాల ద్వారామాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపర్చాలి. అప్పుడే సమాజం. చైతన్యవంతమై, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటారు. చికిత్స కంటే నివారణ మేలు. దీన్ని అందరూ పాటించాలి. అప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. బానిస బతుకు నుండి విముక్తి పొంది ఉజ్వల భవిష్యత్తుకై పయనిస్తారు. ●

# పేదరిక నిర్మూలనే ప్రపంచానికి పెద్ద సవాల్

ఐ.ప్రసాదరావు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు, వాతావరణ మార్పుల వలన 2030నాటికి ప్రపంచవ్యాప్తంగా 100మిలియన్ల జనాభా కడు పేదరికంలోకి జారుకుంటుందని, సుమారు 200 మంది నిరాశ్రయులయ్యే అవకాశం ఉందని 'ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) పేర్కొంది. అక్టోబర్ 17 ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో పేదరికం, ఆకలి, పోషకాహారలోపం మరింత విజృంభిస్తున్నట్లు తెలి పారు. ఇదే విషయాన్ని యు.ఎన్.డి.పి మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2022రిపోర్ట్, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ డెవలప్మెంట్ ఇనిషియే టివ్ సమర్థించారు. అంతేకాకుండా ఈ సంస్థలు ప్రపంచవ్యాప్తం గా 111 దేశాలలో 1.2బిలియన్ల మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. ప్రపంచంలో పేదవారు ఎక్కువగా సబ్ సహారా ప్రాంతంలో, ఆఫ్రికా ప్రాంతంలో సుమారు 579 మిలియన్లు, సౌత్ ఆసియాలో 385 మిలియన్ల మంది ఉన్నారు. 84 శాతం పేదలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. రోజుకు 1.9 అనగా 2అమెరికా డాలర్లు లోపు సంపాదన ఆధారంగా ఈ పేదరికాన్ని అంచనా వేశారు. ప్రపంచంలో కొవిడ్ వలన, యుద్ధాలు, దాడులు, ఘర్షణల వలన ఈ పేదరికం మరింత విజృంభిస్తుంది. పలు దేశాల్లో ప్రభుత్వాలు పేదరికం నిర్మూలన కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. దీంతో కొంతమేర పేదరికం తగ్గించగలిగారు. ఇక మనదేశంలో గత 15సంవత్సరాల కాలంలో సుమారు 415మిలియన్ల జనా భాను పేదరికం నుంచి బయటపడేటట్లు చేశారు. అయితే కొవిడ్ కాలంలో లాక్‌డౌన్ కర్ఫ్యూలతో మొత్తం పరిస్థితి మారిపోయింది. నేటికీ ఇంకా 229మిలియన్ల జనాభా పేదరికంలోమగ్గుతున్నారు. వీరిలో సుమారు 205 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. 2021 నీతి ఆయోగ్ రిపోర్డు ప్రకారం 25.01 శాతం మంది బహుముఖ పేదరికంతో బాధపడుతున్నారు అని తెలిపింది. 1.4 బిలియన్ల జనాభాలో 32.7శాతం గ్రామీణ ప్రాంతాల్లో 8.81శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి చేయడానికి భారత్ ఇకనైనా పలుచర్యలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్‌కాలంలో సుమారు 163 మిలియన్ల జనాభా పేదరికంలోకి జారుకు న్నారు. వీరిలో సగంమంది సౌత్ ఆసియా ప్రజలే. డిప్రివేషన్, న్యూట్రీషన్ వంట చెరకు, శానిటేషన్, నివాసంవంటి ఐదు అంశాలు ఆధారంగా ఈ పేదరికాన్ని నిర్వచించారు. ఈ పేదలకు కనీసం ఉపాధి, ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత, సేవలు, మౌలిక సదుపాయాలు అందుట లేదు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న రాజకీయ ఆర్థికసామాజిక పరిణామాలు, వాతావరణం మార్పులు ముఖ్యంగా మహిళల పరిస్థితి మరింత దిగజారడం దురదృష్టకరం. 2022స్టేట్ ఆఫ్‌ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ రిపోర్డు ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 828 మిలియన్ల జనాభా తీవ్రమైన ఆకలి కోరల్లో చిక్కుకున్నారు. మల్టీ ఏజెన్సీ రిపోర్ట్ 2021 ప్రకారం 2.37మిలియన్ల జనాభాకు సరైన ఆహారం అందుటలేదు. 2017 లోనే ఐక్యరాజ్యసమితి 2018- 2027నాటికి ప్రపంచంలో పేదరికం తరిమివేయాలని తీర్మానంచేశారు. అదేవిధంగా 2016-2025 మధ్యకాలంలో పోషకా హారలోపం నివారించాలి అని నిర్ణయించారు. కానీ కరోనావైరస్, ప్రస్తుత రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనా, అమెరికా మధ్య కోల్డ్‌వార్, పలుచోట్ల దాడులు, ఘర్షణలు ఈ పేదరికాన్ని మరింతగా పెంచుట ఆందోళన కలిగిస్తోంది. ఇకనైనా ప్రపంచదేశాలు తమతమ దేశాల్లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి. చిన్న, కుటీర పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రావాలి. ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలి. స్వయం సమృద్ధి సాధించుటకు మార్గాలు అన్వే షించాలి. విద్య, ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు విడుదల చేస్తూ, ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలి. నిరుద్యోగం నిర్మూలనకు ఉపాధి హామీ పథకాలు, పరిశ్రమలు స్థాపించడా నికి ముందుకు రావాలి. అనుత్పాదక వ్యయాలు తగ్గించాలి. వాస్తవాలు ఆధారంగా పారదర్శకంగా పాలన అందించాలి. రాజకీయ సుస్థిరతకు ప్రాధాన్యత కల్పించాలి. ●

# గ్రంథాలయాలు జ్ఞానామృత దేవాలయాలు



రమాప్రసాద్ ఆదిభట్ల

గ్రంథాలు అలంకరణ కోసమో, అలంకారం కోసమో పుట్టవు. అలంకరింపబడిన మనీషిగా, మనిషి తయారయ్యేందుకు గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయి. అక్షర రూపం పొందిన సిరా చుక్క. వేలకోట్ల మెదళ్లను కదిలిస్తుందని పెద్దలంటారు. అక్షరం మన భావనా తరంగాలకు ప్రాణం పోసే శక్తివంతమైన ఆయుధం. మన ఆలోచనలను ఇతరులు సునాయాసంగా చదవగలిగే సంపూర్ణ దృశ్యరూపానికి ప్రతిరూపం. మనిషి తన ఆలోచనలను ఓ క్రమపద్ధతిన నిక్షిప్తం చేస్తే ఆ ఆకారం పేరు గ్రంథం. మన ఆలోచనలను ఇతరులు చదవగలిగే సాధనం గ్రంథం. గ్రంథం మన ఆలోచనలను మన తర్వాతి కాలంలోనూ ప్రతిఫలింప చేస్తుంది. మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తుంది. గ్రంథానికి వయసనేది ఉండదు. మానవుని వయసు వందేళ్లయితే గ్రంథం వయసు అనంతం. 'పుస్తకం హస్త భూషణం' అన్నారు పెద్దలు. సరస్వతీ స్వరూపం పుస్తకం. జ్ఞానానికి ప్రతిరూపం పుస్తకం. విజ్ఞానదీపం, జ్ఞానభాండాగారం పుస్తకం. వెలుగుల మార్గం వెలుతురు పయనం పుస్తకం. వెలుతురు పిట్టపుస్తకం. వెలుగుల గుట్ట పుస్తకం. పుస్తకం జ్ఞానమార్గాలను మనిషిని నడిపించే దివ్య ఔషధం. నవ్యదివ్య కౌముదీ సమున్నతం పుస్తకం. జాతికి వెలుగులు పంచే మరకతం. వెలుగును జిలుగును పంచే రవి కిరణం పుస్తకం. జగతిని నడిపించే వెలుగుల ఆభరణం పుస్తకం. పుస్తకం జ్ఞానాన్ని అందిస్తుంది. మంచి నడకను నడతను అందిస్తుంది. అందుకే నా జీవితం తెరిచిన పుస్తకం అంటారు. పుస్తకం చింతలు పోయే మార్గం చూపెడుతుంది. చింతనను ప్రోదిచేస్తుంది. చింతనా మార్గంలో జీవితాలను పండేలా చేస్తుంది. మన సనాతన సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం, సమున్నతా సౌందర్యం, ఆర్షధర్మం, విలువలు గ్రంథాలలో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి. వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, మన జ్ఞానసంపదా, విజ్ఞాన సర్వస్వమూ అంతా గ్రంథాల రూపంలో మనకి లభ్యమవుతోంది. మొదట్లో గ్రంథాలు ముఖ్యంగా తాటాకు గ్రంథాల రూపంలో నిక్షిప్తం చేయబడ్డాయి. తాళపత్ర, తామ్రపత్ర, బూర్జపత్ర, చర్మపత్ర, ఇత్యాది రూపాల్లో పురాతన గ్రంథాలన్నీ ఆవిష్కృతమై ఉన్నాయి. ఇవి శిథిలావస్థకు వస్తే తిరిగి పునఃలిఖితాలు అవలసి ఉంటుంది. పుస్తకాలు మనుషులను జ్ఞాన మూర్తులను చేస్తాయి. వెలుగుల పథంలో నడిపిస్తాయి. జీవితాలకు మార్గనిర్దేశనం చేస్తాయి. నిన్న నీ, నేటినీ రేపునీ అనుసంధానం చేస్తాయి. భారతీయసంస్కృతిని చాటిచెప్పే శక్తివంతమైనమాధ్యమం గ్రంథం. వేదాలు, అరణ్యాలు, బ్రాహ్మణకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఉపపురాణాలు, ప్రస్థానపత్రాలు, ఇతిహాసాలు, ప్రబంధాలు, కావ్యాలు, మతగ్రంథాలు, సాహిత్యగ్రంథాలు, ఇతర



విద్యావైజ్ఞానిక గ్రంథాలు, భారతీయ సంస్కృతిని చాటేఉద్గ్రంథాలు, మనో వికాసగ్రంథాలు, ముద్రణా యంత్రాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రంథాలుగా విస్తృతంగా మనకు అందుబాటులోకి వచ్చాయి. భారతదేశానికి ఏదేశమూ సాటిరాదనే సత్యం ప్రపంచం మొత్తానికి తెలిసింది. 'చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో' అని అన్నారు కందుకూరి విరేశలింగంపంతులు. ఇంతటి విశిష్టతగల పుస్తకం గురించి మహాత్మాగాంధీ గారు ఇలా అన్నారు. ఒక కోటి రూపాయలు మీకు దొరికితే మీరు ఏం చేస్తారని మహాత్మాగాంధీ గారిని అడిగితే ఒక గ్రంథాలయాన్ని కట్టిస్తాను అన్నారు. పుస్తకం గొప్పదనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు. ఆ పుస్తకం మనలో కలిగించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది అంటారు మరో సందర్భంలో మహాత్మాగాంధీ. ఎవరూ లేని ఒక దీవిలో మిమ్మల్ని ఒంటరిగా వదిలేస్తే మీరేమి చేస్తారని నెహ్రూ గారిని అడిగితే, పుస్తకాలతో ఆనందంగా గడిపి, రెట్టింపు సంతోషంతో తిరిగి వస్తాను అన్నారు. ఇక్కడొక పుస్తకాల పురుగు శాశ్వత నిద్రలోఉన్నాడని నా సమాధిపైన మరిచిపోకుండా రాయండి అని కోరుకున్నారు ఫ్రెడ్రంట్ రసెల్ మహాశయుడు. మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది ఏది అని అడిగినప్పుడు కొంచెం కూడా ఆలోచించకుండా 'పుస్తకం' అని చెప్పారు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్. తుపాకీ కంటే పెద్ద ఆయుధం పుస్తకం అని అన్నారు లెనిన్. ఒక పిల్లవాడికి మీరు ఇవ్వాల్సిన గొప్ప బహుమతి ఏది అని అడిగితే పుస్తకం అని అన్నారు విన్స్టెన్ చర్చిల్. చాలా గొప్ప యుద్ధ ఆయుధాలు ఏవని అడిగినప్పుడు 'పుస్తకాలు' అని బదులిచ్చేరు మార్టిన్ లూథర్ కింగ్. ఉరివేసే క్షణం ముందు వరకు పుస్తక పఠనం చేసేరు భగత్‌సింగ్. పుస్తకం మనిషిని మేధావిని చేసే మనోనేత్రం. అద్భుతాలు సృష్టించే మహాద్వీపం పుస్తకం. పుస్తకం మనిషిని మహోన్నత శిఖరాలకు చేర్చేసాధనం. ప్రముఖులు ఎందరికో వెలుగులు ఇచ్చినవి, వారి జీవితాలను వెలుగులమయం చేసినవీ గ్రంథాలే. భౌతికాన్ని ఆధ్యాత్మికంలో అన్వయం చేస్తూ అనుసంధానం చేసేవి, అన్వయం చేస్తూ అవసరమైన శక్తిని అందించేవి పుస్తకాలే. పుస్తకపఠనం గొప్పవ్యాపకం. మంచివ్యసనం. జ్ఞానసముపార్జనకు ఓ మార్గం. పుస్తక పఠనాసక్తి పెంచడం కోసం ప్రతియేటా నిర్వహించే పుస్తక మహోత్సవాల పాత్రఎంతోగొప్పది. గ్రంథాలయ పితామహుడుగా పేరు గాంచిన అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో సేవ చేసేరు. 1911లో రామమోహన గ్రంథాలయాన్ని అయ్యంకి వెంకట రమణయ్య విజయవాడలో స్థాపించేరు. 1914లో మొదటి గ్రంథాలయ సభలు విజయవాడలో జరిగాయి. ఈ సభలకు చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించేరు. గ్రంథాలయాల ఉద్యమానికి త్రిమూర్తులనబడే అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరు నాగభూషణం గార్లు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన కృషిఎనలేనిది. వెలగా వెంకటప్పయ్య చేసిన కృషి కూడా మరువలేనిది. అదే సమయంలో ప్రత్యేక నిధులిచ్చి, గ్రంథాలయసంస్థలను నెలకొల్పి గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషి కూడా అభినందనీయమే. గ్రంథాలయ వారోత్సవాలను నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే సంప్రదాయం భారత్‌లో 1968లో ప్రారంభమైంది. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు. సరస్వతీ దేవి పవిత్ర చరణార విందాలు. జాతిని జాగృతపరిచే చైతన్యనందనాలు. దేశానికి దశను దిశను నిర్దేశించే మహిమోన్నత సాధనాలు. ●

## గొర్రెల పథకం అమలులో లోటుపాట్లను సరిదిద్దాలి

### ఎన్‌సిడిసికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో సర్కారు ప్రతిష్టాత్మకంగా చేబట్టిన గొర్రెల పంపిణీ పథకంలో లోటుపాట్లు వున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నె న్స్ పేర్కొంది. ఈ లోటుపాట్లను వెంటనే సరిదిద్ది, అన్నీ సవ్యంగా అమలయ్యేలా చూడాలని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎ న్ సిడిసి)కి సోమవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో ఎక్కడా లెక్కా పత్రం సరిగ్గా వుండడం లేదని, ఈ నేపథ్యంలో దీనిపై శ్వేత పత్రం విడు దల చేయాలని ఆయన కోరారు. ఈ పథకం దీర్ఘకాలంలో మనుగడ సాధిస్తుందా...? ఇందులోని లోటుపాట్లు ఏమిటీ...? అనే అంశాలను క్షుణ్ణం గా పరిశీలిం చాలని ఆ యన కోరారు. రాష్ట్రంలో గడచిన ఆరేళ్లలో నాలుగు లక్షల గొల్ల కురుమలకు ఐదు వేల కోట్ల రూపాయలతో గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేశారని ఆయన తెలిపా రు. అయితే రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార ఫెడరేషన్‌లో ఎనిమిది వేల మంది సభ్యులు వున్నందున రెండవ విడతలో మరో నాలుగు లక్షల మంది సభ్యులకు ఆరు వే ల కోట్ల రూపాయలతో గొర్రెల పంపిణీకి ప్రణాళికను రూపొం దించి ఎన్‌సిడిసికి పంపడం జరిగిందని తెలిపారు.

## మెట్రో ఫేజ్ 2 విస్తరణకు కేంద్రం భారీగా నిధులు కేటాయించాలి

### రూ.8,453 కోట్ల విలువైన మెట్రో పనులకు సూత్రప్రాయంగా అంగీకారం ఇవ్వాలి

### కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరీకి మంత్రి కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 14:** హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ఐటీ. మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ఫేజ్ టూ, పేజ్ వన్ కారిడార్ నెంబర్ 3(నాగోల్-ఎల్బీనగర్) విస్తరణకు కేంద్ర ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇప్పటికే బిహెచ్‌ఈఎల్, లక్డీకాపూల్ మధ్య 26 కిలోమీటర్ల(23 స్టేషన్లతో) ఎల్బీనగర్-నాగోల్ మధ్య(నాలుగు స్టేషన్లతో కూడిన 5 కిలోమీటర్ల మేర) మెట్రోను మరింత విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందని కెటిఆర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అవసరమైన ఆర్థిక సహాయాన్ని కోరేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని స్వయంగా కలిసి వివరించేందుకు సమయం అడిగినట్లు తెలిపిన కెటిఆర్. ఈ విషయంలో మరింత ఆలస్యం కాకుండా తెలంగాణ ప్రభుత్వం తరఫున మెట్రో విస్తరణకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్(ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ సారథ్యంలో రూపొందించిన) కేంద్రానికి పంపినట్లు లేఖలో పేర్కొన్నారు. రోజురోజుకు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరా బాద్ నగరంలో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే వృద్ధి కొనసాగుతుందని కెటిఆర్ తెలిపారు.

భారత ప్రభుత్వం, తెలంగాణ సర్కార్ భాగస్వామ్యంలో ప్రారం భమై విజయ వంతంగా కొనసాగుతున్న హైదరాబాద్ మెట్రో ప్రపంచం లోనే అతి పెద్ద పీపీపీ ప్రాజెక్టు అన్న సంగతిని కెటిఆర్ గుర్తు చేశారు. ఔ ఫేజ్ 1లో 69 కిలోమీటర్ల మేర నడుస్తు న్న మెట్రోకు అదనంగా మరో31 కిలో మీటర్లకు విస్తరిం చాల నుకుంటున్న తెలంగాణ ప్రభు త్వ ప్రయత్నా లకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని తన లేఖలో విజ్ఞప్తి చేశారు. బిహెచ్‌ఈ ఎల్- లక్డీకాపూల్,



నాగోల్-ఎల్బీనగర్ కారిడార్ నిర్మాణానికి 8453 కోట్ల రూపాయలవుతుందున్న కెటిఆర్. దీని నిర్మా ణాన్ని భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి భాగ స్వామ్యంలో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభు త్వం పంపిన రూ. 8,453 కోట్ల ప్రాజెక్టు ప్రతిపాద నలకు సూత్రప్రాయ అంగీకారమిచ్చి వచ్చే (2023-24) బడ్జెట్‌లో భారీగానిధులు కేటాయించాలని కోరారు.

## ఇంటర్ బోర్డు సిఒఇ ఖాలిక్ హఠాన్మరణం

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### సంతాపం ప్రకటించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఇంటర్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ (సీవోఈ)గా పనిచేసున్తన్న మహ్మద్ అబ్దుల్ ఖాలిక్ హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించారు. గత రెండేళ్లుగా ఆయన సీవోఈగా డిప్యూటేషన్‌లో విధులు నిర్వరిస్తున్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల నియంత్రణ అధికారి అబ్దుల్ ఖాలీక్ హఠాన్మరనం పట్ల రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డులో ఖాలీక్ ఉత్తమ సేవలు అందించారని మంత్రి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి సానుభూతి తెలిపారు.

## సింగరేణి సిఎండి శ్రీధర్ కాలపరిమితి పెంపు?

### మర్యాదపూర్వకంగానే కేంద్రానికి ప్రతిపాదనలు

### గతంలోనే వ్యతిరేకించిన బొగ్గు గనుల శాఖ

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సిఎండిగా ఎన్ శ్రీధర్‌ను మరోసారి కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి కనపరుస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా సింగరేణి సిఎండిగా వ్యవహరిస్తున్న శ్రీధర్‌ను మరల కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం అందింది. శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి మంచి వృద్ధి సాధించిందని, ఈ దృష్ట్యా ఆయన పదవీ కాలాన్ని మరోసారి పొడిగించేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శ్రీధర్‌ను కొనసాగించేందుకే నిర్ణయించింది. 2015 సంవత్సరంలో సింగరేణి కాలరీస్‌కు సిఎండిగా శ్రీధర్ బాధ్యతలను చేపట్టారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగిన తర్వాత 2017లో కాలపరిమితి ముగియడంతో తదుపరి ప్రతీ ఏటా పొడిగింప చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి, బొగ్గు గనుల శాఖ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీతో సిఎండిగా ఎనిమిదేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో మరల పొడిగింపునకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. కాగా సింగరేణి కాలరీస్‌కు శ్రీధర్‌ను సిఎండిగా కొనసాగించడాన్ని గతంలోనే కేంద్ర బొగ్గు గనుల శాఖ తీవ్ర వ్యతిరేతను కనపరచింది. శ్రీధర్ పదవీ కాలాన్ని పొడిగించే విషయమై వార్షిక సర్వసభ్య సమావేశం జరగ్గా ఇందులో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి వ్యతిరేకించారు. అయితే సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వ వాటా ఎక్కువగాను, కేంద్రవాటా తక్కువగా ఉండటంతో మె జా ర్టీ రాష్ట్రానిదే అవుతోంది. సింగరేణి కాలరీస్‌లో తెలంగాణ ప్రభు త్వం 51 శాతంతో మెజారీ వాటాదారునిగా ఉండటం, కేంద్ర ప్రభు త్వం వాటా 49 శాతం కావడంతో అప్పట్లో రాష్ట్ర నిర్ణయమే ఫైనల్ అయి శ్రీధర్ సిఎండిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు కూడా సింగరేణి పై సంపూర్ణ అధికారం తెలంగాణ ప్రభుత్వానికే ఉండటంతో మరోసారి శ్రీధర్ సిఎండిగా కొనసాగేందుకు మార్గం సుగమం అవుతోంది.

## పెద్దినాయుడుపేట వద్ద ఘోర రోడ్డుప్రమాదం

### డివైడర్‌ను ఢీకొన్న కారు

### ఇద్దరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పలాస సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ మండే రమేష్ (44), అతని కుమారుడు మృతి. భార్య ప్రసన్న లక్ష్మి, కుమార్తెకు తీవ్రగాయాలతో పలాస ప్రభుత్వం ఆసుపత్రికి తరలింపు. తండ్రి కొడుకుల మృతదేహాలను పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన పోలీసులు. విద్యార్థి దశ నుంచి నాకు మంచి మిత్రుడు, వైద్య వృత్తిలో సహచరుడు, మితభాషి, నిరాడంబరుడు, పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ మడియా రమేష్ కుటుంబ సమేతంగా విశాఖపట్నం నుంచి పలాస ప్రయాణమవుతుండగా రోడ్డు ప్రమాదంలో డాక్టర్ రమేష్ మరియు ఆయన కుమారుడు అకాల మరణం చెందారు. ఆయన భార్య మరియు కుమార్తె గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఇది అత్యంత బాధాకరమైన సంఘటన. గాయాలపాలైన ఇద్దరూ సురక్షితంగా కోలుకోవాలని భగవంతుడిని డాక్టర్ సీదిరి అప్పలరాజు వేడుకుంటూ మిత్రుడు మడియా రమేష్ మరియు ఆయనకుమారుడి ఆత్మకు సంతాపం ప్రకటిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చిన్న పుస్తకం

## మొత్తం సమాజాన్ని మేలుకొలుపుతుంది

### - ఎపి విద్యా, పౌర గ్రంథాలయాల మంత్రి బొత్స సత్యనారాయణ




**విజయవాడ,నవంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** వర్తమాన సమాజంలో చోటు చేసుకుంటున్న అనేక మార్పులకు ప్రత్యామ్నాయ అన్వేషణా మార్గం పుస్తకపఠనమని ఏపీ విద్యా,పౌరగ్రంథాలయాల శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. వ్యవస్థలో వికృతంగా మారుతున్న మద్యం,మాదక ద్రవ్యాల అలవాటు నుంచి విద్యార్థులను దారి మళ్ళించాలంటే వారి పుస్తక పఠనాభిరుచి పెంచాలన్నారు.ఆ లక్ష్యంతోనే సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రతి గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ గ్రంథాలయాల్లో డిజటలైజేషన్‌తో పాటు,ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందన్నారు.ప్రతి గ్రంథాలయంలోను ఆధునీక అధ్యయనాంశాలు అందుబాటులో ఉంటాయన్నారు.దేశంలోనే తొలి డిజిటలైజడ్ లైబ్రరీని ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ చొరవతో ఏర్పాటు చేసామన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండపాటి శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సభలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వలన రాష్ట్రంలో డి గ్రీల్లో అడ్మిషన్లు పెరిగాయన్నారు.డిగ్రీ కళాశాలల్లో 1.48లక్షల మంది చేరారన్నారు.బిఇడి కళాశాలల్లో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తామన్నారు.శేషగిరిరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సంస్కరణాభిలాషి అన్నారు.విద్యతో పాటు గ్రంథాలయ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారన్నారు.ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు మాట్లాడుతూ జాతీయోద్యమంలో గ్రంథాలయోద్యమం కీలకభూమికను నిర్వహించిందనా న్రు.శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థులకు అత్యవశ్యకమన్నారు.అదే సందర్భంలో బోధనా విధానంలో నాలుగు కీలకంశాలు చోటు చేసుకోవాలన్నారు. నో అటెండెన్స్, ఒపెన్ ఎగ్జామ్స్,సమకాలీనంశాల వారిగా సమాంతరంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.ఎంఎల్‌సీ కల్పలతా, పాఠశాల విద్యశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాశ్వత ఉద్యోగులుగా 22,774 మంది ఆర్టిజెన్‌లు

### విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 22,774 మంది ఆర్టిజెన్‌లను శాశ్వత ఉద్యోగులుగా నియమించినట్లు ఆ శాఖ మంత్రి జి జగదీష్‌రెడ్డి వెల్లడించారు. యాసంగిలో విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎస్పీడీసీఎల్ పరిధిలో దాదాపు 250 మంది ఇంజనీర్‌లకు సోమవారం నియమక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ విద్యుత్ సంస్థలు రికార్డ్ స్థాయిలో విజయం సాధించాయన్నారు. రాష్ట్రంలో 14 వేల మెగావాట్ల డిమాండ్ వచ్చినా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 24 గంట ఉచిత విద్యుత్‌ను వ్యవసాయానికి అందిస్తుంది ఒక్క తెలంగాణలోనే అని పేర్కొన్నారు. పక్క రాష్ట్రం, కేంద్రప్రభుత్వం దాడి చేసినా అన్నింటిని తట్టుకుని ముందుకు సాగామని వివరించారు.

## అలిపిరి తనిఖీ కేంద్రం దాటి తిరుమలకు చేరిన అన్యమత లోగో వాహనం

### - పాంచజన్యం వద్ద కనుగొన్న స్థానికులు

### - స్టిక్కర్ తొలగింపుతో సమసిన వివాదం




**తిరుమల,నవంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి సప్తగిరితనిఖీకేంద్రంలో సిబ్బంది వ్యవహారం అయిన వారికి ఆకుల్లో కానవారికి కంచాల్లో అనే చందంగా నిశిత తనిఖీలు ఉద్యోగులు, సిబ్బంది, మీడియాకే అన్నట్లు తయారైంది. యాత్రికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏదేని నిషేధిత వస్తువులు ఉన్నా, అన్యమతాలకు సంబంధించి ప్రతిమలు, వాహనాలపై స్టిక్కర్లు ఉన్నావాటిని అలిపిరిలోనే తొలగించి ఆ తరువాత కొండకు అనుమతించాలి. అయితే ఇక్కడ సందట్లో సడేమియా అన్నట్లు అలిపిరి తనిఖీ కేంద్రంలో తరచూ తనిఖీ వైఫల్యాలు చోటుచేసుకుంటున్నాయి. సోమవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తబృందం ఓ వాహనంలో అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా తిరుమల పాంచజన్యం విశ్రాంతి భవనం వద్దకు చేరుకుంది. భక్తులు గది పొంది అనంతరం స్వామివారి దర్శనానికి వెళ్ళిపోయారు. ఇక్కడ పార్కుచేసిన తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న కారు ముందువైపు అద్దంపై అన్యమతానికి సంబంధించిన దేవుని నినాద స్టిక్కర్ ఉండటంతో స్థానికులు గమనించారు. వెంటనే ఈ విషయం సోషల్‌మీడియా ద్వారా క్షణాల్లో హల్‌చల్ చేసింది. సమాచారం అందుకున్న విజిఓ బాలిరెడ్డి వెంటనే తమ సిబ్బందిని అక్కడకు పంపి వాహనం అద్దంపై ఉన్న అన్యమత స్టిక్కర్‌ను తొలగింపజేశారు. దీంతో వివాదంసమసింది. తరచూ ఇలాంటి పొరబాట్లు చోటుచేసుకుంటూనే ఉన్నా అలిపిరిలో తనిఖీ సిబ్బంది మాత్రం కఠినంగా వ్యవహరించడంలేదనే విమర్శలు లేకపోలేదు. స్థానిక ఉద్యోగులు, సిబ్బంది చివరకు మీడియా సిబ్బందిని కూడా భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసి కొండపైకి అనుమతిస్తారు. మరీ ఇలాంటి తప్పిదాలు కనిపించకుండా పంపడం ఎంతవరకు నిక్కచ్చి విధులు నిర్వహిస్తున్నారో అర్థమవుతుంది.



## అంతర్వేది పూజలో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్

**శ్రీకాళహస్తి,నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు కొందరు పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలు, అర్చనలు, అభిషేకాల విధానాలను పరిశీలిస్తున్నారు. సోమవారం ఆయన అంతర్వేదిలో వెలసి లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిరోజూ వేలాది మంది దర్శనాలకు వస్తున్నారు.అయితే భక్తులు పలు సమస్యలు ఎదుర్కొం టున్నారు. పంచారామాల్లో అమలు జరుగుతున్న పూజా విధానాలతో పాటు పంచభూత లింగాలు వెలసిన తమిళనాడులో క్షేత్రాల్లో పరిస్థితిని సమీక్షిం చనున్నట్లు వివరించారు.సోమవారం అంతర్వేదిలో పాలకమండలి సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం ఇఓ సత్యనారాయణ చక్కటి ఏర్పాట్లు చేసారు.తరువాత వేదపండితులతో ప్రత్యేకా శీర్వచనాలు అందించారు. ఆయనతోపాటు నందా మెడికల్స్ యజమాని నరసింహారాజు, న్యాయవాది లక్ష్మీపతి, పిఎం,చంద్ర, జోషిశర్మ, బాలాగౌడ్, సునీల్ తేజ పాల్గొన్నారు.

## బిసి కాలేజ్ హాస్టళ్లలో సమస్యలు లేకుండా చూడాలి

### విద్యార్థులు సీట్లు పొందేలా చర్యలు తీసుకోవాలి

### అధికారులతో బిసి కమిషన్ సభ్యుడు కిషోర్ సమీక్ష


**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** బీసీ కాలేజ్ హాస్టల్స్‌లోని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని తెలంగాణ స్టేట్



బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బీసీ విద్యార్థులు కాలేజ్ హాస్టల్స్‌లో సీట్లు పొందేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్ సోమవారం సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో హైదరాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి ఆశన్న, సహాయ అభివృద్ధి అధికారి కె సంజీవులు తదితరులు పాల్గొన్నారు. బీసీ విద్యార్థులు ప్రభుత్వం అవకాశం కల్పించిన కాలేజ్ హాస్టల్స్‌లో ఉంటూ చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కిషోర్‌గౌడ్ ఆకాంక్షించారు. హైదరాబాద్ జిల్లాలో బీసీ కాలేజీ విద్యార్థుల కోసం 40 హాస్టల్స్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అందులో 24 బాలుర కోసంగా కాగా.. 16 బాలికల హాస్టల్స్ ఉన్నాయన్నారు. వాటిలో మొత్తంగా 4030 మంది విద్యార్థులకు హాస్టల్స్ వసతి కల్పిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి నెలకు రూ. 1500 ఖర్చు చేస్తూ సన్నబియ్యంతో కూడిన భోజనం అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప మనసుతో కాలేజీ హాస్టల్స్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులో రాణించి .. ఉద్యోగాలు సాధించుకొని జీవితం లో స్థిరపడాలని సూచించారు. హాస్టల్ వార్డెన్లు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కార్తీక సోమవారం

### శివయ్య సన్నిధిలో భక్త జనం



**శ్రీకాళహస్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది.కార్తిక మాసం మూడవ సోమవారం కావటంతో మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఆలయం శివరాత్రిని మరపించింది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో సోమవారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటారు. ఎంతో నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఓ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముః నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో ఉన్న నీటిలోనే స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ వికెసాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరపున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఇఓ ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది.ఇక మహిళా భక్తులు దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు.అయితే దర్శనాలకు సంబంధించి దళారుల ఇష్టారాజ్యంగా మారింది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు (RCPLWEA) 2022-23 లకు రోడ్డు అనుసంధాన ప్రాజెక్టు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
(1) దిగువ పనులకుగాను CE(R&B) D&P, LWE, RSW, QC, Admn & RR నిట్ నెం.2050/21/3వ పిలుపు /CE(D&P, LWE, RSW, QC, Admn &, RR)/LWE/EE/DEE/AEE2/2022-23, తేది: 11.11.2022 ద్వారా 2022-23 సం॥కి RCPLWEA పథకం క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం పై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. (ఎ) కొత్తగూడెం (7నెం.లు), మంచిర్యాల (2నెం.లు), భూపాలపల్లి (2నెం.లు) మరియు ములుగు (10నెం.ల) జిల్లాల్లో రోడ్డు పనులు. (బి) మంచిర్యాల జిల్లాలో (1నెం.) వంతెన పని (2) టెండర్ల స్వీకరణకు చివరి తేది: 23.11.2022న సా.4.00గం.లు లేదా అంతకన్నా ముందుగా. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ https://tender.telangana.gov.in ప్లేస్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. చీఫ్ ఇంజనీరు (R&B) తరఫున D&P, LWE, RSW, QC, Admn & RR.
DIPR.No.2264-DP/CL/Advt/1/2022-23 తేదీ: 14.11.2022

తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్
ఆపరేషన్ సర్కిల్, సరూర్‌నగర్
టెండర్ ప్రకటన నెం.05/2022-23
చంపాపేట డివిజను బైరామల్‌గూడ సెక్షను యందు వివిధ ప్రదేశాలు (చింతల్‌కుంట చెక్‌పోస్టు, సాగర్ రింగ్ రోడ్డు సిగ్నల్ మరియు శ్రీ నిలయం ఫంక్షన్ హాలు) వద్ద 11 KV లైన్లు, LT లైన్లు యొక్క షిఫ్టింగ్, టెండరు నిర్దేశితం నెం.W24/22-23 (ఎస్‌సిలకు రిజర్వు చేయబడినది) మరియు సరూర్‌నగర్ సర్కిల్, ఇబ్రహీంపట్నం డివిజన్, తుర్కయాంజాల్ సెక్షన్ యొక్క తుర్కయాంజాల్ మునిసిపాలిటీ యందు విజ్ఞప్తులమేరకు చంపాపేట్ డివిజను యొక్క బైరామల్‌గూడ సెక్షన్ యందు 2 నెం.ల 100 KVA DTR W25/22-23 ను (ఎస్‌టికి రిజర్వు చేయబడినది) షిఫ్టు చేయుట. దయచేసి tssouthernpower.com ను దర్శించండి. ఫోన్ నెం.7901093649 ను సంప్రదించండి. సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు/ఎలక్ట్రిసిటీ Op/సరూర్‌నగర్ సర్కిల్ హైదరాబాద్.
DIPR.No.8960-PP/CL/Advt/1/2022-23, తేది: 14.11.2022

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ వేములవాడ
కొటేషన్ ప్రకటన (నోటిఫికేషను)
పనిపేరు: వేములవాడ మునిసిపాలిటీ యందు కోనాయపల్లి వైపు కోరుట్ల బస్టాండు నుండి మల్లారం జంక్షన్ వరకు, కోరుట్ల బస్టాండు నుండి భీమేశ్వర్ గార్డెన్స్ వరకు ఫుట్‌పాత్‌ల నిర్మాణము. (1) ఇన్స్‌పెక్షన్ ఛాంబర్లకు ప్రీకాస్ట్ ఫ్రేములు (2) 100మిమీ డయా 0.6 మీ.ఎత్తు గల RCC బల్లార్డ్‌ల ఏర్పాటు సరఫరా డెలివరీ మరియు ఫిక్సింగ్ (3) బల్లార్డులకు రేడియం స్టిక్కర్ల సరఫరా మరియు ఫిక్సింగ్ (4) ఆక్టాగోనల్/కోనికల్ పోల్‌లు 7.50 మీ॥ పొడవు గల వాని కోసం 0.45 మీ.x, 45 మీ.x 1.20 మీ॥ సైజు M2OCC తో 4.నెం.ల ఫౌండేషన్ బోల్టులు మరియు నట్లతో కూడిన బేస్ ప్లేటులను వేయుటతో ఫౌండేషన్ ఏర్పాటు మరియు ఎరెక్షన్ (5) (23W) లెడ్ బల్బు సింగిల్ ఆర్మ్‌తో 10' బెండ్ టైప్ మోడల్ ల్యాంప్ గల కాస్ట్ ఐరన్ బట్టర్ ఫ్లై మోడల్ ల్యాంప్ పోల్‌లు (6) ఫైబర్ బెంచి MNT.PI.80.A తో ఫైబర్ బెంచీల ఏర్పాటుతో సీటింగ్ ఏరియాను అభివృద్ధి చేయుట-అన్ని పైపులు M.S. క్లాస్-బి తరహా ISI తయారీ (పొడవు 4 ఫీట్లు, వెడల్పు 2 ఫీట్లు, ఎత్తు 3 ఫీట్లు) గలవి (7) అన్ని విధాలుగా పూర్తి చేయబడిన విధంగా 10 ఫీట్ల ఎత్తు గల అవెన్యూ ప్లాంట్ల సరఫరా, డెలివరీ, లోడింగ్, అన్‌లోడింగ్ మరియు రవాణా అన్ని ఛార్జీలతో కలుపుకొని (8) సాధారణ మట్టియందు-60x60x60 CM3 గుంత త్రవ్వకం, దానిని ఎర్ర మన్నుతో నింపడం, మొక్కల అంతర్గత రవాణాతో సహా (9) 100 మిమీ. డయా మీటర్ AC పైపుతో సహా VCC అబెట్‌మెంట్/వింగ్ వాల్/రిటర్న్ వాల్‌లలో వీప్ హోల్‌ల ఏర్పాటు (10) అవుటర్ డయా 63 మిమీ. మరియు ఇన్నర్ డయా 51 మిమీ. డబుల్ వాల్‌తో తుప్పుపట్టని HDPE డక్ట్ మరియు ఇతర చిన్న చిన్న పనులతో మట్టి పని త్రవ్వకము మరియు సరఫరా మరియు రవాణా. 2) పనిపేరు: 1) పురపాలక సంఘ కార్యాలయం నూతనముగా ఏర్పాటు చేసిన దంపు యార్డు నందు డి.ఆర్.సి.సి (డ్రై రీసైకిల్ అండ్ రిసోర్స్ సెంటర్) మెంటెనెన్స్ కొరకు పొడిచెత్తలో నుండి ప్లాస్టిక్, పేపర్, కాట్ బోర్డు మరియు ఇతరములు వేరుచేసి రిసైకిల్ సెంటర్లకు తరలించుటకుగాను (2) పురపాలక సంఘ కార్యాలయము వేములవాడ యందు ప్రతి నిత్యం పట్టణములో విక్రయిస్తున్న చికెన్ వ్యాపారుల నుండి చికెన్ వ్యర్థాలను సేకరించుటకుగాను ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు కోరబడుచున్నవి. 3) కొటేషన్ల స్వీకరణకు ప్రారంభ తేది: 15.11.2022. కొటేషన్ల స్వీకరణకు చివరి తేది: 17.11.2022న మ.3.00గం.ల వరకు. సవివరమైన సాంకేతిక నిర్దేశితాలు/ వివరముల కోసం నర్మద, AE, వేములవాడ మునిసిపాలిటీ (9010470446) వారిని సంప్రదించగలరు. వేములవాడ మునిసిపాలిటీ కార్యాలయము యందు సమయంలోగా సమర్పించబడిన కొటేషన్ల హార్డ్ కాపీలు మాత్రమే పరిశీలింపబడతాయి.
సం/-. కమిషనర్, మునిసిపల్ కౌన్సిల్ వేములవాడ.
DIPR.No.8990-PP/CL/Advt/1/2022-23 తేదీ: 14.11.2022

# విజ్ఞానాన్ని పంచే భాండాగారాలు గ్రంథాలయాలు

## యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే భండాగారాలు అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం గ్రంథాలయ వారోత్స వాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పుస్తకాలు చదివే తెలంగాణ ఉద్యమం చేశారని, అలాగే అహింస మార్గంలో తెలంగాణ సాధించారన్నారు. పుస్తకాలు చదివితే విజ్ఞానం పెరుగుతుందని, అందుకోసం యువత గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతీ మండలకేంద్రంలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, జనగామ జిల్లాకేంద్రంలో కొత్తగా మంచి గ్రంథాలయం కట్టడానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అందరు కలిసికట్టుగా మన గ్రంథాలయాలను కాపాడుకుందామన్నారు. వారోత్సవాలను 1968, నవంబరు 14నుంచి ప్రతియేటా నిర్వహిస్తుందని, ప్రతీ సంవత్సరం నవంబరు 14నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తుంటారని, కరోనా వల్ల రెండేళ్ల వారోత్సవాలు నిర్వహించుకోలేకపోయామన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్నిరకాల పుస్తకాలు అందించాలనే లక్ష్యంతోనే 1919లో ఆఃలభారత ప్రజాగ్రంథాలయ అసోసియేషన్‌ను స్థాపించడం జరిగిందని, కాలక్రమేణా ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్‌గా మారిందన్నారు. పుస్తకం జీవితాన్నే మారుస్తుందని అందుకే గ్రంథాలయాలను సరస్వతి నిలయాలుగా పిలుస్తారని, ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపచేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారు ఎందరో ఉన్నారన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా పుస్తకపఠనంపై యువత మొగ్గుచూపుతుందన్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైనా నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతుందని, కానీ పుస్తక పఠనంలో ఉన్న తృప్తి నెట్ సెర్చింగ్‌లో లేదన్నారు. సాంకేతిక ఎంత పెరిగినా ఎన్నికంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత గ్రంథాలయానిదేనన్నారు. విద్యార్థులు గ్రంథాలను చదివి గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం ఒక దేవాలయం లాంటిదని, తెలియని విషయాలు పుస్తకపఠనం ద్వారా తెలుసుకుని జ్ఞానం పెంపొందించుకోవచ్చునన్నారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణంకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రిని కోరారు. కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం కోసం నిశ్శబ్దంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని అందులో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాలు లేని మండలాల్లో వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మొన్న జరిగిన గ్రూప్ వన్ ప్రిపేర్ అయ్యేవారికోసం ప్రత్యేకంగా పుస్తకాలు తెప్పించామన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి సభ అధ్యక్షత వహించగా కార్యదర్శి వార్షిక నివేదికను చదివారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, బి.శ్రీనివాస్, పద్మ, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, రాంప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థల్లో అనువభజ్ఞులతోనే బోధన

### ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో నియామకానికి యుజిసి అనుమతి

### విసిలు, ప్రిన్సిపాళ్లకు యుజిసి సెక్రటరీ లేఖలు

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాల యాలు, ఉన్నత విద్యా సంస్థల్లో అనుభవం ఉన్న వారితో బోధన చేయించు కోవడానకి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా యూని వర్సిటీల్లోనూ అలాగే ఉన్నత విద్యా సంస్థల్లోనూ అనుభవం ఉన్న అనుభ వజ్ఞులను, ప్రొఫెషనల్స్‌ను, ఇండస్ట్రీ ఎక్స్‌ఫర్ట్స్‌ను బోధన చేసుకోవడానికి అనుమతిస్తూ యూజీసీ అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించి మార్గ దర్శకాలను యూజీసీ జారీ చేసింది. వాటి ఆధారంగా యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలు, కాలేజీల్లో అనుభవం ఉన్న వారితో బోధన చేయిం చుకోవడానికి అనుమతించిన నేపథ్యంలో అలా నియమించుకునే వారిని ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీసెస్ పేరుతో కొనసాగించుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఇలా నియమించుకున్న వారి వివరాలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా యూజీసీకి సమర్పించాలని యూజీసీ సెక్రటరీ పికె ఠాకూర్ సోమవారం వీసీలు, కాలేజీల ప్రిన్సిపాళ్లకు లేఖలు రాశారు.

# బదలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి

- అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు ఇవ్వాలి
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. బదలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించేకంటే ముందుగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి విధివిధానాలపై చర్చించాలని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సమావేశం సోమవారం యాదగిరి అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సమావేశంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్‌కుమార్, ముత్యాల రవీందర్, ఎం సోమయ్య, టి లింగారెడ్డి, బి కొండయ్య, జాడి రాజన్న, జాదవ్ వెంకట్రావ్, ఆర్ మంగ, ఎన్ దామోదర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లోనే చేస్తామన్న బదలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు కావస్తున్నా చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. పాఠశాలల్లో వేలాదిగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఏడేళ్లుగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా వివాదం లేని క్యాడర్ల వరకు బదలీలు, పదోన్నతులు చేపట్టటానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందో అర్థం కావడం లేదన్నారు. నవంబర్ నెలాఖరులోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే డిసెంబర్ నెలలో మరోమారు పోరుబాట పట్టాలని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ నిర్ణయించిందని నాయకులు తెలిపారు. జీవో 317 అమలు కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను దశల వారీగా స్వంత జిల్లాలకు బదలీ చేయాలని.. 13 జిల్లాల భార్యాభర్తల బదలీలను అనుమతించాలని .. ఇతర అప్పీల్స్ అన్నింటిని సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ లేక పారిశుద్యం అస్తవ్యస్థంగా మారిందని.. కాబట్టి వెంటనే సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం స్టీరింగ్ కమిటీ సభ్యులు విద్యా శాఖ మంత్రిని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్టు స్టీరింగ్ కమిటీ నాయకులు తెలిపారు.

# బాలల సంక్షేమం, సమగ్ర పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- బాలరక్షక వాహనాలు ప్రారంభం
- బాలల రక్షణ సంక్షేమ పోర్టల్, నంబరు 1098 విడియో, పరిణత బాలల పోర్టల్ సంసిద్ధ ఆవిష్కరణ




చాచానెహ్రూ జయంతి సందర్భంగా కేక్‌ను కట్‌చేస్తున్న చిన్నారులతో మంత్రి సత్యవతి రాథోడ్, సునీతలక్ష్మారెడ్డి, దివ్య, శ్రీనివాసరావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 14, ప్రభాతవార్త:** ఆనందానికి ఆనవాళ్లయిన బాలల తెలంగాణను బంగారు తెలంగాణ బాలలుగా తయారు చేసేందుకు వారిని ఎక్కడ నుండి ఎలా రక్షించాలి, ఆరోగ్యవంతంగా ఉంచాలి, భావిభారత పౌరులుగా ఎదిగే వారి సంక్షేమం, విద్య, సమగ్ర పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముందుకువెళుతూ దేశానికి మార్గదర్శకం- నిద్దేశకంగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బాలల చట్టాలను తు.చ తప్పకుండా అమలుపరుస్తూ, వారి హక్కులను పరిరక్షిస్తూ వివిధ సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తూ ఆదర్శ రాష్ట్రంగా ముందంజలో ఉన్నామని, ఇందులో భాగంగా ఈ రోజు అసౌకర్య బాలలకు అభయహస్త మందించే మరో 6 బాలరక్షక వాహనాలను, బాలల హెల్ప్‌లైన్ నంబరు 1098ను, బాలల సంరక్షక పోర్టల్‌ను, పరిణత బాలల పోర్టల్ సంసిద్ధలను ఆమె ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అంగరంగ వైభవంగా జరిగిన జాతీయ బాలల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, మహిళా, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య దేవరాజన్, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, ప్రత్యేక అతిథులు తెలంగాణ రాష్ట్ర సిపిసిఆర్ ఛైర్మన్ జె.శ్రీనివాసరావు, మూర్తి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి భారత తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగించారు. బాలల సంక్షేమంలో భాగంగా ఎప్పటికప్పుడు వారి చట్టాలు, హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ, వీధిబాలలుగా ఆనాదరణకు గురవుతూ, వెట్టిచాకిరీ, నానా అగచాట్లకు, అనైతికతకు బలవుతున్న వారిని రక్షించి అభయహస్తం అందించడం జరుగుతుందన్నారు. సామాజిక రుగ్మతను రూపుమాపి మహిళలు మానసికంగా ఎదిగి 18ఏళ్ల పరిణత తర్వాత వివాహానికి కళ్యాణలక్ష్మి, ఆరోగ్య వంతమైన బిడ్డ పుడితే సమాజం ఆనందంగా ఉంటుందన్న భావనతో ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుపరు స్తుందని గుర్తుచేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో టీచర్లు, ఆయాలు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు బాలలు, స్త్రీలకు కావాల్సినవన్నీ సమకూర్చ డానికి ఎన్నో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తద్వారా పిల్లల ఆరోగ్యసూచీలో మాతా శిశుమరణాలు తగ్గడం, తల్లులు గనీమియా లేకుండా ఆరోగ్యం ఉన్నారని, 7నుండి 8వేల మంది తల్లులు, బాలింతలు, సుమారు 15లక్షలమంది బాలబాలికలు ఆరోగ్యలక్ష్మి పథకం కింద లబ్ధిపొందుతున్నారని, అంతేకాక ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న నాణ్యమైన భోజనం, మంచి చదువుతో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అందిస్తోందని స్పష్టంచేస్తూ పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సభకు దివ్యదేవరాజన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా నవంబరు 20న బాలల దినోత్సవాన్ని జరుపుకొంటుంటే మన భారతదేశంలో భారత తొలిప్రధాని, పిల్లల్ని ఎంతగానో ప్రేమించే జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి నవంబరు 14ను బాలల దినోత్సవంగా దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకొంటున్నామని, పిల్లలు ఏవిధంగా ఉండాలి, ఏవిషయాలను నేర్చుకోవాలి, సమాజంలో మంచిచెడులను గుర్తించడం, చెడులను ఎదుర్కోవాలో చాచా నెహ్రూ చూపిన మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో పిల్లలు చెడిపోవడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే కారణమని, పిల్లలు మంచిని అలవర్చుకోవాలని, చెడువైపు పోయి తప్పుదోవ పట్టకుండా జాగ్రత్తపడాలని, చదువుపై మనస్సు పెట్టి ఉన్నత విద్యావంతులు కావాలని, తద్వారా దేనినైనా తప్పక సాధించారని స్పష్టం చేశారు. చివరిగా అతిథులు బాలబాలికలతో కలిసి చాచానెహ్రూ జయంతి కేక్‌ను కట్‌చేసి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. సభకుముందు మూడుగంటలకుపైగా బాలల నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆనందోత్సాహాలతో ఉర్రూతలూగించి యావత్ రవీంద్రభారతిని దద్ధరిల్లింపజేశాయి.

# టమాటా కిలో 50 పైసలు

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** కష్టపడి పంట పండించే రైతుకు లభించేది కిలో 50 పైసలు అయితే మార్కెట్‌లో మాత్రం 20 నుండి 25 రూపాయలు పెట్టి వినియోగదారులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి టమాటా రైతులకు ఏర్పడింది. రైతులు మార్కెట్‌లోకి టమాటాను తేవడానికి కూడా వీలు లేనంతగా రేట్లు పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల వద్ద టమాటా కిలో 50 పైసలు పలుకుతోంది. దీని ప్రభావం తెలంగాణపై కూడా పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో టమాటా ధరలు భారీగా పతనం అయ్యాయి. ఆ జిల్లాలోని పత్తికొండ, ఆలూరు మండలాల పరిధిలో టమాటా విస్తారంగా సాగు చేస్తారు. చిత్తూరు జిల్లా మదనపల్లి మార్కెట్ తర్వాత పత్తికొండ మార్కెట్‌లో టమాటా ఎక్కువ అమ్మకాలు కొనసాగుతాయి.

ప్రతీ రోజూ 20 లారీలకు పైగా టమాటా అక్కడ నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతాయి. అయితే గత మూడు రోజుల క్రితం కిలో రూపాయలు, అర్థ రూపాయి కూడా పలక లేదని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

ధర సంగతి తెలిసి కొంతమంది రైతులు తెచ్చిన టమాటాలను అక్కడే పారపోసి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. గత వారం రోజులగా టమాటా ధరలు ఈ విధంగా పడిపోవడంతో పలువురు రైతులు తోటలోనే పంటను వదలివేస్తున్నారు. కాగా ఈ ధరల ప్రభావం తెలంగాణపై కూడా చూపుతోంది. తెలంగాణకు కూడా ఆంధ్రప్రదేశ్, బెంగళూరు నుండి టమాటా దిగుమతి అవుతాయి. అక్కడ అదే ధరకు తీసుకొస్తున్న వ్యాపారులు ఇక్కడ వాటిని గ్రేడ్ చేసి 25 నుండి 30 రూపాయల వరకూ అమ్ముతున్నారు. ఇక రైతుల నుండి కూడా ఆంధ్రప్రదేశ్‌లో టమాటా ధరలు తగ్గిపోయాయని, ఇక్కడ కూడా అదే రేటుకు ఇవ్వాలని పలువురు వ్యాపారలు తెలంగాణలోని టమాటా రైతులను డిమాండ్ చేస్తున్నారు.

# నిజాం కళాశాల విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం



విద్యార్థుల ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలుపుతున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్(సైఫాబాద్), నవంబరు 14, ప్రభాతవార్త:** హాస్టల్‌లో వందశాతం సీట్లు డిగ్రీ విద్యార్థులకే కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ నిజాం కళాశాల విద్యార్థులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. విద్యార్థుల ఆందోళనకు పలువురు ప్రము ఖులు సంఘీభావం వ్యక్తం చేస్తూ ప్రసంగిం చారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా విద్యార్థులు ఆందోళన చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు విద్యార్థుల త్యాగాలను వాడుకుంటున్నారే తప్పా వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 1200 కోట్ల రూపాయలు వెచ్చించి సచివాలయం నిర్మిస్తున్న ప్రభుత్వం విద్యార్థులకు హాస్టల్ భవనం నిర్మించలేక పోవడం దారుణమ న్నారు. బడ్జెట్‌లో విద్య కోసం కేటాయించిన డబ్బులను ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించుకుం టున్నదని, విద్యార్థులకు ఉపయోగిం చడం లేదని ఆరోపించారు. తక్షణమే విద్యార్థుల కోరిక మేరకు డిగ్రీ విద్యార్థులకు వంద శాతం సీట్లతో హాస్టల్‌లో సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు సంత్సరాలుగా విద్యార్థులు ఇ-పాస్ స్కాలర్‌షిప్‌లు చెల్లిం చడం లేదని ఆరోపించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించి ప్రభుత్వం తక్షణమే ప్రతి విద్యార్థికి హాస్టల్‌లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి, యువజన సంఘాలతో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులు చేస్తున్న ఆందోళన వద్దకు వచ్చి హాస్టల్‌లో వసతి సౌకర్యం కల్పిస్తామని దరఖాస్తు చేసుకోమని కోరారు. దీంతో విద్యార్థులు వంద శాతం సీట్లు కేటాయి స్తామంటేనే దరఖాస్తు చేసుకుంటామని చెప్పారు. దీంతో ప్రిన్సిపల్ వెనుదిరిగి వెళ్లిపోయారు.



ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న ముప్పును విద్యార్థులకు వివరిస్తున్న అనాహితా ప్యాట్నీ

# ప్లాస్టిక్ వ్యర్థాలతో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు

### వినూత్న ఆలోచన 'ఇన్ఫాగ్రీన్'తో ముందుకు వచ్చిన ఓక్రిడ్జ్ విద్యార్థిని

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 14, ప్రభాతవార్త:** పర్యావరణానికి హానికరంగా మారిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించే వినూత్న ఆలోచనతో ముందుకువచ్చింది ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని అనాహితా ప్యాట్నీ. ఆలోచన చేయడమే కాదు, ఆచరణలోనూ దాన్ని అమలుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన స్కూల్ టేబుళ్లను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేసింది. ఈ ఆలోచనను ఆచరణలో పెట్టేందుకు ఇన్ఫాగ్రీన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి, దాని ద్వారా పర్యా వరణానికి హానిచేసే ప్లాస్టిక్‌ను సేకరించి బల్లలను తయారుచేశారు. బాలల దినోత్సవం సందర్భంగా ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆ టేబుళ్లను పాఠశాలకు అందజేయడంతోపాటు విద్యార్థులకు ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న హానిని వివరించారు.

గచ్చిబౌలిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో అనాహితా ప్యాట్నీ గ్రేడ్ 10 ఎంవైపి చదువుతుంది. వ్యక్తిగత ప్రాజెక్టులో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రభుత్వ పాఠశాలలకు ఉపయోగపడే వస్తువులు తయారుచేయాలనే వినూత్న ఆలోచనకు శ్రీకారంచుట్టింది అనాహితా ప్యాట్నీ. ఇందులో భాగంగా ఇన్ఫాగ్రీన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి దాని ద్వారా విరాళాలు, పర్యావరణంలో పేరుకుపోయిన వ్యర్థాలను సేకరించారు. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్‌చేసి స్కూల్ టేబుళ్లను తయారుచేశారు. ఈ విధంగా మొత్తం 900 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని రీసైక్లింగ్ చేసి 24 స్కూల్ టేబుళ్లను తయారుచేశారు. వాటిని బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలకు అందజేశారు. దీంతోపాటు విద్యార్థులకు ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి జరుగుతున్న హానిని అనాహితా వివరించారు. ఈ సందర్భంగా అనాహితా ప్యాట్నీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి ఎంతో హాని చేస్తున్నాయని, మన భవిష్యత్‌తరాలను అంధకారం చేసే అవకాశం ఉందన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను ఎన్నో రకాలుగా ఉపయోగించుకోవచ్చని అనాహితా పేర్కొన్నారు. ఇదే ఆలోచనలతో ఇన్ఫాగ్రీన్‌ను ఏర్పాటుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి వస్తువులు తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పలు ఇండస్ట్రీలు, గృహాలు, కొంతమేర సముద్రం అడుగునుంచి దాదాపు 900 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించామని అన్నారు. వాటి ద్వారా స్కూల్ టేబుళ్లను తయారుచేసి సరైన మౌలికవసతులు లేని ప్రభుత్వ పాఠశాలలకు ఇవ్వాలని నిర్ణయించామని, బాలల దినోత్సవం సందర్భంగా ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలకు టేబుళ్లను అందించినట్లు తెలిపారు. ఇన్ఫాగ్రీన్ కోసం ఔత్సాహికుల నుంచి విరాళాలు తీసుకొని మరింత ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తామని, ఈ దఫా ప్రభుత్వ పాఠశాలలకు పైకప్పులను ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓక్రిడ్జ్ స్కూల్, ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ఇంగ్లీష్ మీడియంలో 9, 10 తరగతులకు అనుమతివ్వాలి

### విద్యామంత్రికి గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశా లలకు 9,10 తరగతులకు ఇంగ్లీష్ మీడియంలో అనుమతులు ఇవ్వలేదని.. వాటిని వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాష్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్రప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు గంగారెడ్డి సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. 10వ తరగతి పరీక్షల ఫీజు చెల్లించవలసిన తేదిలు ప్రకటించబడినవని. కానీ ఇప్పటి వరకు రాష్ట్రంలోని సుమారు 40 ప్రభుత్వ పాఠశాలలకు ఇంగ్లీష్ మీడియంలో 9, 10 తరగతులకు సం బంధిం చిన అనుమతులు ఇంకా రావల్సి ఉందని.. వాటిని వెంటనే ఇప్పించేలా చూడాలని మంత్రిని కోరారు. అలాగే రాష్ట్రంలోని ఉపాధ్యాయు లకు బదలీ లు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. పాఠశాల విద్యడైరక్టర్‌కు తమ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా పరిష్కరించడం లేదని.. పెండింగ్‌లో ఉన్న సమ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సమస్యలపై స్పందించిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తానే స్వయంగా విద్యా శాఖ కార్యదర్శితో మాట్లాడి సమస్యల పరిష్కారం చేస్తానని చెప్పినట్టు అసోసియేషన్ నేతలు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న మురళీకృష్ణ, లింగంగౌడ్ తదితరులు

# ఫెడరేషన్‌లకు పూర్తి పాలకమండలి ఏర్పాటు చేయాలి

### తెలంగాణ బిసి జాగృతి వినతి

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 54శాతం ఉన్న బిసిలు అర్థికంగా రాజకీయంగా వెనకబడి ఉన్న కారణం చేత ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ఫెడరేషన్‌లకు పూర్తి పాలకవర్గాన్ని నియమించాలని తెలంగాణ బిసి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కె.మురళీకృష్ణ కోరారు. ఈ మేరకు సోమ వారం అంబర్‌పేట్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లింగంగౌడ్‌తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఫెడరేషన్లకు నిధులు కేటాయించి బిసికులాలు ఆర్థికంగా అబివృద్ధి చెందెలా కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో బిసి బంధును వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వదనద నిరసన కార్యక్రమాలు చేపడాతమని హెచ్చరించారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంటన బి.లింగంగౌడ్, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్, ఉపాధ్యక్షులు అచ్చిన రమేష్, కార్యదర్శి పోలోజు వేణుగోపాల చారి, తదిత రులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో విద్యుత్‌శాఖలో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలను అందజేస్తున్న విద్యుత్ శాఖ మంత్రిజగదీష్ రెడ్డి

## వృత్తిని ప్రేమిస్తే విజయం తథ్యం: మంత్రి జగదీష్ రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), నవంబరు 14, ప్రభాతవార్త:** మనం ఏరంగంలో విధులు నిర్వహించినా ఆ వృత్తిని ప్రేమిస్తే తప్పకుండా విజయం సాధిస్తామని దీనిని గుర్తెరిగి ప్రతి ఉద్యోగి భాద్యతాయుతంగా పని చేయాలని విద్యుత్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. వెంగళరావునగర్‌లోని జెన్‌కో ఆడిటోరియంలో సోమవారం విద్యుత్ శాఖలో ఇటీవల ఉద్యోగాలు సాధించిన వారికి ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ సాదాసీదాగా విధులు నిర్వహించే వారికి వినియోగదారుల నుంచి వచ్చే ఫోన్లు విసుగుగా ఉంటా యని అంకితభావంగా పని చేసే ఉద్యోగులు మాత్రమే ఆనందంగా రిసీవ్ చేసుకుంటారని పేర్కొన్నారు. ఎంతపని ఒత్తిడి ఉన్నప్పటికి వినియోగదారుడు చెప్పేది ఓపికతో విని సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడక ముందు 10గంటల పాటు కరెంటు పోయేదని ఇప్పుడు 10 నిమిషాలు కూడా పోవడంలేదని అందుకు సహకరించిన సిఎమ్‌డి వరకు చేసే నిరంతర కృషే కారణమన్నారు. వాస్తవానికి ఈ సంస్థ మనదికాదని వినియో గదారులదే అనీ వారులేకపోతే సంస్థ లేదన్నారు. వారికి సేవలు అందించి మనం ఆనందంగా ఉందామని పేర్కొన్నారు. ట్రాన్స్‌కో జెన్‌కో సిఎమ్‌డి డి.ప్రభాకర్‌రావు, టిఎస్‌ఎస్‌పిసిఎల్ సిఎమ్‌డి జి రఘుమారెడ్డిలు మాట్లా డుతూ గ్రామస్థాయిలోని మరింత చేరువ చేస్తుందని చెప్పారు. ట్రాన్స్‌మిషన్ డిష్ట్రిబ్యూషన్‌లో దేశంలోని మన రాష్ట్రం అగ్రగామిగా ఉం దన్నారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలకు రిక్రూట్ అయిన వారికి నియా మకపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ అధికా రులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## హైకోర్టు సిజెను కెసిఆర్ కలవడం అభ్యంతరకరం : కెఏ పాల్

**హైదరాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైకోర్టు సీజేను సిఎం కెసిఆర్ కలవడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సిబిఐదర్యాప్తు కోరుతూ రిట్ పిటిషన్ విచారణ రానున్న తరు ణంలో సిఎం కెసిఆర్, హైకోర్టు సీజేలను కలవడం అసహజ పరిణా మమని పాల్ వ్యాఖ్యానించారు. దీనిపై సుప్రీంకోర్టు సిజెఐకి లేఖ రాసినట్లు వెల్లడిం చారు. తనకు దాదాపు 120మంది మేధావుల మద్దతు ఉందని ఈ వ్యవహా రంపై తాను సిద్దం చేసిన పిటిషన్‌పై ఇప్పటికే వేలమంది సంతకం చేశారని తెలిపారు.గతంలో ఆర్టీసి ఉద్యోగుల సమ్మె సమయంలోనూ సిఎం కెసిఆర్.. అప్పటి ఛీఫ్‌జస్టిస్‌ను కలవడం వివాదాస్పదమైందని పాల్ పేర్కొన్నారు.

## మరోసారి మొరాయించిన బుల్లెట్ ప్రూఫ్ కారు
## నడుచుకుంటూ వెళ్లిపోయిన రాజాసింగ్

**హైదరాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ బుల్లెట్‌ప్రూఫ్ కారు పదేపదే మోరాయిస్తుంది. తాజాగా ఇవాళ అఫ్జల్ గంజ్ మార్కెట్ వద్ద ఆయన కారు మోరాయించింది. డ్రైవర్ కారు దిగి మళ్లీ స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. కారు మొరాయిం చడానికి కారణం తెలుసుకునేందుకు రాజాసింగ్ సైతం కారు దిగి ప్రయత్నం చేసినా కారు స్టార్ట్ కాలేదు. దీంతో రాజాసింగ్ కారును, డ్రైవర్‌ను అక్కడ వదిలేసి నడుచుకుంటూ వెళ్లిపోయాడు. కండీషన్‌లో ఉన్న వాహనం ఇవ్వా లని పోలీసు ఉన్నతాధికారులు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం మార్చాలని ఇంటలిజెన్స్ ఐజీకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రాణహాని ఉన్న తనపట్ల ప్రభుత్వం తీరుగా లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.



సోమవారం చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## కేంద్రం బిసి రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలి
### డిమాండ్ల సాధనకు 24న ఛలో ఢిల్లీ : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 14,ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సమర్థిస్తూ తీర్పు చెప్పినందు జనాభా ప్రకారం బిసి రిజర్వే షన్లను విద్యా, ఉద్యోగరంగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్రంలో 27శాతం నుంచి 50శాతానికి పెంచాలని అలాగే చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని బిసి సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముత్యం వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 14బిసి సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈనెల 24న చేపట్టేబోయే ఛలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50శాతంను సుప్రీం కోర్టు తొలగించి ఎలాంటి రాజ్యాంగ పరమైన అవరోధాలు లేవని చెప్పున్నందున బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకోసం రాజ్యాంగసవరణ చేసి 50శాతం సీలింగ్‌ను తొలగించి 10శాంతం రిజర్వేషన్లు పెంచిన ప్రభుత్వం బిసిలకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామా జిక వర్గాలకు వారివారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిథ్యం కల్పించాలని కానీ 56శాతం కలిగిన జనాభాను ఇంతవరకు చట్టసభల్లో రిజ ర్వేషన్లు కల్పించకుండా కేంద్రప్రభుత్వం ఉద్దేశ్యపూర్వంగానే బిసిలను చిన్న చూపు చూస్తుందన్నారు. అలాగే 2023లో సేకరించబోయే జనాభా గణన లో కులాలవారిగా బిసిజనాభాలెక్కలు తీయాలనిడిమాండ్ చేశారు. ఈసమా వేశంలో నాయకులు నీలంవెంకటేష్, జిల్లపల్లి అంజి, నిఖిల్ పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల డ్రా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్14:** బండ్లగూడ, పోచా రంలోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు మంగళవారం డ్రా తీయనున్నారు. పదేళ్ల కిందట నిర్మించిన ఈ ఫ్లాట్లలో మిగిలిపోయిన ఒకటి,రెండు,మూడు పడక గదుల విక్రయానికి ప్రభుత్వం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. అసక్తి కలిగిన కొనుగోలుదారులు ఒక పడక గదికి రూ.లక్ష రెండు పడక గదులకు రూ.2లక్షలు,మూడు పడక గదులకు రూ.3 లక్షల టోకెన్ అడ్వాన్స్ చెల్లిం చారు. వీరికి కేటాయింపు కోసం మంగళవారం ఉదయం 9 నుంచి ఒంటి గంట వరకు బండ్లగూడ,మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పోచారం ఫ్లాట్లకు డ్రా తీయనున్నారు. ఫేస్‌బుక్,యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు హెచ్‌ఎండీఏ అధికారులు పేర్కొన్నారు.

## కేరళలో విజయన్ సర్కార్‌కు షాక్: గవర్నర్‌కు హైకోర్టు కీలక ఆదేశాలు

**తిరువనంతపురం, నవంబరు 14:** కేరళలో గవర్నర్ వర్సెస్ ప్రభుత్వ వ్యవ హారం మరో మలుపు తిరిగింది. హైకోర్టులో పినరయి విజయన్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. ఫిషరీస్, ఓషన్ స్టడీస్ యూనివర్సిటీకి విసిని నియమించడాన్ని తప్పుబడుతూ ప్రభుత్వ ఆదేశాలను సోమవారం హైకోర్టు పక్కనపెట్టింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) రెగ్యులేషన్స్ 2018ను ఉల్లంఘించేదిగా ఆ నియామకం ఉందన్న హైకోర్టు డివిజన్ బెంచ్, ఈ మేరకు యుజిసి మార్గదర్శకాల ప్రకారం కొత్త విసిని నియమించాలని ఛాన్స్‌లర్ ఆఫ్‌వర్సిటీస్ అయిన గవర్నర్ అరిఫ్ మహ్మద్‌ఖాన్‌ను ఆదేశించింది.

# ఫాం హౌస్ కేసుపై వేగంగా సిట్ విచారణ

**పరారీలో కేరళ వైద్యుడు**
**హరియాణా, కర్ణాటక, ఎపిలో ముగిసిన సోదాలు**
**త్వరలో మరిన్ని అరెస్టులు**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రం లో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ ఘటనలో సిట్ విచారణ మరింత వేగం పుం జుకుంది. ఈ కేసులో కీల క అనుమానితుడుగా భావిస్తున్న కేరళకు చెందిన ఓ వైద్యుడు సిట్ పోలీసులకు చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. ఈ కేసులో ఎ1గా వున్న రామచంద్ర భారతికి అత్యం త సన్నిహితుడుగా కేరళకు చెందిన ఈ వైద్యుడిని పోలీసులు అనుమానిస్తున్నారు. టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలకు ఎర కేసులో మొదట వెలుగుచూసిన తుషార్ అనే వ్యక్తి, రా మచంద్ర భారతికి సదరు వైద్యుడు మధ్యవర్తిగా వున్నాడని సిట్ తేల్చడం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌లను రెండు రోజులపాటు కస్టడీలోకి తీసు కుని విచారించిన మీదట వెలుగుచూసిన వివరాల ఆధారంగా సిట్ అధికారులు కేరళతో పాటు హరి యాణా, ఎపి, కర్నాటకలలో సోదాలు చేబట్టడడం విదితమే. ఈ సోదాలలో భాగంగా ముగ్గురు నింది తులకు సన్నిహితులుగా వున్న వ్యక్తుల కార్యా లయాలు, ఇళ్లలో తనిఖీలు చేబట్టిన పోలీసులు, అక్క డ కొన్ని పత్రాలను కూడా జప్తుచేశారు. ఇదే సమయంలో ఫాం హౌస్ ఘటనలో కేరళకు చెందిన ఓ వైద్యుడి పాత్ర కీలకంగా వుందని తేలడంతో ప్రత్యేక బృందం పోలీ సులు కేరళకు సోమవారం హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అనంతరం అతనుండే చోటుకు వెళ్లగా అంతకు ముందే తన గురించి తెలంగాణ పోలీసులు ఆరా తీస్తు న్నారనే విషయాన్ని పసిగట్టిన ఆ వైద్యుడు అక్కడి నుంచి జారుకున్నాడు. దీంతో సిట్ పోలీ సులు కొంత నిరాశకు లోనైనా వైద్యుడి సంబం ధీకులు కొందరు అందుబాటులో వుండడంతో వారిని విచారించారు. ఇందులో ఇద్దరిని అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. వీరిచ్చిన సమా చారంతో త్వరలోనే కేరళకు చెందిన వైద్యుడిని సిట్ పో లీసులు పట్టుకునే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫాం హౌస్ కేసులో కేరళ వైద్యుడు పట్టుబడితే ఈ వ్యవహారంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే వీలుంది. తమకు కావాల్సి న వైద్యుడి గురించి సిట్ పోలీసులు కేరళ పోలీ సులకు సమాచారం అందించి అతని అరెస్టులో సహకరించాలని కోరారు.

**ఇతర రాష్ట్రాలలో ముగిసిన సోదాలు...త్వరలో మరిన్ని అరెస్టులు:** ఇదిలావుండగా ఎంఎల్‌ఎలకు ఎర కేసులో ఎపితో పాటు కేరళ, హరియాణ, కర్నాటకలలో సిట్ పోలీసుల సోదాలు ముగిసి నట్లుగా తెలుస్తోంది. ఈ సోదాలలో ఎవరి ని అరెస్టు చేయకున్నా పలువురు అనుమానితులను మాత్రం సిట్ అధికారులు విచారించి తమకు కావాల్సి న సమాచారాన్ని సేకరించారు. ఈ కేసులో అరెస్టయి చంచల్ గూడ జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులుకు ఇతర రాష్ట్రాలతో సంబంధం వుండడం, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్‌కు కూడా ఇతర రాష్ట్రాల వారి తో పరిచయాలు వుండడంతో ఆయా రాష్ట్రాలలో సిట్ పోలీసుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సిట్ పోలీసుల సోదాలు, అనుమానితుల విచారణ నేపథ్యం లో ఈ కేసులో త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ విషయమై సిట్ అధికారులు మౌనంగా వున్నా రెండు మూడు రోజుల్లో అరెస్టుల ప ర్వం మొదలయ్యే వీలుంది.

**ఎంఎల్‌ఎలకు ఎర కేసులో కీలకంగా మారిన రూ.100 కోట్లు**

**డబ్బుల విషయం వెలుగుచూస్తే కానీ కేసులో పురోగతి వుండదు**

కాగా ఫాం హౌస్ ఘటనలో ముగ్గురు నిందితులు పదే పదే చెప్పిన వంద కోట్ల రూపాయల విషయంలో సిట్ పోలీసులు ఇప్పటి వరకు పెద్దగా పురోగతి సాధించలేక పోవడం ఈ కేసులో పెద్ద వెలితిగా వుంది. టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను కొనేందుకు అవసరమైతే 50 కోట్ల రూపాయల నుంచి వంద కోట్ల రూపాయల వరకు ఇచ్చేందుకు తాము సిద్ధమని రామచంద్ర భారతి చెప్పగా, ఇందుకు సింహయాజులు, నందకు మార్‌లు తలూ ఊపడం తెలిసిందే. దీని తరువాత ఈ ముగ్గురు అరెస్టయి రెండు వారా లు గడిచినా డబ్బులకు సంబంధించిన సమాచారం ఏదీ కరక్టుగా వెలుగులోకి రాలేదు. ఈ డబ్బులను ఢిల్లీకి చెందిన కొందరు సమకూరుస్తారని నిందితులు చెప్పినట్లు గా వున్నా వారెవరనేదీ తెలియరావడం లేదు. ఇదే సమయంలో ఈ డబ్బులు ఎవరివద్ద అయినా వున్నాయా...? లేవా...? వుంటే ఎక్కడ వున్నాయి...? ఏ రూపం లో వున్నాయి...? అనే వివరాలు కూడా ఇప్పటి వరకు వెలుగులోకి రాలేదు. దీనికి సంబంధించి రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌లు కూడా పోలీసులకు సరైన సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. ఈ కేసులో కీలకంగా వున్న డబ్బుల వ్యవహారం ఓ కొలిక్కి వస్తే అన్ని విషయాలు స్వల్పవ్యవధిలో తేలిపోయే వీలుంది. దీనిపైనే పోలీసులు ప్రస్తుతం దృష్టి సారించారని తెలుస్తోంది.

# సింగరేణిని కేంద్రం కావాలనే నిర్వీర్యం చేస్తోంది

**వేలం పాట ద్వారా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే యత్నం**
**ప్రైవేటీకరణకు,వేలంపాటకు తేడాను బండిసంజయ్ తెలుసుకోవాలి**
**42 కోల్ బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి: వినోద్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్14:** సింగరేణిపై కేంద్రం కుట్రకు పాల్పడుతోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ ఆరోపించారు. ఈ విషయం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు బొగ్గు గనులు దక్కకుండా చేసేందుకు... కేంద్రం కోల్ బ్లాక్స్‌ను వేలం పాట ద్వారా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటీకరణకు.. వేలం పాట మధ్య ఉన్న తేడాను ముందు బండి సంజయ్ తెలుసుకోవాలని ఆయన సూచించారు. సింగరేణిని నిర్వీర్యం చేయడంలో భాగంగానే ఆగస్ట్ 10న నిర్వహించిన వేలం పాటలో ఔర్ కోల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు సత్తుపల్లిలోని కోయలగూడెం మూడో కోల్ బ్లాక్‌ను అప్పగించిన వాస్తవాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గమనించాలని వినోద్ సూచించారు. రాష్ట్రానికి చెందిన ప్రతిష్ఠాత్మక. సింగరేణి సంస్థకు కోల్‌బ్లాక్స్ ఇవ్వకుండా వేలం పాట వేయడంలో దాగి ఉన్న మర్మం ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కోల్ బ్లాక్స్ లేకుండా ఆ సంస్థ ఏం చేయాలని వినోద్‌కుమార్ ప్రశ్నించారు.

**కోల్ బ్లాక్స్‌ను సింగరేణి సంస్థకు అప్పగించాలి:** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న దాదాపు 50వేల మంది కార్మికులు,ఉద్యోగులను రోడ్డున పడవేసేందుకు... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దుశ్చర్యకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ప్రైవేటీకరణ అన్న పదాన్ని వాడకుండా వ్యూహాత్మకంగా కోల్ బ్లాక్స్ వేలం వేసి సంస్థను నీరు గార్చుతోందని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే కోల్ బ్లాక్స్‌ను సింగరేణి సంస్థకు అప్పగించాలని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ 1957 ప్రకారం తాము కోల్ బ్లాక్‌లను వేలం వేస్తున్నామని,బహిరంగ వేలంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలతో సింగరేణి సంస్థ పోటీ పడి వాటిని దక్కించుకోవాలని కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అటు పార్లమెంట్ నిండు సభలో,ఇటు బహిరంగ ప్రకటన ద్వారా పదేపదే చెబుతున్నారని,దీనికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,బిజెపి రాష్ట్ర నాయకులు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేంద్రం స్వస్తి పలకాలి:** రాష్ట్రంలో కోల్‌బ్లాక్స్‌ను వేలం వేసే పనులకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఓవైపు సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేయబోమని ప్రధాని మోడీ చెబుతూనే... మరోవైపు కోల్ బ్లాక్‌లను వేలం వేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా సింగరేణికి వాటిని దక్కకుండా ప్రైవేట్ వ్యక్తులను రంగంలోకి దింపుతున్నారని దుయ్యబట్టారు. కోల్‌బ్లాకులు లేకుంటే సింగరేణి సంస్థ ఏం పని చేయాలని వినోద్ ప్రశ్నించారు. బొగ్గు గనులు అందుబాటు లేకుంటే సింగరేణి సంస్థ మూతపడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 82 కోల్ బ్లాకులు ఉండగా, అందులో సింగరేణి సంస్థ 40 కోల్ బ్లాక్‌లను వినియోగిస్తోందని, మిగిలిన 42 కోల్ బ్లాక్‌లను కూడా ఆ సంస్థకే అప్పగించాలని కేంద్రాన్ని వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిలు సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు కోల్ బ్లాక్‌లను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు స్పష్టంగా చేతల ద్వారా తెలుపుతున్న ఈ వాస్తవం మాత్రం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కు ఎందుకు అర్థం కావడం లేదని మండిపడ్డారు.

## 908 రోజుల తర్వాత ఫ్లోరిడాలో ల్యాండ్ అయిన అమెరికా అంతరిక్ష డ్రోన్!



**న్యూఢిల్లీ, నవంబరు 14:** అమెరికా ప్రయోగించిన ది ఎక్స్37బి ఆర్బిటల్ టెస్ట్ వెహికల్ ఎట్టకేలకు 908 రోజుల తర్వాత ఫ్లోరిడాలో నాసాకు చెందిన కెన్నెడి స్పేస్ సెంటర్లో ల్యాండ్ అయింది. అమెరికాకు చెందిన స్పేస్ ఫోర్స్ రహస్య వాహనాన్ని 2020 మే నెలలో ప్రయోగించింది. ఈ స్పేస్ సెంటర్లో ల్యాండ్ అయింది. అమెరికాకు చెందిన స్పేస్ ఫోర్స్ రహస్య వాహనాన్ని 2020 మే నెలలో ప్రయోగించింది. ఈ స్పేస్ వెహికల్‌ను బోయింగ్ సంస్థ అభివృద్ధి చేసింది. గతంలో కక్ష్యలో గడిపిన 780 రోజుల రికార్డును ఈ సారి బద్దలు కొట్టినట్లు బోయింగ్ పేర్కొంది. ఈ యాత్రకు సంబంధించిన కీలక విషయాలను స్పేస్ ఫోర్స్ బహిర్గతం చేయలేదు. ఈ సారి దీనిలో పేలోడ్ సంఖ్యను పెంచేలా సర్వీస్ మాడ్యూల్‌ను కూడా తీసుకెళ్లింది. అంతరిక్షంలో ఆర్బిటల్ టెస్ట్ వెహికల్ నుంచి ఈ మాడ్యూల్ విడిపోయి సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో అమెరికా నేవల్ రిసెర్చ్ పరిశోధశాలకు అసవరమైన ప్రయోగాలు చేశారు. దీం తోపాటు థర్మకల్ కంట్రోల్ కోటింగ్స్, ప్రింటెడ్ ఎలక్ట్రా నిక్ మెటీరియల్, రేడి యేషన్ షీల్డింగ్ మెటీరి యల్ వంటి వాటితో అంత రిక్షంలో వ దార్థా ల, సాంకేతిక పని తీరుపై పరీ క్షలు చేశారు. ఎక్స్ 37బికి ఆరో అంతరిక్ష యాత్ర తన ప్రయాణంలో మొత్తం 1.3 బిలియన్ మైళ్ల దూరం ఇది ప్రయాణించింది. మొత్తం 3,774 రోజులు అంతరిక్షంలో గడిపింది. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు అవసరమైన పలు ప్రయోగాలను అంతరిక్షంలో నిర్వహించి వాటిని విశ్లేషణ నిమిత్తం తిరిగి భూమిపైకి సురక్షితంగా చేరుకుంది.

# కెనడా పౌరతస్వం ఉన్న విదేశీయులకు సైన్యంలో అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు 14:** కెనడాలో పౌరసత్వం పొందిన విదేశీయులకు ఆ దేశ సైన్యం ఓ శుభవార్త చెప్పింది. పౌరసత్వం పొందిన విదేశీయులు సైన్యంలో చేరడానికి అనుమతి మంజూరు చేసినట్లు ప్రకటించింది. అక్కడ సైన్యంలో చేరేవారి సంఖ్య గణనీయంగా తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకొన్నారు. అయిదేళ్ల క్రితమే అక్కడ ఉన్నది రాయల్ కెనెడియన్ మౌంటెడ్ పోలీస్ పాత నియామక విధానాన్ని వదిలేసింది. పౌరసత్వం పొందిన విదేశీయులు చేరేందుకు అనుమతి ఇచ్చేసింది. తాజాగా కెనడా సైన్యం కూడా ఈ అవకాశం కల్పించడంతో అక్కడ పెద్ద సంఖ్యలో ఉన్న భారయులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. గతంలో పౌరసత్వాలు పొందిన విదేశీయులను ది స్కిల్ మిలిటరీ ఫారెన్ అప్లికెంట్‌అనే ప్రోగ్రాం కిందే నియమిచంఉకునేవారు.

కెనడా సైన్యంలో ప్రత్యేక అవసరాలు తీర్చేవారు, తక్కువ శిక్షణ అవసరమైన వారిని నియమించుకునేవారు. ముఖ్యంగా పైలట్లు, డాక్టర్లు వంటి ఉద్యోగాలు లభించేవి. కానీ, తాజా నిర్ణయంతో కెనడాలో పౌరసత్వం లభించి 18 యేళ్లు నిండిన వారికి లేదా 16 ఏళ్లు నిండి తల్లిదండ్రుల అనుమతి ఉన్నవారికి సైన్యంలో అవకాశాలు లభిస్తాయి. వీరు 10 లేదా 12వ గ్రేడ్ విద్యను పూర్తిచేయాలి. నియామకాలు గణనీయంగా తగ్గిపోయాయని ది కెనెడియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ సెప్టెంబర్‌లో ఆందోశన వ్యక్తం చేసింది. అవసరమైన వారిలో కేవలం సగం మంది అభ్యర్థులు మాత్రమే లభిస్తున్నారని పేర్కొంది.

రానున్న కాలంలో నెలలో 5,900 నియామకాలు చేపడితేగానీ అవసరాలు తీరవని పేర్కొంది. రష్యా చేపట్టిన యుద్ధం కారణంగా తలెత్తిన పరిస్థితులతో కెనడా సైన్యం విస్తరించాల్సి ఉందని ఆ దేశ రక్షణ మంత్రి అనితా ఆనంద్ ఈ యేడాది మార్చిలో పేర్కొన్నారు. ఇటీవల కెనడా వలసల సంఖ్యను మరింత పెంచాలని నిర్ణయించింది. 2023,25 మధ్యలో 5 లక్షల మంది వలసదారులకు పౌరసత్వాలు ఇవ్వాలని ఇటీవల నిర్ణయించింది.

# గొర్రెల పంపిణీపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**ఏదైనా సంస్థతో అధ్యయనం చేయించాలి**
**మునుగోడు ఎన్నికల్లో లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము**
**ఎన్‌సిడిసికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంపై శ్వేత పత్రం విడుదల చేయాలని నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు (ఎన్‌సిడిసి) ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ రాసింది. ఈ గొర్రెల పంపిణీ అమలు చేసే విషయంలో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి సోమవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. అసలు ఈ గొర్రెల పథకం వర్కౌట్ అవుతుందా అనే సందేహాన్ని అందులో వెలిబుచ్చారు. అంతేకాకుండా ఈ పథకంలో ఉన్న లోటుపాట్లు ఏమిటనేదాన్ని పరిశీలించాలని జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్‌ను కోరారు. మొదటి విడత గొర్రెల పంపిణీ కోసం తెలంగాణ ప్రభుత్వం పూచీకత్తుతో ఇప్పటికే 4 వేల కోట్ల రూపాయలను తీసుకున్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు రెండో విడత కోసం మరో 5 వేల కోట్ల రూపాయలను అప్పు చేసిందన్నారు. మొత్తం అప్పు 9 వేల కోట్ల రూపాయలు కాగా, ఇది కాస్తా 11 శాతం వడ్డీతో కలిపి ఏడేళ్లకు 16 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని పేర్కొంది. కాగా లబ్దిదారుల నుండి 25 శాతం, ఫెడరేషన్ ద్వారా 75 శాతం డబ్బుతో గొర్రెలను కొనివ్వాలని, కానీ ప్రభుత్వ గొర్రెలకు బదులు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేసిన విషయాన్ని ఎన్‌సిడిసి దృష్టికి తీసుకెళుతూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా గొల్ల, కురుమల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేశారని తెలియచేశారు. జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ వద్ద 11శాతం వడ్డీతో అప్పు తీసుకొచ్చి గొర్రెలు కొనివ్వకుండా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయడం అంటే ప్రజా ధనాన్ని వృధా చేయడమే అవుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. 16 వేల కోట్ల రూపాయలతో చేపడుతున్న గొర్రెల పంపకం పథకానికి మిడ్ టర్మ్ అప్రైజల్ అవసరమని అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఏదైనా ఒకసంస్థతో తెలంగాణలో అమలు చేస్తున్న గొర్రెలపంపిణీ పథకంపై అధ్యయనం చేయించాలని, అప్పటి వరకూ రెండో విడత రునాన్ని నిలుపుదల చేయాలని సూచించింది. ఇంత భారీ మొత్తంతో చేపడుతున్న ఈ గొర్రెల పంపిణీ పథకం అమలు తీరు ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి ఫిర్యాదు చేశారు.

## డబ్ల్యూహెచ్ఓ చీఫ్ సైంటిస్ట్ పదవికి రాజీనామా చేయనున్న సౌమ్యస్వామినాథన్



**వాషింగ్టన్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) చీఫ్ సైంటిస్ట్ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు డాక్టర్ సౌమ్యస్వామినాథన్ వెల్లడించారు. 63 ఏళ్ల వయసున్న సౌమ్యస్వామినాథన్ డబ్ల్యూహెచ్ ఓలో ఐదేళ్లపాటు పని చేశారు. పదవీ విరమణకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ..నవంబర్ 30న చీఫ్‌సైంటిస్ట్ పదవికి రాజీనామా చేస్తానని తెలి పారు. ఆ తర్వాత భారత్‌కు రావాలని నిర్ణయించుకున్నానన్నారు. భారత్‌లో ఉంటూ తనసేవలు కొనసాగించా లని కోరుకుంటున్నానన్నారు. అంతర్జాతీ యంగా ఐదేళ్ల అనుభవమున్న తాను భారత్‌కు వచ్చి పరిశోధన, విధానపం`మైన అంశాలపై పని చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధచూపుతున్న భారత్‌లో వాటిని అమలు చేయడానికి ఎన్నో అవకాశాలున్నా యన్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణురాలైన డాక్టర్ సౌమ్య క్షయ, హెచ్ఐవిపై పరిశో ధనలతో అంతర్జాతీయ గుర్తింపు పొందారు. భారత వైద్య పరిశోధనా మండలి(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్‌గా రెండేళ్లపాటు పని చేశారు. 2017లో ప్రపంచ ఆరోగ్య సంస్థలో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో చేరారు. 2019 నుంచి డబ్ల్యూహెచ్ఓ చీఫ్ సైంటిస్ట్‌గా కొనసాగుతున్నారు. 65 ఏళ్లకు రిటైర్ కావా ల్సి ఉండగా రెండేళ్ల ముందే పదవీ విరమణ చేయనున్నారు.

# పాక్ నుంచి ఈ యేడాది డ్రోన్ల రాక రెట్టింపయింది: బిఎస్ఎఫ్



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది పాక్‌వైపు నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాలతో వచ్చే డ్రోన్ల సంఖ్య రెట్టింపయిందని బిఎస్ఎఫ్ పేర్కొం ది. ఇటీవల డ్రోన్ల ముప్పు పెరుగుతోందని బిఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ పంకజ్‌కుమార్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. మారు మూల ప్రాంతాలకు వెళ్లి పెట్రోలింగ్ నిర్వ హించినా యాంటీ డ్రోన్ పరికరాలను అమ ర్చినా, ముష్కరులు వేరే మార్గాలను అనుస రిస్తున్నారని ఆయన తెలిపారు. భారత్, పాక్ అంతర్జాతీయ సరిహద్దుల్లో 2020లో 79 డ్రోన్లను గుర్తించగా, 2021లో 109, ఈ ఏడాది 266 డ్రోన్లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది పంజాబ్ ప్రాంతంలో అత్యధికంగా 215 డ్రోన్లను, జమ్మూలో 22 డ్రోన్లను గుర్తించామని ఆయన తెలిపారు.

శత్రు దేశాల నుంచి వచ్చే డ్రోన్లను పసిగట్టి కూల్చివేసే లక్ష్యంతోనే గతేడాది సెప్టెంబర్‌లో బిఎస్ఎఫ్ క్యాంపస్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన డ్రోన్ ప్రయో గశాలను ఏర్పాటుచేశారు. పాక్ సరిహద్దుల్లో కూల్చేసిన డ్రోన్ల నుంచి సమా చారం వెలికి తీయడానికి వాటిని ఇక్కడికి పంపిస్తారు. దాంతోపాటు డ్రోన్లను గుర్తించే సాంకేతికతపైనా అధ్యయనం చేస్తున్నారు. డ్రోన్‌లు ప్రయా ణించే మార్గాలను గుర్తించడం, కూల్చేయడంపై ప్రయోగాలు నిర్వహి స్తున్నారు. కూల్చి వేసిన డ్రోన్ల నుంచి నేరగాళ్ల సమాచారాన్ని రాబట్టడంపైనా దృష్టి సారించారు. భారత్, పాక్ సరిహద్దుల్లో దాదాపు 3000 కిలోమీట ర్లమేర బిఎస్ఎఫ్ పహారా కాస్తోంది. గుజరాత్, రాజస్థాన్,పంజాబ్,జమ్మూ ప్రాంతాల సరిహద్దులు బిఎస్ ఎఫ్ పరిధిలోకి వస్తాయి.

## రాష్ట్రంలో తాజా కేసులు-26

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు14:** రాష్ట్రంలో కరోనా పాజ టీవ్ కేసులుమెల్లగా తగ్గుతున్నాయి.సోమవారంసాయంత్రంవరకు ఒక్క రోజులో 26 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,889పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6136 మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 3,80,21,705 మం దికి కరోనాపరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,512 మంది కోలుకోగా (99.48శాతం) సోమవారం 41మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 266కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 19కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## రైతుకు ఎరువుల భారం

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** ఎరువుల ధరలు రైతులకు భారంగా పరిణమించాయి. ప్రధానంగా పొటాష్ ఎరువులు పెను భారమయ్యాయి. పొటాష్ వేయక పోయినట్లయితే పంట ఉత్పత్తుల నాణ్యత, దిగుబడులు తగ్గి పోవడంతో పాటు, తెగుళ్ల ఉధృతి అధిక మవుతుందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వరి, మెట్ట పైర్లతో పాటు, ఉద్యానవన పంటల్లో నాణ్యమైన దిగుబడులకు రైతులు పొటాష్ ఎరువును వినియోగించడం తప్పనిసరి. అయితే గత ఏడాది ఇదే సీజనులో పొటాష్ బస్తా ధర 650 రూపాయల నుండి 850 రూపాయల వకూ విక్రయించడం జరిగింది. ఈ ఏడాది వానాకాలం సీజనులోనే అనూహ్యంగా ధర పెరుగుతూవచ్చింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బస్తా ధర గరిష్టంగా 1,700రూపాయలకు చేరడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. పొటాష్‌ధర పెరగడంతో కాంప్లెక్స్ ఎరువులు 17-17-17, 19-19-19 తదితర ఎరువుల ధరలు కూడా పెరిగింది. భాస్వర్వం ఎరువుల ధరలు కూడా పెరగడంతో డ్రైఅమ్మోనియంఫాస్పేట్,యూరియాకు డిమాండ్ పెరిగింది.

# పవర్ కార్పొరేషన్ (పోసోకో) పేరును గ్రిడ్ కంట్రోలర్‌గా మార్పు
## పిఓఎస్ఓసిఓ సిఎండి నరసింహన్

**హైదరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** భారతదేశం యొక్క నేషనల్ గ్రిడ్ ఆపరేటర్ అయిన పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఓఎస్ఓసిఓ (పోసోకో)) పేరును మార్పు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇక నుండి దీన్ని 'గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (జిసిఐ)గా పిలుస్తారు. ఈ మేరకు పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎస్సార్ నరసింహన్ సోమవారం ఒక ప్రకటనలో ఈ విష యాన్ని వెల్లడించారు. ఇండియన్ ఎలక్ట్రిసిటీ గ్రిడ్ యొక్క సమగ్రత, విశ్వసనీ యత, ఆర్థిక వ్యవస్థ, స్థితిస్థాపకత, స్థిరమైన కార్యాచరణను నిర్ధారించడంలో గ్రిడ్ ఆపరేటర్ల కీలక పాత్రను ప్రతిబింబించేలా పేరు మార్పు చేయబడిందని వివరించారు. పేరులో మార్పు అనేది మనం ఎవరో మరియు స్వచ్ఛమ ఐన విద్యుత్ పరివర్తనలో మనం పోషిస్తున్న పాత్రను గుర్తించేలా ఉంటుందని పేర్కొన్నారు. గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పేరు మార్పు స్వాగతించదగినదన్నారు. ఇది భారతదేవం యొక్క ఇంధన వ్యవస్థ యొక్క గుండెకాయలాంటిదని, ప్రజలు ఉపయోగించే శక్తికి అనుసంధానించే ప్రతేయక స్థానాన్ని ఇది కలిగిఉందన్నారు. ఇది జాతీయ, ప్రాంతీయ స్థాయిల్లో దేశంలోని గ్రిడ్ మేనేజర్లు నిర్వహిస్తున్న విధులను వివరిస్తుందని చెప్పారు. నమ్మకమైన, స్థితి స్థాపక శక్తి వ్యవస్థల కోసం గ్లోబల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎక్సలెన్స్, సమర్థవంతమైన విద్యుత్ మార్కెట్లను ప్రోత్సహించడం, ఆర్థిక వ్యవస్థ, స్థిర త్వాన్ని ప్రోత్సహించడానికి గుర్తుగా గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఉంటుందన్నారు. కాగా గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎన్ఎల్‌డిసి)తో పాటు, మరో 5 ప్రాంతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్లను (ఆర్ఎల్‌డిసి) నిర్వహిస్తోంది. గ్రీన్ ఎనర్జీ ఓపెన్ యాక్సెస్ పోర్టల్ (జిఇఓపి), రెన్యూవబుల్ ఎనర్జీ సర్టిఫికెట్ (ఆర్ఇసి) మె కానిజం, ట్రాన్స్‌మిషన్ ప్రైసింగ్,ట్రాన్స్‌మిషన్‌లో షార్ట్‌టర్మ్ ఓపెన్ యాక్సెస్, డివియే షన్ సెటిల్‌మెంట్ మెకానిజం అమలు, ఆపరేషన్ వంటి పవర్ సెక్టార్‌లో ప్రధాన సంస్కరణకు గ్రిడ్ ఇండియా నోడల్ ఏజెన్సీగా కూడా గుర్తించబడింది.

## 20,21,22 తేదీల్లో ముఖ్యనేతలకు బిజెపి శిక్షణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్14:** తెలంగాణలో బిజెపి నేతలు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికలపై మాస్టర్‌ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 20,21,22 తేదీల్లో బిజెపి ముఖ్యనేతలకు శిక్షణాతరగతులు ఇవ్వనున్నారు. క్లాసుల సంద ర్భంగా బిజెపి నేతలకు కీలక సూచనలు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, పార్టీని కింద స్థాయిలో ఎలా బలోపేతం చేయాలనే దానిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు నవంబర్ చివరి వారంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ ఐదో విడుత పాదయాత్ర ప్రారం భం కానుంది. కాగా, పాదయాత్ర కొనసాగిస్తూనే పలు నియోజకవర్గాల్లో బలమైన నేతల కోసం అన్వేషణ చేయాలని స్థానిక నేతలకు హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా పలువురు ముఖ్యనేతలను కూడా టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# కళ్లుతిరిగి కిందపడ్డ యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ ఈరో నాగశౌర్య స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. తాజా సమాచారం ప్రకారం నాగశౌర్య షూటింగ్ స్పాట్‌లో కళ్లు తిరిగి పడిపోయారు. ఈపాత్ర కోసం తన బెస్ట్ ఇవ్వటానికి గత 3 రోజులుగా డైట్‌లోఉన్నారు. కళ్లు తిరిఇ పడిపోవటంతో వెంటనే హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. డీహైడ్రేషన్ కు గురయ్యారని, ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందాలిసన పని లేదని వైద్యులుతెలిపారు. మంగళవారం డిశ్చార్జి చేస్తారి తెలిపారు. కాగా రానున్న ఆదివారం బెంగళూరులో నాగశౌర్య, అనుషా శెట్టిల వివాహం జరగనున్న సంగతి తెలిసిందే.

# 'శాసన సభ' లిరికల్ వీడియో

కేజీఎఫ్, కేజీఎఫ్2 చిత్రాలతో సంగీత దర్శకుడిగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మ్యూజిక్ దర్శకుడు రవిబసుర్, ..ఇపుడు సంగీతం అందిస్తున్న మరో పాన్‌ఇండియా మూవీ 'శాసన సభ'.. ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ జంటగా సీనియర్ నటుడు డాక్టర్‌రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ ,కన్నడ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రానికి వేణు మణికంటి దర్శకుడు.. తులసీరామ్ సాప్పని, షణ్ముగం



సాప్పనిలు సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన ఓ ప్రత్యేక పాటను విడుదల చేశారు. హెబ్బాపటేల్ నటించిన ఈ ఐటమ్‌సాంగ్‌ను ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించారు.. ఈచిత్రం విశేషాలను నిర్మాత తెలుపుతూ పాన్‌ఇండియా సినిమాగా రూపొం దుతున్న పొలిటికల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. యూనివర్సల్ కథాంశంతో రూపొందుతున్న ఈచిత్రా నికి రవిబసుర్ అందిస్తున్న సంగీతం, నేపథ్య సంగీతం మెయిన్‌పిల్లర్‌గా ఉంటాయన్నారు. ఆయన˘తో పనిచేయటం గర్వంగా ఉందన్నారు. హెబ్బాపటేల్ ప్రత్యేక పాట చిత్రంలో ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. ఈ పాటకు మంచి స్పందన వచ్చిందన్నారు. త్వరలోచిత్రం ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు.వచ్చేనెలలో చిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్ 'వారాహి'

వారాహి అమ్మవారిని ఏడుశక్తి రూపాల్లో ఒకరిగా కొలుస్తారు. ఏడుగురు దేవతా మాతృమూర్తుల్లో వారాహి ఒకరు. వరాహ స్వామి శక్తి నుంచి ఉద్భవించిన వారాహి అమ్మవారి ఆలయ నేపథ్యంలో సుమంత్ హీరోగా వారాహి చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంతోష్ జాగర్లపూడి.. వీరి కాంబినేషన్లఓగతంలో సుబ్రహ్మణ్యపురం అనేసినిమా రూపొందింది.. ఈసినిమా మంచి విజయం అందుకుంది. ఈనేపథ్యంలో సుమంత్, సంతోష్ జాగర్లపూడి కొత్త చిత్రం వారాహి ఆసక్తి నెలకొల్పుతోంది.. ఈచిత్రాన్ని జీకే మూవీ మేకర్స్ పతాకంపై రమాదేవి నారగాని నిర్మిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో పూజా



కార్యక్రమాలతో ప్రారంభమైంది.. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్‌చేశాను.. డివోషనల్ బేస్డ్ మూవీగా ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలపిఆరు. ఈసందర్భంగా దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ, సప్త మాతృకల్లో ఒకరైన వారాహి అమ్మవారి నేపథ్యంలో డివోషనల్ మిస్టీరియస్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు.. వచ్చేనెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభవుతుందన్నారు.. హీరో సుమంత్ మాట్లాడుతూ, ఈ కథ చెప్పగానే క్లాప్స్ కొట్టానని అన్నారు. భారీఎత్తున ఈసినిమాను చేయబోతున్నామనిఅన్నారు. మా కాంబినేషన్‌లో మరో మంచి చిత్రంగా ఉంటుందన్నారు. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. సత్యసాయి శ్రీనివాస్, గెటప్ శ్రీను, కృష్ణచైతన్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈశ్వర్ చంద్ సంగీతం అందిస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# ఎపి04 రామాపురం

ఆర్‌ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివారెడ్డి సమర్పణలో రామ్ జక్కల, అఖల ఆకర్షణ నటీనటులుగా యు హేమారెడ్డి స్వీయదర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈచిత్రానికి సంబంధించిన రెండో లిరికల్ వీడియో పాటను ఎస్‌వి ఇంజనీరింగ్ కాలేజ్‌లో కళాశాల





యాజమాన్యం , విద్యార్థులుకలిసి ఈ పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా యూనిట్ పాల్గొంది.. సినిమా హీరో రామ్ జక్కల మాట్లాడుతూ, ఈసినిమాను ప్రేక్షకులకు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు యు.హేమారెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమానుచాలా కష్టపడి ఇష్టంతో చేశామని అన్నారు. సినిమాను త్వరలో విడుదల చేస్తున్నామని తెలిపారు. అందరి సపోర్ట్ మా చిత్రబృందానికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నానని అన్నారు.

# విశాల్ గొప్ప విజయం అందుకోవాలి

## -'లాఠీ' ఈవెంట్‌లో విజయేంద్ర ప్రసాద్

మా అబ్బాయి రాజమౌళి మాదిరిలాగే విశాల్ కూడ గొప్ప విజయాన్ని అందుకోవాలని ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అన్నారు. హీరో విశాల్–రానా ప్రొడక్షన్స్ పాన్ ఇండియా మూవీ లాఠీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విజయేంద్ర ప్రసాద్ మాట్లాడారు. విశాల్ హీరోగా ఏ.వినోద్‌కుమార్ దర్శకత్వం లో రానాప్రొడక్షన్స్ పై ఈచిత్రం రాబోతోంది.. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కిస్తున్నారు. విశాల్ సరసన సునయన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 22న విడుదల కానుంది. ఈ పాన్‌ఇండియా మూవీ టీజర్, ఫస్ట్‌సింగిల్, గ్లింప్స్ లాంచింగ్ ఈవెంట్‌ను హైదరాబాద్ జెఆర్సీ కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. కార్యక్రమంలో హీరో కార్తికేయ, శివబాలాజీ , మధుమిత, అభినయ తదితరులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో పోలీసు డ్రెస్‌లో బైక్‌పై విశాల్ వచ్చిన తీరు ఆకట్టుకుంది. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.. హీరో విశాల్ మాట్లా డుతూ, డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకుఈచిత్రం రాబోతోందని తెలిపారు. నిర్మాతలు చాలాప్యాషన్‌తో ఈసినిమాను తీశారన్నారు. యువన్ శంకర్ రాజా మంచి సంగీతం అందించారని అన్నారు. డాక్టర్ పవన్ సినిమాను తెలుగులోపంపిణీ చేస్తున్నారని తెలిపారు. విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ, విశాల్



మంచి నటుడని పేర్కొన్నారు, లాఠీ చిత్రం కూడ అద్భుతమైన విజయం అందుకుంటుందని అన్నారు. అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, చాలా మంది అమ్మాయిలు విశాల్‌గారికి ఫ్యాన్‌గా ఉండేవారని అన్నారు. ఆయనతో స్టేజ్ షేర్ చేసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా కచ్చి తంగా పాన్‌ఇండియాబ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంద న్నారు. థియేటర్‌లోచూడటానికి ఎదురుచూ స్తున్నానని అన్నారు. దర్శకుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఇది యాక్షన్ అడ్వంచర్ సర్వైవల్ థ్రిల్లర్ మూవీ అన్నారు. ఒక సాధారణ కానిస్టేబుల్ , అతని సాహసాలకు సంబంధించిన కథ అన్నారు. విశాల్‌గారు ఈసినిమాకు మెయిన్ పిల్లర్ అని చెప్పారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విశాల్ గారికి ధన్యవాదాలు అన్నారు. నిర్మాత రమణ మాట్లాడుతూ, విశాల్ లాంటి హీరో మా తొలి సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు లాక్‌డౌన్‌లో లాఠీ కథ విన్నామని, చాలా నచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టు చివరకు పాన్‌ఇండియా ప్రాజెక్టుగా మారిందన్నారు. అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయన్నారు. విశాల్‌కు ఈసినిమాతో నేషనల్ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో సునయన, యువన్ శంకర్ రాజా, శివ బాలాజీ, మాటల రచియత రాజేష్

# కాన్ఫిడెంట్‌తో ఉన్నా: గెహ్నా సిప్పి

**సుడిగాలి సుధీర్‌హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది.. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రకృతి సమర్పణలో సంస్కృతిఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచిచంది. ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ గెహ్నా సిప్పి మీడియాతోమాట్లాడారు. ఆమె మాటల్లోనే.**

నా ఫొటోలు, వీడియోలు చూసి నాకు ఈ చిత్రంలో అవకాశం ఇచ్చారు. సోషల్‌మీడియాలో మెసేజ్‌లు పెట్టారు. నేను ముంబైలో ఉండేదాన్ని.. నా ఫొటోల ద్వారానే నాకు తెలుగు ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చాయి..ఇక్కడకు వచ్చి ఫొటో షూట్లు చేశాను. అలా నాకు ఈ 'గాలోడు' లో సినిమా ఆఫర్ వచ్చింది. గాలోడు అంటే మొదట్లో నాకు అర్థం తెలియదు.. కానీ ఇపుడు నాకుతెలిసింది.. గాలోడు అంటే వేస్ట్ ఫెల్లో అని మా డైరెక్టర్ చెప్పారు. నేను ఇందులోనేను ఓ అమ్మకూచి నాన్న కూచి లాంటి పాత్ర చేశాను.

కాలేజ్ గర్ల్.. క్యూట్ గర్ల్‌గా కన్పిస్తాను.. కరోనా

vaartha.com



సమయంలోఎంతో కష్టపడి ఈసినిమాను షూట్ చేశాం.. నను ఈసినిమాకు దగ్గర దగ్గరగా 25 రోజులు పనిచేశాను.. నాకు డైలాగులు చెప్పటంలో అంతా ఇబ్బంది అన్పించలేదు. సెట్‌లో అందరూ తెలుగులోనే మాట్లాడేవారు.. నాకు అలా అలవాటైంది.. లడఖ్‌లో షూటింగ్ కాస్త కఠినంగా అననఇపంచింది. అక్కడ ఆక్సిజన్ లెవల్‌కూడ తక్కువగా ఉండే ది.. ఇది నా రెండో చిత్రం. నాకు రాబోయే అవకావాలు గురించి ఎక్కువగా ఆశించటం లేదు. ఈ సినిమాపై ఎంతో పాజిటివ్‌గా ఉన్నాను.. నేను తెలుగు సినిమాలు చూస్తుం టాను. అందుకే నాకు తెలుగు డైలాగులు చెప్పటం ఈజీ గా మారింది.. డైలాగ్స్ పరంగా నేను ఎక్కువగా ప్రిపేర్ అయ్యే దాన్ని ..డబ్బింగ్ మాత్రం నేను చెప్పలేదు.. సుధీర్ ఎక్కువగా సిగ్గుపడుతుంటాడు. ఆయన చాలా మంచి వ్యక్తి. అందరూ కంఫర్ట బుల్‌గా ఉండేట్టు చూసుకుంటారు.. సీన్స్ గుఇరంచి డైలాగులు గురించి చర్చిస్తుంటారు.. షూటిం గ్ కంటే ముందు జబర్దస్త్ షోను, సుధీర్ స్కిట్సు చూశాను.. నటిగా నను ఎంతో ఇంప్రూవ్ అయ్యాను. ఇలాగే ముందుకు వెళ్లాలని అనుకుం టున్నా ను.. నా జర్నీలో ఏది వస్తే దాన్ని స్వీక రిస్తూ వెళ్తాను. నాకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. నాకు అది సహజంగానే వచ్చింది.. టౌన్ అండ్ కాలేజ్ గర్ల్,మాస్ అబ్బాయి మధ్య జరిగే లవ్‌సోర్టీనే గాలోడు.. ఇద్దరి మధ్యప్రేమ ఎలా మొదలైంది?..దాని తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనేది కథ.. గాలోడు సినిమా నా జీవితానికి చాలా దగ్గరగా ఉండే పాత్ర నాది.. నాకు సంగీతం ఇష్టం.. ఈసినిమాలో ఐదు పాటలుంటాయి.. నేను మూడు పాటల్లో కన్పి స్తాను. ముందు స్క్రిప్టు బాగుంటే నేను కథకు ఓకే చెబుతాను.. ఆ తర్వాతే టీం గురించి ఆలో చిస్తాను.. కానీ ఓ సినిమాకు ఆ రెండూ ముఖ్యమే.. హీరోల్లో ధనుష్ సార్ అంటే ఇష్టం.. నాగచైతన్య, రామ్‌చరణ్ అంటేచాలా ఇష్టం.. నాని భలే భలేమగాడివోయ్..నితిన్ ఇష్క్ సినిమా ఇలా నాకు చాలా ఇష్టం.. నాకు తెలుగు సినిమాలన్నా, మాస్ స్టెప్పుల్లన్నా ఐటం సాంగ్స్ అన్నా చాలా ఇష్టం.. నేను ఈ సినిమాపై పాజిటివ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు చర్చల దశల్లో ఉన్నాయి..

# 'ఎర్రర్ 500' ట్రైలర్ లాంచ్

మైత్రేయ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై యు.బాలరెడ్డి (ఇన్ఫోసిటీ బిల్డర్స్) నిర్మాగా యువ నటుడు జస్వంత్ పడాల (జెస్సీ), నక్షత్ర త్రినయని ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు సాందీప్ మైత్రమే .ఎన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎర్రర్ 500.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు. దర్శకుడు విఎన్ ఆత్రేయ, హీరో ఆకాష్ పూరితో పాటు బిగ్‌బాస్ రవి, సోహెల్, సిరి, కాజోల్,నేహా చౌదరి, అర్జున్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్యమాట్లాడుతూ, ఈచిత్రం జెస్సీకి పర్ఫెక్ట్ యాప్ట్ టైటిల్ అన్నారు. ఒకేసారి మల్టిపుల్ పనులు చేయగలడని అన్నారు. ఈచిత్రం ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. జెస్సీ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామని తెలిపారు. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందన్నారు. మా నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. యూనిక్ కథతో ఈచిత్రాన్ని రూపొందించారన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సాందీప్, ఫణికళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'మసూద' భయపెట్టబోతోంది..

మసూద.. ట్రైలర్ వాటే గ్రేట్ ట్రైలర్.. అద్భుతం.. చూస్తుంటే ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమాకు నా పూర్తి మద్దతు ఉంటుందని ప్రముఖ స్టార్ హీరో విజయ్ దేవరకొండ అన్నారు. తాజాగా మసూద ట్రైలర్ విడుదల సమయంలో ఆయన ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే.. ఆయన చెప్పినట్టుగానే ఇపుడీ సినిమా టీమ్‌కు తన సపోర్ట్ అందించారు. చిత్రం టీమ్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. సినిమా విశేషాలనుఅడిగి తెలుసుకున్నారు.. మసూద సినిమాపై తనకున్నప్రేమను తెలిపారు. మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌బ్యానర్‌లో నిర్మాత రాహుల్‌యాదవ్ నక్కా నిర్మించిన మూడోచిత్రమిది.. హారర్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా



పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అపుడే భయపడాల్సిన అవసరం లేదు.. అసలు భయం ముందుంది.. అంటూ తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంటోంది.. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, టీమ్‌లోచాలా మంది తనకు తెలుసు అని, హీరో తిరు,నా ఫస్ట్ సినిమా అప్పటి నుంచితెలుసు అన్నారు. ఇపుడ మళ్లీ కొత్త బంచ్‌తో ఈసినిమా చేస్తున్నారని అన్నారు. సాయికిరణ్ ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడని అన్నారు. ప్రశాంత్ ఆర్.విహారి సంగీతం అంటేతనకు చాలా ఇష్టమని ఈసినిమా ఈనెల 18న థియేటర్లలోకి వస్తోందన్నారు. ఈసినిమా చాలా ఆసక్తికరంగా ఉండటమే కాకుండా భయపెడుతుందన్నారు. ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు తన ఎస్‌విసి బ్యానర్‌ద్వారా విడుదలచేస్తున్నారు.

# 'చెప్పాలని ఉంది' అందరినీ అలరిస్తుంది: ఆర్‌బి చౌదరి

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం 'చెప్పాలని ఉంది'.. ఒక మాతృభాష కథ' అనేది ఉప శీర్షిక.. యష్‌పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రల్లోనటించారు. అరుణ్ భారతి.ఎల్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వాకాడ అంజన్ కుమార్, యోగేష్‌కుమార్ నిర్మించారు. డిసెంబర్ 9న థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత ఆర్‌బిచౌదరి



మాట్లాడుతూ, చెప్పాలని ఉంది. మా 94వ చిత్రమన్నారు. మా సంస్థ చాలా మంది నటీనటులు, సాంకేతిక నిపుణులను పరిచయం చేసిందన్నారు.ఇపుడు మరో ప్రతిభావంతుడైన టనుడు యష్ పూరిని హీరోగా పరిచయం చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రంయూనిక్ సబ్జెక్ట్‌తో కూడుకుందన్నారు. డబుల్ పాజిటివ్ చూసిన తర్వా యష్ నటన పట్ల చాలా సంతృప్తిగా ఉన్నామన్నారు. తనకు చాలా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. హీరోయిన్‌గా చేసిన స్టెఫీ పటేల్‌కు కూడ మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈచిత్రంతో అరుణ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తున్నామని అన్నారు. వైవిధ్యమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎపుడూ గొప్పగా ఆదరిస్తారని అన్నారు. అందకే ఈచిత్రాన్ని ముందుగా తెలుగులోనే రూపొందించామన్నారు. తెలుగు తర్వాత తమిల్‌తోపాటు మిగతా భాషల్లో రీమేక్ చేస్తామన్నారు.ఈచిత్రం అందరికీ నచ్చుతుందని, హామ్స్ టెక్ ఫిలిమ్స్‌తో కలిసి ఈసినిమా చేశామన్నారు.. విజయ్ చక్కటి మాటలురాశారని, చిత్ర యూనిట్ అందరికీ ఆల్ దిబెస్ట్ అని అన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్, వాకాడ అప్పారావు, హామ్స్ టెక్ ఫిలిమ్స్ యోగేష్, దర్శకుడు అజయ్ భారతి, మాటల రచియత విజయ్‌చిట్నీడి తదితరులు మాట్లాడారు. ఈచిత్రంతో సత్య, పృధ్వీ, మురళీశర్మ,సునీల్,తనికెళ్ల భరణి, రాజీవ్ కనకాల, రఘుబాబు,ఆలీ, సత్యం రాకేష్,నంద కిశోర్, అనంత్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.



# పిల్లల గురించి డాక్టర్‌ని అడుగుతున్నారా?

పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చేదాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనంటారు. పెద్దవాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే సంప్రదించాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించి ఏ విషయాలు అడగాలో తెలుసుందామా..

**ఏడాది లోపు...**

- చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? పీడింగ్ విషయంలో ఏదైనా నియమాలు పాటించాలా.
- బేబీ సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- డైపర్లను వాడచ్చా? ఒక వేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసరారి మారి మార్చాలి.
- పాపాయికి విటమిన్ డి పరిపడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?
- బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- పాప ఎత్తు, బరువు, ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- సిరప్‌లు వేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.



**1-4 ఏళ్ల లోపు వారికి...**

- పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- పాటీ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
- వయసుకు తగ్గ బరువు ఉందా?
- ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి? అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?



- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి. వీటితో పాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. ❑

# నిరంతర కృషితో మహిళలకు చేయూత

వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకునే వారు కొందరైతే, ప్రతికూల పరిస్థితుల్లో సైతం అవకాశాల్ని సృష్టించుకునే వారు మరికొందరు. సగిరెడ్డి రమాదేవి ఈ రెండో కోవకు చెందుతారు. ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ తీసుకుని.. తన కలను నెరవేర్చుకోవడమే కాదు, ఆర్థిక పరిస్థితినీ ఎరుగుపరుచుకున్నారామె. 'డిజైర్ ఓవర్‌సీస్' పేరుతో టెక్స్‌టైల్ సంస్థ నిర్వహిస్తూ.. తనలాంటి వందల మహిళలకు చేయూతనందిస్తున్నారు.



'అదృష్టం కోసం ఎదురు చూడటం కంటే అవకాశాల కోసం కష్టపడితేనే ఫలితం వస్తుంది' అన్న నమ్మకమే నన్ను నడిపిస్తోంది.' అనే రమాదేవికి సవాళ్లను స్వీకరించడమంటే ఎంతో ఇష్టం. ఆమెది అనకాపల్లి జిల్లా కె.కోటపాడు. వ్యవసాయ కుటుంబం. అప్పటి ఆర్థిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఇంటర్‌లోనే తనకి పెళ్లి చేశారు. చదురవుకోవాలన్న ఆమె కోరికను భర్త ప్రోత్సహించడంతో బిఈడి పూర్తి చేశారు. కానీ పిల్లలూ, కుటుంబ బాధ్యతలతో ఉద్యోగం చేయాలనే కల నెరవేర్చుకోలేకపోయారు. ఈ లోగా ఆర్థిక ఇబ్బందులు. దర్జీ పనిచేసే భర్తకు సాయంగా ఉండొచ్చని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) ఆధ్వర్యంలోని ఫ్యాషన్ టెక్నాలజీ సెంటర్‌లో దుస్తుల తయారీలో శిక్షణ తీసుకున్నారావిడ. తక్కువ సమయంలోనే మోడల్ దుస్తుల తయారీలో పట్టు సాధించారు.

ఇబ్బందులను తట్టుకుని... అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా డిఆర్‌డిఎ నెలకొల్పిన ఫ్యాషన్ టెక్నాలజీ సెంటర్లన్నీ నిర్వహణ లోపంతో మూతపడటం మొదలయ్యాయి. కొన్నింటిని ప్రైవేటు సంస్థలను అప్పగించాలనుకుంది ప్రభుత్వం. విషయం తెలుసుకున్న రమ కె.కోటపాడు సెంటర్‌ను నిర్వహించేందుకు నెలవారీ అద్దె ప్రాతిపదికన డిఆర్‌డిఎతో ఒప్పందం చేసుకున్నారు. అలా 2014నుంచి నడుపుతున్నారు. దీన్ని కేవలం వ్యాపారంగానే కాకుండా తోటి మహిళలకు తోడ్పడే అవకాశంగా చూశారు రమ. ఇక్కడ వందల మంది ఔత్సాహిక మహిళలకు శిక్షణనిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ 50-100 మంది ఉపాధి పొందుతున్నారు రమ, ఆమె భర్త.. వివిధ సంస్థల బల్క్ ఆర్డర్లు తీసుకుని వీరికి పని కల్పిస్తూ, తామూ ఆదాయాన్నీ అందుకున్నారు.

**కరోనా తెచ్చిన కష్టం....** సాఫీగా సాగుతున్న రమాదేవి ప్రయాణంలో కరోనా కొత్త కష్టాల్ని తెచ్చిపెట్టింది. తయారు చేసిన వేలాది దుస్తుల్ని ఆయా కంపెనీలు తీసుకెళ్లలేదు. కొత్త ఆర్డర్లూ రాలేదు. దాంతో నెలల తరబడి పనీ, ఆదాయమూ రెండూ లేవు. ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉన్న మిగతా సెంటర్లూ మూతపడ్డాయి. రమ మాత్రం సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోఆలనుకున్నారు. కార్పొరేట్, ప్రభుత్వ, సంస్థలకు మాస్కులు కుట్టడం మొదలు పెట్టారు. కరోనా ముందు వరకూ ఈ సంస్థ కోటి రూపాయల టర్నోవర్ చేసేది. తర్వాత ఇల్లు గడిచేంత కూడా రాకపోయినా.. తగ్గలేదామె. ఆమె నమ్మకమే నిజమైంది. క్రమంగా సంస్థ గాడిన పడింది. విశాఖలోని ఫార్మా పరిశ్రమలు, ప్రముఖ ఆసుపత్రులతో పాటు అనేక సంస్థలు సిబ్బందికి వేల సంఖ్యలో ఏకరూప దుస్తులను తనతోనే కుటిస్తున్నాయి. పలు దుకాణాలకు షర్టులూ, ప్యాంట్‌లూ, టాప్‌లూ, లెగ్గింగ్‌లూ, కుర్తీలూ, నైటీలూ.. ఒకటేమిటి అన్నీ బల్క్‌లో కుట్టిస్తారిక్కడ. 'ఒకప్పుడు నెలకు రూ.వెయ్యి స్టైఫండ్‌తో ఇక్కడ పని నేర్చుకున్నాను. ఈ రోజు నెలకు రూ.3.5 లక్షల దాకా జీతాలిచ్చే స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉంది. ఇదంతా ధైర్యం, పట్టుదల వల్లే' అంటున్నారు రమ. ❑

# వయసును దాచే.. సీతాఫలం

- సీతా ఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ముడతలు పడవు, మృదుత్వం, నునుపుదనం వస్తాయి. యాంటీ ఏజెనింగ్ క్రీమ్‌లా పని చేస్తుందంటే అతిశయోక్తి కాదు. కురులు దృఢంగా, పట్టుకుచ్చులా ఉంటాయి.
- సీతా ఫలంలో ప్రొటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, పీచు, పిండి పదార్థాలు, పొటాషియం, సోడియం, ఐరన్‌లు ఉన్నందున మంచి పోషకాహారం.



- ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.
- ఇందులో దండిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని సూక్ష్మక్రిములతో పోరాడతాయి. రిబోఫ్లేవిన్ నోటిపూత రానీయదు.
- గుండెజబ్బులను నివారిస్తుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంఇ. అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ఇందులోని యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌లను, ట్యూమర్లను నిరోధిస్తే, మెగ్నీషియం శరీరంలో నీటిని సమంగా ఉంచుతుంది. దానివల్ల కీళ్ల వద్ద ఆమ్లాల ఉత్పత్తిని నిరోధింనట్లవుతుంది.
- ఈ పండ్లలోని బి-కాంప్లెక్స్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. విసుగు, యాంగ్జయిటీ, ఒత్తిడి, టెన్షన్, డిప్రెషన్‌ల బారి నుంచి కాపాడుతూ ఉత్సాహంగా ఉంచుతుంది.
- రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గకుండా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా తగిన మోతారులో ఈ పండు తినొచ్చు. జలుబు, దగుగ ఉంటే మాత్రం దీనికి దూరంగా ఉండటం మంచిది. ❑

# చర్మానికీ, గ్లిజరిన్!

చలికాలంలోచర్మ పొడిబారడం, జుట్టు మెరుపును కోల్పోవడం చూస్తుంటాం. ఫలితమే.. యాక్నే, అలర్జీ, ఇన్ఫెక్షన్లు, వీటికి గ్లిజరిన్‌తో పరిష్కారం చెప్పేయొచ్చు..

- ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టికి రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్, అర స్పూను గ్లిజరిన్ కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడంతోపాటు మెరిపిస్తుంది.
- అరటిపండు గుజ్జులో స్పూన్ అలొవెరా గుజ్జు, అరచెంచా గ్లిజరిన్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరిపాలు కలిపి తలకు పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే సరి. జుట్టును కుదుళ్ల నుంచి చివరి వరకూ తేమనందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.
- రోజ్‌వాటర్, కొబ్బరినూనె అరకప్పు చొప్పున, అలోవీరా గుజ్జు, బాదం నూనెలను పావు కప్పు చొప్పున తీసుకుని, వీటికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున గ్లిజరిన్, ఇ విటమిన్ ఆయిల్ చేరక్చి బాగా కలపాలి. దీన్ని రోజూ రాత్రిపూట మాయిశ్చరైజర్‌గా రాసుకుని చూడండి. చర్మానికి తేమను అందిం చడంతోపాటు యౌవ్వనంగా కనిపించేలానూ చేస్తుంది. ❑

**చెలి చిట్కా**



నెలకోసారి కళ్లుప్పుని మిక్సీలో వేసి తిప్పితే.. బ్లేడ్లు పదును కోల్పోకుండా ఉంటాయి.



# పార్లర్లో హెయిర్ వాష్ జాగ్రత్త

ఎక్కువ సమయం వెనక్కి వంచే పనులు, హెయిర్ వాష్‌లు, మసాజ్‌లకు దూరంగా ఈ తరహా సిండ్రోమ్ పార్లర్‌లో హెయిర్ వాష్ చేయించుకునేటప్పుడు మాత్రమే కాదు.. దంత పరీక్షలు చేయించుకునేటప్పుడు, టెన్నిస్ ఆడే క్రమంలో, కొన్ని రకాల యోగాసనాలు చేసేటప్పుడు, మధుమేహం-హైపర్‌టెన్షన్.. వంటి అనారోగ్యాలున్నప్పుడు, వంశపారంపర్యంగా.. ఇలాంటి సందర్భాల్లో కూడా ఈ సమస్య తలెత్తచ్చంటున్నారు నిపుణులు. అందుకే ముందు నుంచే కొన్ని జాగ్రత్తలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు. అవేంటంటే..

- మెడను ఉండడం మంచిది.
- ఒకవేళ పార్లర్లో హెయిర్ వాష్, ఇతర సౌందర్య చికిత్సలు చేసేటప్పుడు మెడను ఎక్కువసేపు మంచాల్సి వస్తే.. దాన్ని సౌకర్యవంతమైన సపోర్ట్‌ని అందించడం, మధ్యమధ్యలో సాధారణ స్థితికి వచ్చి రిలాక్స్ వడం.. వంటివి చేయడం తప్పనిసరి.
- తలస్నానానికి మరీ వేడిగా, మరీ చల్లగా కాకుండా.. గోరువెచ్చగా ఉండే నీళ్లను ఉపయోగించాలి.
- పైనపేర్కొన్న అనారోగ్యాలున్న వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తపడడం మంచిది. ❑

# నిజమైన భక్తి



**నోములు,** వ్రతాలు చేయటం, ఉపవాసాలుండటం, జాగరణ చేయటం-ఇలాంటి వన్నీ భక్తి సంకేతాలని మనం అనుకొంటాం. ఒక సారి పండరీపురంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి రోజున అసంఖ్యాకులైన భక్తి జనులు రాత్రంతా ఉపవాసంతో భజనలు చేశారు. మరుసటి రోజు ఉదయమే చంద్ర భాగానదీ తీరాన అచ్చుటచ్చుట రొట్టెలు కాలుస్తున్నారు. అంత మందిలో ఎవరు నిజమైన భక్తులో తేల్చుకోవాలని పాండురంగడు ఒక కుక్క రూపంలో రొట్టెలు కాల్చే చోటుకి వెళ్ళి రొట్టెను ఎత్తుకపోవటానికి



ప్రయత్నించాడు. ఎవరి దగ్గరకు వెళ్లినా కట్టెతో, రాళ్ళతో తరిమేశారు ఆ కుక్కను. చివరకు ఏకనాథుని భార్య రొట్టెలు చేస్తున్న చోటుకువెళ్ళి ఆ కుక్క ఒక రొట్టెను నోటితోపట్టుకొని పరుగులు తీసింది. వెంటనే దాన్ని గమనించి ఏకనాథుడు నేతిగిన్నెను పట్టుకొని ఆ కుక్కవెంట పరుగెత్తుతూ, స్వామీ'. ఓ విఠలా! ఆ రొట్టెను అలాగే తినకు, ఈ నెయ్యిలో అద్దుకొని తిను, వట్టి రొట్టె తింటే కడుపు పట్టుకొంటుంది, నా మాట విను, ఆగు' అని అరవటం మొదలుపెట్టాడు. చూద్దాం, ఎంత దూరం వస్తాదో అని ఆ కుక్క బాగా దూరంగా వేగంగా పోయింది. అయినా ఏకనాధుడు వదల్లేదు. గట్టి గట్టిగా అరుస్తూ ఆ కుక్కవెంటబడ్డాడు. పాండురంగడు ప్రత్యక్షమై 'ఏకనాథ! ఇంతమందిలో నిజంగా ఏకాదశీ వ్రతాన్ని చేసిన అసలైన భక్తుడవు నీవొక్కడివే' శునిచైవశ్వపాకే చపణ్డితాస్సమ దర్శినః' అనునా ఉపదేశాన్ని ఆచరణలో పెట్టావు' అని చెప్పి అంతర్ధానవయ్యాడు. నోములు, వ్రతాలు, పూజలు, పునస్కారాలు, ఉపవాసాలు, జాగరణలు, భజనలు, కీర్తనలు ఇవికాదు భక్తుని లక్షణాలు సర్వభూతములయందు సమభావం, ప్రేమ ఇవి ఇవే ఆధ్యాత్మిర పరోగతికి సోపానాలు

- రాచమడుగు శ్రీనివాసులు

# బంధం బలపడాలంటే..

గృహిణి దేనికి కోపం వచ్చినా.. దాన్ని భర్తపై చూపిస్తుంది. దీంతో ఇరువురి మధ్య దూరం ఏర్పడుతోంది. తెలిసో తెలియకో ఎదుటివారి మనసు గాయపడటానికి తాము కారణమైతే, తమ మధ్య ఆ బంధాన్ని



పునరుద్ధరించుకోవాల్సిన అవసరం కూడా ఆ ఆలూ మగలదే అంటున్నారు నిపుణులు. దంపతుల మధ్య చికాకులు, కోపాలు, అలకలు వంటివి సహజమే. అయితే ప్రతిసారీ అప్పటికప్పుడు క్షమాపణలు అడిగి పరిస్థితిని చక్కదిద్దుకోవడం అలవాటైతే ఇది శాశ్వత పరిష్కారం కాదు. నాలుగైదుసార్లు ఇలా సారీ చెప్పినా.. అయిదోసారి భాగస్వామికి నమ్మకం కలగకపోవచ్చు. మంచి అభిప్రాయం దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రదిసారీ ఎందుకిలా జరుగుతోంది. దీనికి కారణమేంటి అని ఆలోచించి, అలా మరోసారి జరగకుండా జాగ్రత్తపడటానికి ప్రయత్నిస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ కాసేపు కూర్చుని ఎందుకిలా చిన్నచిన్న విషయాలకు గొడవపడాల్సిన అవసరమేంటి అని మృదువుగా చర్చించుకోవాలి. దానివల్ల కలిగే చికుతో ఎంతో కొంత సంతోషం దూరమవుతుందనే నిజాన్ని ఇరువురూ గుర్తించగలిగితే చాలు. ఒకరిపై మరొకరు అనవసరపు కోపాన్ని ప్రదర్శించాల్సిన సదర్భం రాదు.

**మాట్లాడితే...** కారణమేదైనా అవతలివారిపై మనసులోని కోపాన్ని ప్రదర్శించడం కన్న, వెంటనే దానిగురించి మాట్లాడితే చాలు. కొందరు చిన్న చిన్న విషయాలకే రోజులతరబడి మాట్లాడకుండా భాగస్వామిని బాధిస్తుంటారు. సమస్య ఏంటో అతలివారికి చెబితేనే పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ మనసువిప్పి మాట్లాడుకుంటే అసలు జరిగిందేంటో తెలుస్తుంది. ఊహలకు తావు లేకుండా నిజాన్ని గుర్తించొచ్చు. అప్పుడు కోపం దూదిపింజలా ఎగిరి పోతుంది. లేదంటే ఎన్ని రోజులైనా ఇరువురి మధ్య నిశ్శబ్దం ఏర్పడి ఇంటి వాతావరణంపై ప్రభావం చూపుతుంది.

**నమ్మకం...** ప్రతి అంశంలో అవతలివారికి భాగస్వామిపై కోపం రావడానికి కారణం సరైన నమ్మకం లేకపోవడం కూడా కావొచ్చు. భార్యాభర్తలు ఎదుటిఆరికి తమపై నమ్మకాన్ని కలిగించడమే కాదు, పూర్తిగా ప్రేమించడం మొదలుపెడితే చాలు. ఇరువురి నడుమ బంధం ఎపటికీ బలంగా ఉంటుంది. ఒకరికొకరు ఎక్కువ సమయాన్ని కేటాయించడం, కలిసి సంతోషంగా ఆ రోజు విశేషాలను చెప్పుకోవడం, ఇరువురూ ఎదుటివారిపై బాధ్యతవహించడం, వారి బాధ్యతలను పంచుకోవడం వంటివన్నీ కోపతాపాలను దరికి రానివ్వవు. ఆ సంసారం సంతోషంగా సాగుతుంది. ❑


# కాకర కాదు.. కాసర !



చూడ్డానికి కాకర కాయల్లానే ఉంటాయి. పరిమాణం మాత్రం ఇంచులోపే! కొద్దిగా చేదుగా ఉంటాయి కాబట్టే కాసర కాయల్ని కొన్నిచోట్ల చిట్టి కాకర అనీ పిలుస్తారు. చేదువల్ల కాకర అంటే మెచ్చని వారూ దీన్ని ఇష్టపడతారు.

**కావాల్సిన పదార్థాలు :** కాసర కాయలు-పావుకేజీ, మజ్జిగ-చిన్నగ్లాసు, చింతపండు-కొద్దిగా, ఉప్పు, కారం-తగినంత, పచ్చిసెనగప్పు-గుప్పెడు, కొబ్బరి-చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు 4-5, బెల్లం-రుచికి తగినంత, కరివేపాకు-రెబ్బ, పసుపు-చిటికెడు జీలకర్ర-చెంచా, నూనె-సరిపడా, ఉల్లిపాయ-ఒకటి (చిన్నది).

**తయారీ :** మజ్జిగలో చింతపండు, ఉప్పు వేసి, దానిలో ఈ కాసర కాయల్ని వేసి పొయ్యి మీద పెట్టాలి. అయిదు నిమిషాలుంచి స్టవ్ కట్టేయాలి. చిల్లుల గిన్నెలో కాయల్ని వడకట్టేసుకోవాలి. ఇప్పుడు వెల్లుల్లి రెబ్బలు , పచ్చిసెనగపప్పు, కరివేపాకు, కొబ్బరి, జీలకర్ర, చిన్న ముక్క బెల్లం వేసి మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి మీద బాణలి పెట్టి నూనె పోసి.. కాగాక పక్కన పెట్టిన కాసర కాయల్ని వేయాలి. అవి కొద్దిగా వేగాక ఉల్లిపాయ ముక్కలు వేసుకోవాలి.



ఇవి ఎరుపు రంగులోకి వచ్చాక ముందే మిక్సీ పట్టి ఉంచుకున్న పొడి వేసి, మరో అయిదు నిమిషాలయ్యాక దింపేస్తే సరి. అన్నం, జొన్నరొట్టె రెండిటిల్లోకీ బాగుంటుంది. ❑

ఐసిసి టీమ్ ఆఫ్‌ది టి20 టోర్నీ

# టీమిండియానుంచి ముగ్గురు



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో సత్తాచాటిన ఆటగాళ్లతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను వెల్లడించింది. టోర్నీలో టాప్‌స్కోరరుగా నిలిచిన టీమిండియా స్టార్‌ప్లేయర్ విరాట్ కోహ్లితో పాటు మూడోస్థానంలో నిలిచిన సూర్య కుమార్ యాదవ్‌కు ఈజట్టులో స్థానం లభించింది. కప్ గెలిచిన ఇంగ్లండ్ నుంచి అత్యధికంగా నలుగురు ఆటగాళ్లను ఎంపికచేసిన ఐసిసి పాకిస్థాన్‌నుంచి ఇద్దరు ఆటగాళ్లను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నెదర్లాండ్స్‌కు ఈజట్టులో ప్రాతి నిధ్యం లభించింది. ఓపెనర్లుగా ఇంగ్లండ్ పెనర్ జోడీ అలెక్స్ హేల్స్, జోస్‌బట్లర్‌లను ఐసిసి ఎంపిక చేసింది. సెమీస్‌లో భారత్‌పై 47 బంతుల్లో 86 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన హేల్స్ టి20 కప్‌లో ఇంగ్లండ్‌తరపున ఎక్కువ స్కోరుచేసిన రెండో ఆటగాడిగానిలిచాడు. హేల్స్ 212 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ న్యూజిలాండ్‌పై తప్పక గెలిచే మ్యాచ్‌లో 47 బంతుల్లో 73 పరుగులుచేసాడు. సెమీస్‌లో టీమిండియాపై 49 బంతుల్లో 80 పరుగులు చేసాడు. మొత్తం 225 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ తరపున టాప్‌స్కోరరుగా నిలిచాడు.

ఇక విరాట్‌కోహ్లి మూడు, నాలుగోస్థానాలకోసం భారత క్రికెటర్లు విరాట్‌కోహ్లి, సూర్యకుమార్ యాదవ్‌లను ఐసిసి ఎంపికచేసింది. 98.66 సగటుతో 296 పరుగులుచేసిన కోహ్లి ఈ టి20 ప్రపంచకప్‌లో టాప్ స్కోరరుగా నిలిచాడు. పాకిస్థాన్‌తో జరిగిన తొలిలీగ్‌మ్యాచ్‌లో 53 బంతుల్లో 82 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఒంటిచేత్తో ఆమ్యాచ్‌లో భారత్‌ను గెలిపించాడు. నాలుగోప్లేస్‌లో సూర్య కుమార్ యాదవ్ తన దూకుడు తీరుతో అందరినీ ఆకర్షించాడు. 189.68స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులు చేసిన సూర్య ఈ టోర్నీలో అత్యధిక స్కోరుచేసిన జాబితాలో మూడోప్లేస్‌లో నిలిచాడు.

భారత్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యను టోర్నీలో 12వ ఆటగాడిగా ఐసిసి ఎంపికచేసింది. ఆరు మ్యాచ్‌ల్లో 8 వికెట్లుతీసిన పాండ్య, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసినా టీమిం డియా తరపున మూడో ఎక్కువ స్కోరరుగా నిలిచాడు. సెమీస్‌లో 33 బంతుల్లో 63 పరుగులుచేసిన హార్ధిక్ భారత్‌కు పోరాడే స్కోరు ఇచ్చాడు. పాక్‌తో జరిగిన తొలిమ్యాచ్‌లో చివరి ఓవర్‌వరకూ క్రీజులో నిలిచి కోహ్లికి మంచి సహకారం అందించాడు. అలాగే పాకిస్థాన్ బౌలర్ షాహిద్ అఫ్రిదీని కూడా ఐసిసి ఎంపికచేసింది. కొత్తబంతితో వికెట్లు తీయడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 11 వికెట్లుతీసాడు. టోర్నీలో ఫాస్ట్ బైలర్‌గా నిలిచిన మార్క్‌వుడ్ గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ల లాంటి బంతులు సంధించిన వుడ్ సూపర్ 12 దశలో నాలుగు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసాడు. అన్రిచ్‌నోకియా ఐదు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీస్తే ఇంగ్లండ్ బౌలర్ శాంకర్రన్ తొలిమ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసాడు. ఫైనల్‌లో 12పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లుతీసి టోర్నీలో మొత్తం 13 వికెట్లు తీసాడు. పాక్ బౌలర్ స్పిన్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో 11 వికెట్లు తీసినట్లు నమోదయింది. ఇక జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్ రజా ఈ టోర్నీలో బ్యాట్‌తోపాటు బంతితోను మెరిసాడు. 219 పరుగులుచేసి పది వికెట్లు కూడా తీసాడు. టి20 కప్‌టోర్నీలో సెంచరీనమోదుచేసిన ఇద్దరిలో గ్లేన్ ఫిలిప్స్ ఒకడు. కివీస్ సెమీస్‌కు చేరడంలో కీలకంగా పనిచేసాడు. 15 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన కివీస్‌కు ఫిలిప్స్ సెంచరీతో ఆదుకున్నాడు.



## ధోనీ ట్రాక్‌లోనే బట్లర్

### వికెట్ కీపర్లే ట్రోఫీ విన్నర్లు

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్ టీమ్ టి20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తోజరిగిన ఫైనల్‌లో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో సామ్‌కర్రన్, ఆదిల్‌రషీద్‌లురాణించగా బ్యాటింగ్‌లో బెన్‌స్టోక్స్ చివరివరకూ క్రీజులో నిలిచి ఇంగ్లీష్ జట్టుకు విజయం అందించాడు. టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్ విజయంసాధించగానే భారత్‌లో అనూహ్యంగా ఎంఎస్‌ధోనీపేరు ట్విట్టర్‌లోట్రెండ్ అవుతోంది. టీమిండియా దిగ్గజ క్రికెటర్‌కు ప్రస్తుత ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌కు మధ్య సామీప్యతలు ఉండటమే దీనికి కారణం. ధోనీ, బట్లర్ ఇద్దరూ వికెట్‌కీపర్ బ్యాటర్లు, ఒకరు టీమిండియా కెప్టెన్‌గా కొనసాగితే మరొకరు ఇపుడు ఇంగ్లండ్‌జట్టు కెప్టెన్‌గా ఉన్నారు. ధోనీ నాయకత్వంలో భారత్ టి20 ప్రపంచకప్‌తోపాటు వన్డే వరల్డ్‌కప్‌నుగెలిచింది. 2007 టి20 ప్రపంచకప్ కెప్టెన్‌గా ధోనీకి తొలిమెగా టోర్నీ కాగా ఇపుడు బట్లర్‌కుకూడా కెప్టెన్‌గా ఇదే తొలి టి20 ప్రపంచకప్. ఈ ఏడాది జూన్ లోనే బట్లర్‌కు ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. టి20 ప్రపంచకప్ వన్డే వరల్డ్‌కప్ గెలిచిన వికెట్ కీపర్లు ధోనీ బట్లర్లుమాత్రమే. ఇంగ్లండ్ వరల్డ్‌కప్ గెలిచాక ఆదేశ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ మాట్లాడుతూ 32 ఏళ్లవయసులో కెప్టెన్‌గా బట్లర్ తొలి వరల్డ్‌కప్ గెలిచాడు. ఆతడికి సొంత లెగసీని ఏర్పాటుచేసుకునే వీలుంది. ధోనీ చాలా ఏళ్లపాటు భారతకెప్టెన్‌గా ఉన్నాడు. బట్లర్‌కూడా చాలా కాలం ఇంగ్లండ్ కెప్టెన్‌గా ఉండగలడని అన్నాడు. బట్లర్ ఇపుడు ఒక ఫార్మాట్‌మీదే ఉన్నాడు. బట్లర్ కళ్లలో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. జట్టులో లెఫ్టార్మ్‌మ సీమర్, పేస్, స్వింగ్; స్పిన్, ముగ్గురు స్పిన్నర్లు ఉన్నపుడు కెప్టెన్ అన్నింటినీ కవర్‌చేసినట్టే. ప్రపంచకప్‌లు ఆడేకొద్దీ బట్లర్ మెరుగవుతాడని వాన్ అన్నాడు.

## కామెంట్రీనుంచి మళ్లీ టి20 ప్రపంచకప్‌లోకి

### ఇంగ్లండ్ బ్యాటర్, బౌలర్ శామ్‌కర్రన్



**లండన్:** టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో పాక్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్‌జట్టులో సామ్‌కర్రన్ తీరేవేరు. నాలుగు ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసిన సామ్ కర్రన్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నీలో మంచి ప్రదర్శన ఇచ్చిన ఆతడు ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా కూడా నిలిచాడు. గాయంతో గత ఏడాది టి20 కప్‌లో ఆడే ఛాన్స్ మిస్ అయిన శామ్ కామెంటేటర్‌గా అవతరించాడు. గాయంనుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చిన ఆతడు ఈ ఏడాది అద్భుతప్రనదర్శనతో ఇంగ్లండ్‌కప్ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. ఏడాది వ్యవధిలోనే తనేమిటో నిరూపించు కున్నాడు. గాయం ఎంతో అసహనానికి గురిచేసిందని, ప్రపంచకప్ ఆసాంతం స్కైస్పోర్ట్స్ క్రికెట్‌తో పనిచేయడాన్ని ఎంజాయ్‌చేసానని, అదో గొప్ప అనుభవం అని కర్రన్ అన్నాడు. ఈ ఏడాది టి20 ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచిన తర్వాత తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా వ్యక్తంచేసాడు. ఇది కలకాదు అంటూ వ్యాఖ్యలు జోడించాడు. ఈ ఏడాది వరల్డ్‌కప్‌లో సగటు 11.38తో 13 వికెట్లు తీసిన కర్రన్ టోర్నీ మొత్తంలో 6.52 ఎకానమితోనే పరుగులు ఇచ్చాడు. శామ్‌కర్రన్‌పై ప్రత్యర్థి జట్లకు చెందిన ఆటగాళ్లుసైతంప్రశంసలు కురిపిస్తున్నారు. ఫైనల్‌లోకర్రన్ బౌలింగ్‌లో ఔట్ అయిన షాన్‌మసూద్ ఇంగ్లీష్ బౌలర్లను ప్రశంసించాడు. చివరిక్షణం వరకూ బ్యాటర్‌ను గమనిస్తాడని, బ్యాటర్ తేలిగ్గా అంచనావేసేలా బంతిని విసరడన్నాడు.




## టి20 టోర్నీ ఓడినా అగ్రస్థానంలో భారత్

**దుబాయ్:** ఐసిసి టి20 ప్రపంచకప్‌లో భారత్ గెలవకపోయినా సెమీఫైనల్‌కే పరిమితం అయినా ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో మాత్రం అగ్రస్థానం నిలబెట్టుకుంది. ఆదివారం పాక్‌తోజరిగిన ఫైనల్‌లో ఇంగ్లండ్ ఐదు వికెట్లతేడాతో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఐసిసి తాజా ర్యాంకింగ్స్‌ను విడుదలచేసింది. టి20 టీమ్ ర్యాంకింగ్స్‌లో 268 రేటింగ్ పాయింట్స్‌తో ఇండియా అగ్రస్థానంలో కొనసాగు తుంటే ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్ 265 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానం దక్కించుకుంది. రన్నరప్ స్థానంలో పాకిస్థాన్ 258 పాయింట్లతోమూడోస్థానంలో ఉంటే దక్షిణాఫ్రికా, సెమీఫైనలిస్టు న్యూజిలాండ్‌లు నాలుగు ఐదుస్థానాల్లో ఉన్నాయి. అగ్రస్థానంలో ఉన్న టీమిండియా 61 మ్యాచ్‌లు ఆడగా రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ 48 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది.

### టివి టాక్‌షో ప్రమోషన్ కోసమే

## సానియా విడాకుల నాటకం!



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ వెటరన్ క్రికెటర్ షోయబ్‌మాలిక్ విడాకులు తీసుకోబోతు న్నట్లు జరిగినప్రచారం అంతా వట్టిదేనని తేలింది. ఒక టివి టాక్‌షో ప్రమోషన్స్ కోసం ఈ విడాకుల నాటకం ఆడినట్లు తేలింది. ఇక షోయబ్‌మాలిక్ పాకిస్థాన్ మోడల్ ఆయేషా ఒమర్‌తో ఎఫైర్‌పెట్టుకున్నాడని, ఇదితెలిసి సానియా విడాకులకు సిద్ధమైం దని సోషల్ మీడియా కోడైకూసింది. వీటిని ఖండించని ఈ జంట వాటికి బలం చేకూర్చేలా ట్వీట్లుచేసారు. ఇవన్నీ వట్టిదేనని తేలింది. తాజాగా ఉర్దూ ఫ్లిక్స్ ఒటిటి ప్లాట్‌పామ్ సానియా మీర్జా, సక్షయబ్‌మాలిక్‌కలిసి నిర్వహించ బోతున్న టివిటాక్‌షోకు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంది. ఈ ప్రోగ్రామ్‌కు ది మీర్జా మాలిక్‌షో అని పేరుపెట్టినట్లు వెల్లడించింది. ఈ పోస్టర్‌చూసిన ఫాన్స్‌కు సానియా మాలిక్‌ల నాటకం అర్థం అయింది. టాక్‌షోకు పాపులారిటీ క్రేజ్ తెచ్చేందుకు మీరామజ మాలిక్‌లు విడాకులు తీసుకుంటున్నట్లు పుకార్లు పుట్టించారన్న విషయం అర్థం అయింది. ఇదంతా మార్కెటింగ్ ఎత్తుగడ అని తేలింది. తీవ్ర ఆగ్రహంతో నెటిజన్లు సానియాజోడీపై మండిపడుతున్నారు. టివిషోకోసం ఇంత దిగజారాలా అని విమర్శలుచేసారు. వీళ్ల స్వార్థానికి అయేషా ఒమర్ తీవ్రవిమర్శలు ఎదుర్కొందని ఆమె క్యారెక్టర్‌ను బ్యాడ్‌చేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు.

# రతన్ టాటా నయా ప్లాన్

**ముంబై, నవంబరు 14:** దేశీయ విమానయాన రంగంలో పెద్ద పందెం వేసేందుకు టాటా సన్స్ సిద్ధ మైంది. కేంద్ర ప్రభుత్వం నుంచి తన మహా రాజాను తిరిగి వెనక్కి తీసు కొన్న టాటాలు, తమ మిగిలిన విమానయాన కంపెనీలను కూడా ఎయిర్ ఇండియా కిందకు తీసుకొస్తున్నారు. ప్లాన్‌లో భాగంగా విస్తారా, ఎయిర్‌ఏసియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లను ఎయిర్ ఇండియాలో విలీనం చేయబోతోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ విస్తారాలో టాటాగ్రూప్ భాగస్వామి, దీనిపై సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో టాటా మాట్లాడినట్లు విశ్వసనీయ సమాచారం.




టాటాలు తీసుకున్న నిర్ణయం అమల్లోకి వస్తే, ఫ్లీట్, మార్కెట్ వాటాపరంగా ఎయిర్ ఇండియా దేశంలో రెండవ అతి పెద్ద విమానయాన సంస్థగా అవతరిస్తుంది. దీనిపై వారం రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే ఒకే సంస్థగా పని చేయడం ప్రారంభించడానికి యేడాది కంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియా 20 నుంచి 25శాతం వాటాను కలిగి ఉంటుంది. విలీనంలో భాగంగా విస్తారాకు చెందిన కొంత మంది బోర్డు సభ్యులను ఎయిర్ ఇండియా బోర్డులో చేర్చవచ్చు. ప్రస్తుతం సింగ పూర్ ఎయిర్‌లైన్స్ విస్తారా మాతృ సంస్థ టాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో 49శాతం వాటాను కలిగి ఉంది. విస్తారాలో టాటాసన్స్‌కు 51 శాతం వాటా ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్ ఏసియా ఇండియాల మెర్జర్ ప్రక్రియను టాటా గ్రూప్ ఇటీవలే పూర్తిచేసింది. ఎయిర్ ఏసియా ఇండియాలో, మలేషియా ఎయిర్‌లైన్స్‌కు ఉన్న మిగిలిన 16శాతం వాటాను కూడా టాటాలు కొనుగోలు చేశారు.

## వెక్టార్ గ్రీన్‌ను కొనుగోలుచేసిన సెంబ్‌కార్ప్

**సింగపూర్, నవంబరు 14:** భారత్‌లో మరింతగా పునరుత్పత్తి విద్యుత్ సామర్థ్యం పెంచుకునే లక్ష్యంగా సింగపూర్ కేంద్రంగా ఉన్న సెంబ్‌కార్ప్ హరిత విద్యుత్ సంస్థ వెక్టార్‌గ్రీన్‌ను కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో గ్రూప్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 583 మెగావాట్లు పెరుగుతుందని కంపెనీ ప్రకటించింది. 2025 నాటికి 10 గిగావాట్ల స్థూల ఉత్పత్తి సామర్థ్యం చేరుకోగలమని సెంబ్‌కార్ప్ ప్రకటించింది. 474 మిలియన్ సింగపూర్ డాలర్లకు ఈక్విటీ వాటాలను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. వెక్టార్‌గ్రీన్ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉంది. పునరుత్పత్తి విద్యుత్ ఉత్పత్తిపరంగా 13 భారతీయ రాష్ట్రాల్లో ఆస్తులున్నాయి. 495 మెగావాట్ల సోలార్ సామర్థ్యం, 24 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యంతో ఉంది. మరో 64 మెగావాట్ల సోలార్‌ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వెక్టార్‌గ్రీన్‌తో




కలుపుకుంటే సెంబ్‌కార్ప్ స్థూల పునరుత్పత్తి విద్యుత్ పోర్టుఫోలియో మూడు గిగావాట్లకు పెరుగుతుందని, ఇందులో సోలార్ ఒక గిగావాట్ కాగా రెండు గిగావాట్ల పవన్ విద్యుత్ సామర్థ్యం ఉంటుందని సెంబ్‌కార్ప్ గ్రూప్ అధ్యక్షుడు సిఇఒ వాంగ్‌కిమ్ యిన్ ప్రకటించారు. ఈ కొనుగోలు వల్ల భారత్‌లో తమ సోలార్, పవన విద్యుత్ సామర్థ్యం 8.5 గిగావాట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. గ్రూప్ దక్షిణాసియా సిఇఒ విపుల్ తులి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు.

## టెలికంపై విప్రో ఫోకస్

**ముంబై, నవంబరు 14:** విప్రో టెలికం రంగంపై ఫోకస్ పెంచింది. ఇందులో భాగంగా ఆగ్నేయాసియాలో టెలికం పరిశ్రమ విభాగానికి అధిపతిగా అంకుష్ సైగల్‌ను నియమించింది. వ్యాపార వృద్ధిని సాధించడానికి సైగల్ బాధ్యత వహిస్తారు. సైగల్ క్లయింట్ల ట్రాన్సఫర్మేషన్ వేగవంతం చేయడం, ఆపరేటింగ్ మోడళ్లను పునర్నిర్మించడం, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం ద్వారా వృద్ధిని సాధించేందుకు కంపెనీకి సహాయపడనున్నారు. ఆయన ఐటితో పాటు అనుబంధ సేవల్లో మంచి ట్రాన్ రికార్డ్ కలిగి ఉన్నారు. సైగల్ నైపుణ్యం కంపెనీ వృద్ధికి తోడ్పడనుంది. సైగల్ ఆటోమోటివ్ పరిశ్రమ, తయారీ, ఇన్సూరెన్స్, ప్రభుత్వ రంగ, టెల్కో, ట్రావెల్ అండ్ లాజిస్టిక్స్ రంగాల్లో అనుభవం ఉంది. వీటికి తోడు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, బిజినెస్ డెవలప్‌మెంట్, అకౌంట్ మేనేజ్‌మెంట్, కన్సల్టింగ్ అండ్ సొల్యూషన్ సేల్స్ నుంచి ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ వరకు స్పెషలై జేషన్ కలిగి ఉండడం కంపెనీకి వెన్నుముకగా మార నుందని నిపుణులు అంటున్నారు. సైగల్ గతంలో సంక్లిష్టమైన వ్యాపారాలను, అడ్వైజరీ సర్వీసెస్, అలయన్స్ మేనేజ్‌మెంట్, జిటిఎం వ్యూహం, డీల్ క్రిప్లింగ్, ఆర్థిక, వ్యాపార విశ్లేషణలను విజయవంతంగా నిర్వహించారు. బుల్డింగ్ మేనేజ్‌మెంట్ టీమ్స్, డెలివరీ అండ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ వంటి విజయవంతమైన పాత్రలను నిర్వహించారు.




## క్షీణిస్తున్న ప్రపంచ ఆర్థిక వృద్ధి : ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, నవంబరు 14:** అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల్లో పరిస్థితులు చాలా వేగంగా మారుతున్నాయని, అవి చాలా ఆందోళనకరంగా మారాయని ఐఎంఎఫ్ పేర్కొంది. నిరంతరం ద్రవ్యోల్బణం పెరగడం, కరోనా లాక్‌డౌన్ వల్ల చైనాలో బలహీనమైన వృద్ధి, కొనసాగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్ల సరఫరాల అంతరాయం, పెరుగుతున్న ఆహార ధరలు ఆందోళనకరంగా మారిన పరిస్థితులకు కారణమని ఐఎంఎఫ్ నిందించింది. 2023కి ప్రపంచ వృద్ధి గత నెలలో ఇచ్చిన 2.9శాతం నుంచి 2.7శాతానికి తగ్గించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు అపారమైనవని, ఇవి రానున్న కాలంలో సవాళ్లను మరింతగా పెంచుతాయని ఐఎంఎఫ్ పేర్కొంది. ఐరోపాలో తీవ్రమవుతున్న ఇంధన సంక్షోభం వృద్ధికి తీవ్ర హాని కలిగిస్తూ ద్రవ్యోల్బణాన్ని పెంచుతోందని అభిప్రాయపడింది. ఐరోపాపై ద్రవ్యోల్బణం భారం సుదీర్ఘకాలం కొనసాగుతుందని అంచనా వేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల ప్రకారం అది ఊహించినదాని కంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని తెలుస్తోంది. ఇది వడ్డీరేట్లపెంపుకు కూడా కారణంగా మారి రుణ సంక్షోభం ప్రమాదాన్ని పెంచుతుందని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు, కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 170.89 పాయింట్లు క్షీణించి 61,624.15 పాయింట్ల వద్ద స్థిరపడగా, నిఫ్టీ 20.55 పాయింట్లు నష్టపోయి 18,329.15 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, మారుతి సుజుకీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాక్టర్ రెడ్డీస్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భారత్ ఫోర్జ్ షేర్లు సోమవారం 3.83శాతం క్షీణించి రూ.853 వద్ద స్థిరపడింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.21 వద్ద స్థిరపడింది.

## 19 నెలల కనిష్టానికి టోకు ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, నవంబరు 14:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 19 నెలల కనిష్టానికి దిగివచ్చింది. అక్టోబరులో డబ్ల్యూపిఐ సూచీ 8.39 శాతంగా నమోదైంది. ఇంధన, తయారీ వస్తువుల ధరలు దిగిరావడమే ఇందుకు దోహదం చేసింది. దాదాపు 18 నెలల తర్వాత టోకు ద్రవ్యోల్బణం రెండంకెల దిగువకు చేరడం విశేషం. 2021 మార్చిలో నమోదైన 7.89 శాతమే చివరిది. ఖనిజ చమురు, ప్రాథమిక లోహాలు, లోహ ఉత్పత్తులు, వస్త్రాలు, ఖనిజాల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం దిగిరావడానికి కారణమైనట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. సెప్టెంబర్‌లో 11.03శాతంగా ఉన్న ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 8.03 శాతానికి తగ్గింది. కూరగాయాల్లో 39.667 శాతం నుంచి 17.61 శాతానికి ద్రవ్యోల్బణం తగ్గింది.

# వాణిజ్యం

## ఎల్‌ఐసి షేర్ల ర్యాలీ

**ముంబై, నవంబరు 14:** ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం తర్వాత లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసి) షేర్లు సోమవారం 9శాతం వరకు పెరిగాయి. దేశంలోని అతిపెద్ద బీమా సంస్థ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.15,952 కోట్ల స్టాండ్‌లోన్ నికర లాభాన్ని ప్రకటించింది. ఇది గతేడాదితో పోలిస్తే రూ.1,433 కోట్ల కంటే చాలా ఎక్కువ. త్రైమాసికంలో నికర ప్రీమియం ఆదాయం సంవత్సరానికి 26.6శాతం పెరిగి రూ.1.32 లక్షల కోట్లకు చేరుకుంది. పెట్టుబడుల ద్వారా వచ్చే నికర ఆదాయం యేడాదికి 10శాతం పెరిగి రూ.84,104 కోట్లకు చేరుకుంది. బ్రోకరేజ్ సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీస్ స్టాక్‌పై కవరేజీని ప్రారంభించింది. రూ.917 టార్గెట్ ధరతో కొనుగోలు రేటింగ్‌ను సిఫార్సు చేసింది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది 38శాతం ఎక్కువ.

## ఎటిఎంల్లో చిరిగిన నోట్లు బ్యాంకులదే బాధ్యత

**న్యూఢిల్లీ, నవంబరు 14:** ఎటిఎంలోనగదు విత్‌డ్రా చేసినప్పుడు చిరిగిన నోట్లు వస్తే ఆందోళన చెందనవసరం లేదు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనప్రకారం చిరిగిన నోట్లు బ్యాంకుఎటిఎం నుంచి వచ్చినట్లయితే ఆబాధ్యత బ్యాంకులదే. ఈ నోట్లను మార్చుకోవడానికి బ్యాంకు నిరాకరించదు. నోట్ల మార్పిడి ప్రక్రియ చాలా సులభం. జులై2016లో ఆర్‌బిఐ అటువంటి నోట్లను మార్చడానికి సర్క్యులర్ కూడా



జారీచేసింది. బ్యాంకు నోట్లను మార్చుకోవడానికి నిరాకరిస్తే ఆ బ్యాంకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్‌బిఐ హెచ్చరిస్తోంది. అలాంటి నోట్లను మార్చడంలో బ్యాంకులు అభ్యంతరం తెలిపితే బ్యాంకులపై ఆర్‌బిఐచర్యలు తీసుకుంటుందని గుర్తించుకోవాలి. అలాంటి బ్యాంకుకు రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చు. బ్యాంకు ఎటిఎం నుంచి చిరిగిన నోట్లు వస్తున్నాయంటే ఆ బాధ్యత బ్యాంకుపైనే ఉంటుంది. అలాంటి నోట్లను మార్చుకునే బాధ్యత బ్యాంకుదే. అందుకే ఎటిఎంలోనే నోట్లను డిపాజిట్ చేసేటప్పుడు సరిచూసుకోవడం బ్యాంకు పని.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.